ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-4-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 78 పేజీలు : 10+4 వెల : 6.50


అతిక్ సోదరుల ఎన్‌కౌంటర్‌పై 24న సుప్రీం విచారణ

బిల్కిస్‌బానో కేసులో కేంద్రం, గుజరాత్‌కు నోటీసులు


5లో

# అవినాష్‌కు ఊరట!



## వివేకా హత్యకేసులో 25 దాకా అరెస్టు చేయొద్దన్న హైకోర్టు.. మధ్యంతర ఉత్తర్వులు జారీ

## భాస్కర్‌రెడ్డి, ఉదయకుమార్‌రెడ్డికి ఆరు రోజుల సిబిఐ కస్టడీ



**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఈ నెల 25వ తేదీ వరకు అవినాష్ రెడ్డిని అరెస్టు చేయవద్దని హైకోర్టు మంగళవారం నాడు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే సమయంలో అప్పటి వరకు అవినాష్ రెడ్డి ప్రతీరోజు సిబిఐ విచారణకు హాజరు కావాలని, విచారణ సందర్భంగా సిబిఐ అధికారులకు పూర్తిగా సహకరించాలని హైకోర్టు ఆదేశించింది. ఇదే సమయంలో వివేకా హత్య కేసులో ఇప్పటికే అరెస్టయిన భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డిలకు ఆరురోజుల సిబిఐ కస్టడీకి హైకోర్టు ఆదేశించింది. వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ముందస్తు బెయిలుకు ప్రయత్నించిన కడప ఎంపి అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసులో తన తండ్రి భాస్కర్ రెడ్డిని అరెస్టు చేసినట్లుగానే తనను కూడా సిబిఐ అరెస్టు చేసే అవకాశం వున్నందున ముందస్తు బెయిలు ఇవ్వాలని అవినాష్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో సోమవారం అత్యవసర పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. ఈ పిటిషన్‌ను వెంటనే విచారించడంతో పాటు తనకు ము ందస్తు బెయిలు మంజూరు చేయా లని ఆయన కోరడం విదితమే. దీనిపై విచారించిన హైకోర్టు సిబిఐ అభిప్రాయాలను కోరిం ది. హైకోర్టు కోరిన మీదట సిబిఐ తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ వివేకా హత్య కేసులో అవసరం అయితే అవినాష్ రెడ్డిని అరెస్టు చేస్తామని హైకోర్టుకు తెలిపారు. దీనిపై విచారణను మంగళవారానికి వాయిదా వేసిన హైకోర్టు తిరిగి మంగళవారం ఉదయం విచారణ మొదలు పెట్టింది. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి తరపున సీని యర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి తన వాదనలు వినిపించారు. కేవల ం దస్తగిరి వాంగ్మూలం తప్పించి ఇతరత్రా ఎలాంటి ఆధారాలు లేకున్నా వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు దోషిగా చిత్రీకరించడం సరికాదని, ఇది ఎంతమాత్రం ≫2



# పంట పరిహారం కొందరికే!

## రైతులకు అధికారుల షాక్

## 33 శాతం దెబ్బతింటేనే సాయం

## కామారెడ్డిలో 500 ఎకరాలలో 14 ఎకరాలకే పరిహారం

## సర్వే పేరుతో అన్నదాతలకు ఎగనామం

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వానల కారణంగా నష్టపోయిన పంటల పరిహారం విషయంలో రైతులకు అధికారులు షాక్ ఇస్తున్నారు. దెబ్బతిన్న పంటలకుగాను సంబంధిత రైతుల్లో కొందరికే నష్ట పరిహారం అందనుంది. సర్వే పేరుతో అన్నదాతలకు పంట నష్టపరిహారం ఇవ్వకుండా ఎగనామం పెట్టేందుకే ప్రాధాన్యతనిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అకాల వర్షాలకు భారీగా పంట నష్టపోయినా అధికారులు జరుపుతున్న సర్వేలో విస్తీర్ణాన్ని తగ్గించి లెక్కలు కడుతున్నారు. అకాల వర్షాలు, వడగండ్ల వానలు, ఈదురు గాలల కారణంగా దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున పరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రైతులకు ఇచ్చిన హామీ మేరకు దానికి సంబంధించి అధికారులు ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ఈ నేపథ్యంలో పంట నష్టాలపై సర్వే చేసి దాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వం వ్యవసాయ శాఖను ఆదేశించింది. గ్రామాల వారీగా, సాగుదారులైన రైతులు, కౌలు రైతులతో సహా సర్వే చేపట్టి నష్టం వివరాలు పూర్తిగా పంపాలని స్పష్టం చేసింది. ఈ నెల 15వ తేదీ నుండి రైతులకు పరిహారాన్ని చెల్లించాలని నిర్ణయించినా, సర్వే ఇంకా పూర్తి కాకపోవడంతో అది వాయిదా పడింది. మరోపక్క సర్వే అంతా లోపభూయిష్టంగా జరుగుతోందనే ఆరోపణలు ≫2

# జీవవైవిధ్యంలో ముందంజ

## గత పదేళ్లలో హైదరాబాద్ గణనీయమైన అభివృద్ధి


## హరితహారం, పట్టణ ప్రకృతివనాలు, అడవుల సంరక్షణలో మరింత వృద్ధి

## పట్టణాల్లో జీవవైవిధ్యాన్ని పెంచేందుకు ఐదేళ్ల యాక్షన్ ప్లాన్: మంత్రి కెటిఆర్



మంగళవారం హైదరాబాద్‌లో నగర జీవవైవిధ్య సూచిని విడుదల చేస్తున్న మంత్రి కెటిఆర్. చిత్రంలో నగర మేయర్ తదితరులు

**హైదరాబాద్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** నగరంలో ఉన్న జీవవైవిధ్య పరిరక్షణ, పర్యవేక్షణ అభివృద్ధికి బయోడైవర్సిటీ ఇండెక్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. మంగళవారం నగర జీవవైవిధ్య సూచిని మంత్రి కెటిఆర్ నానక్‌రాంగూడ హైదరాబాద్ గ్రోత్ కారిడార్ కార్యాలయంలో విడుదల చేశారు. ఒక నగరం కోసం ప్రత్యేకంగా బయోడైవర్సిటీ ఇండెక్స్ నివేదికను తయారు చేసిన ఏకైక భారతదేశ నగరంగా హైదరాబాద్ ఘనత సాధించినట్లు అయిందన్నారు. గతంలో ఒకసారి 2012లో కాప్-11 సందర్భంగా హైదరాబాద్, 2017లో కొల్‌కత్తా ఒకసారి నగర జీవవైవిధ్య సూచిని రూపొందించాయి. అయితేప్రస్తుతం ఉన్నపరిస్థితులకు అనుగుణంగా బయోడైవర్సిటీ ఇండెక్స్‌ను తిరిగి రెండోసారి రూపొందించిన తాజా నగరంగా హైదరాబాద్ రికార్డులకు ఎక్కింది. బయోడైవర్సిటీ రంగంలో సింగపూర్ చేసిన భాగస్వామ్యానికి గుర్తింపుగా దీన్ని సింగపూర్ ఇండెక్స్ పేరుతో పిలుస్తున్నారు. నగరజీవవైవిధ్య సూచి వల ఆయా నప్రాంతాల్లో కొనసాగుతున్న బయోడైవర్సిటీ కన్జర్వేషన్ ప్రయత్నాలు, ఈ రంగంలో స్థానిక ప్రభుత్వాలు అందిస్తున్న సహకారం, జీవవైవిధ్య వృద్ధి కోసం రూపొందించిన మార్గదర్శకాలు వంటి మొత్తం 23 రకాల అంశాలను కొలమానంగా తీసుకుని ఈ సూచిని రూపొందించడం జరుగుతుంది. మొత్తం 23 అంశాలకు గానూ అత్యధికంగా 92 మార్కులను కేటాయించడం జరుగుతుంది. తాజాగా జిహెచ్ఎంసి ఈ బయోడైవర్సిటీ ఇండెక్స్ అధ్యయనంలో కేవలం 36 మార్కులు లభించాయి. గత పది సంవత్సరాలుగా హైదరాబాద్ నగరంలో జీవవైవిధ్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాల వల్ల బయోడైవర్సిటీ సూచిలో గణనీయమైన వృద్ధిని సాధించింది. సరస్సుల నగరంలో పేరొందించిన హైదరాబాద్‌లో ప్రస్తుతం దాదాపు రెండు వేల హెక్టార్లలో విస్తరించిన ఉన్న 1350కి పైగా జల వనరులు, 1600 హెక్టార్లలో విస్తరించిన సహజ రాళ్లగుట్టలు, నగరంలో ఉన్న రెండు జాతీయ పార్కులు నగరంలో జీవవైవిధ్యానికి ఎంతగానో దోహదం చేస్తున్నాయని ఈ నివేదికలో ≫2



## మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు

### 24గంటల్లో 7633 కేసులు

### 24 మంది మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** దేశంలో కరోనా క్రియాశీల కేసులు మూడు వారాల్లోనే 430శాతం పెరిగాయి. మార్చి నెల 30వ తేదీ 932 కొత్తకేసులునమోదయితే ఈనెల 17వ తేదీ నాటికి 4976 కేసులకు పెరిగాయి. సోమవారం ఒక్కరోజే క్రియాశీల కేసులు 4976కి పెరిగాయి. 433శాతంగా పెరిగినట్లుకేంద్ర ఆరోగ్యశాఖ అంచనావేసింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా క్రియాశీల కేసులు 61,233కి పెరిగాయి. కొవిడ్ కొత్తకేసులు పరికిస్తే 4.47 కోట్లకు చేరినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువరించింది.గత 24గంటల్లో 7633 కేసులునమోదుకాగా మరణాలు 24 వరకూ సంభవించాయి. దేశం మొత్తంగ ఆమృతుల సంఖ్య 5,31,152కి చేరినట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. గత 24 ≫2

## రఘునందన్ ఆరోపణలు రాజకీయ దురుద్దేశంతో చేసినవే: మంత్రి నిరంజన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్18:** రాజకీయ దురుద్దేశంతోనే బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆరోపణలు చేశారని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆక్షేపించారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆరోపణలపై మంత్రి ఘాటుగా స్పందించారు. ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.పాన్‌గల్‌లో తనకున్న భూములు 2014,2018ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నవేనని, ఎస్టీల పేరిట భూములు కొని మార్చుకున్నామన్న మాట అవాస్తవమని,కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు రఘునందన్ రంధ్రాన్వేషణ ఉందని, న్యాయంగా చట్టపరంగా కొనుగోలు చేసిన దాని కన్నా ఒక గుంట ఎక్కువ ఉన్నా... ఆ భూములు మా పిల్లలు వదిలేస్తారని తెలిపారు. ≫7

## హైదరాబాద్‌లో బోర్డు తిప్పేసిన సాఫ్ట్‌వేర్ సంస్థ

### రోడ్డున పడిన వందలాది ఉద్యోగులు

### కంపెనీ ఎదుట ఉద్యోగుల ఆందోళన

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** బిటెక్, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులను క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్న ఓ సాఫ్ట్‌వేర్ సంస్థ నిరుద్యోగులను నిలువునా ముంచింది. చేసిన ఉద్యోగానికి జీతం చెల్లించకపోగా, పలువురు ఉద్యోగుల పేరుమీద లోన్లు తీసుకున్న సాఫ్ట్‌వేర్ సంస్థ చివరికి బోర్డు తిప్పేసింది. ప్రాజెక్టులు లేవని,ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నామంటూ గచ్చిబౌలి ఇన్సోఫీ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు మెయిల్స్ పంపడంతో దాదాపు 700మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారు. సాఫ్ట్‌వేర్ సంస్థ చేతిలో మోసపోయిన ఉద్యోగులు మంగళవారం గచ్చిబౌలిలోని సంస్థ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. దీనికి సంబంధించిన వివరాలు బాధిత ఉద్యోగులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి...

గచ్చిబౌలిలోని ట్యూరింగ్ మైండ్స్ ఏఐ టెక్నాలజీ కంపెనీ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలంటూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లతో పాటు పలు రాష్ట్రాల్లోని బిటెక్, డిగ్రీ విద్యార్థులను క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ఎంపిక చేసింది. విద్యాభ్యాసం పూర్తయిన విద్యార్థులను క్యాంపస్ ఇంటర్వ్యూల పేరుతో ఎంపిక చేసి బిటెక్ పూర్తి చేసిన వారికి 6.2లక్షల ప్యాకేజీ, డిగ్రీ పూర్తి చేసిన వారికి 5.2లక్షల ప్యాకేజీ చొప్పున ఆఫర్ లెటర్లు ఇచ్చింది. మొదటగచ్చిబౌలి కార్యాలయంలో ≫7



## నిరుద్యోగం, పేపర్ లీకేజిపై కాంగ్రెస్

# సమరశంఖం

## 21న నల్గొండలో నిరుద్యోగ నిరసన

### వచ్చే 4, 5 తేదీలలో ప్రియాంకగాంధీ హైదరాబాద్ రాక

**హైదరాబాద్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య, టిఎస్‌పిఎస్ పేపర్ లీకేజీ అంశంపై పెద్ద ఎత్తున ఉద్యమించాలని టిపిసిసి నిర్ణయించింది. ఇందులో భాగంగా మే 4గానీ, మే 5న సరూర్‌నగర్ మైదానంలో భారీ సభ నిర్వహించనుంది. ఈ మేరకు ప్రియాంకగాంధీ ముఖ్యఅతిథిగా హాజరవుతారని, ఈ విషయాలను టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మంగళ వారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నిరుద్యోగ సమస్య, టిఎస్‌పిఎస్‌పి పేపర్ లీకేజీపై టిపిసిసి చేపట్టిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈనెల 21న నల్గొండలో మహాత్మగాంధీ యూనివర్సిటీలో నిరుద్యోగుల నిరసన చేపడతామని



రేవంత్‌రెడ్డి తెలిపారు. తరువాత ఈనెల 24న ఖమ్మం, 26న ఆదిలాబాద్‌లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మే4 గానీ,5న సరూర్ నగర్‌లో నిరుద్యోగులు సమస్యలపై భారీ సభ నిర్వహిస్తాం అన్నారు. ఎల్‌బి నగర్‌లోని శ్రీకాంతాచారి విగ్రహానికి నివాళులు అర్పించి, సభా ప్రాంగణానికి ర్యాలీగా వెళతాం అన్నారు. ఈ సభలో ప్రియాంకగాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. ఇందులో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత యువతకు ఏమిచేయబోతుందో వివరించబోతున్నాం అన్నారు. ప్రియాం కగాంధీ కర్నాటకఎన్నికల ప్రచారంలో బిజిగాఉన్నారన్నారు. కర్నాకటక ఎన్నికల ప్రచారంలో పాల్గొని హైదరాబాద్ వస్తారన్నారు. తిరిగి కర్ణాటకు వెళ్తారని, ప్రియాంకగాంధీ పర్యటనపై రెండు రోజుల్లో స్పష్టత వస్తుంది. శంషాబాద్‌లో రాహుల్‌గాంధీ కూడా ఈ వివరాలు చెప్పడం జరిగిందన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ కోసం కాదు, నిరుద్యోగుల కోసం చేస్తున్న పోరాటం. ఈ అన్ని కార్యక్రమాలకు 50లక్షల విద్యార్థులు, ఓ సామాజిక బాధ్యతగా పాల్గొనాలన్నారు. అన్ని నిరుద్యోగ, విద్యార్థి సంఘాలు, ఈ నిసరన దీక్షలో భాగస్వామ్యం కావాలన్నారు.

తెలంగాణ ఉద్యమానికి నీళ్లు, నిధులు, నియామకాలు నినాదం స్ఫూర్తి, దీన్ని స్ఫూర్తిగా తీసుకుని ఎంతో యువకులు ఉద్యమం చేస్తే తెలంగాణ వచ్చిందన్నారు. వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో యువత సమిథలుగా మారారని రేవంత్‌రెడిన అన్నారు. దేశంలో మోడి, రాష్ట్రంలో కెసిఆర్‌యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. యేటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తా అని నరేంద్రమోడి అధికారంలోకి వచ్చారన్నారు. ఆ లెక్కల ఇప్పటి వరకు 20కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. కానీ ఆ మాటలను నిలబెట్టుకోకుండా నిరుద్యోగులను మోడి మోసం చేశారన్నారు. ఉద్యోగాల కోసం 22.6కోట్ల దరఖాస్తు వస్తే 7,22,311 ఉద్యోగాలు ఇచ్చామని పార్లమెంటులో తన ప్రశ్నకు సమాధానం ఇచ్చారన్నారు. పార్లమెంటు ≫2



# కర్ణాటక ప్రచారానికి కెసిఆర్, మమత

## తెలుగు మాట్లాడే ప్రాంతంలో ప్రచారం చేయనున్న బిఆర్ఎస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్18:** కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలు మరికొద్ది రోజుల్లో జరగనున్నాయి. ఎన్నికల్లో ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. మరోవైపు పార్టీలు వ్యూహాలను పదును పెడుతున్నాయి. అధికార బిజెపి,ప్రతిపక్ష కాంగ్రెస్ నువ్వా-నేనా అన్న రీతిలో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. ఈసారి విజయాన్ని అందుకునేందుకు జెడిఎస్ పార్టీ కూడా తహతహలాడుతోంది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. జెడిఎస్ పార్టీకి బిఆర్ఎస్ మద్దతు పలుకుతూ కీలక నిర్ణయం తీసుకుంది. కర్ణాటక-తెలంగాణ సరిహద్దులో నివసించే తెలుగు ఓటర్లను జెడిఎస్ వైపు మళ్లించేందుకు బిఆర్ఎస్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గతేడాది టిఆర్ఎస్... బిఆర్ఎస్ (భారత్ రాష్ట్ర సమితి)గా మారి జాతీయ పార్టీగా ఆవిర్భవించిన సమయంలో సిఎం కెసిఆర్‌కు జెడిఎస్ మద్దతు తెలిపింది.అప్పట్లో జెడిఎస్ తమ మిత్రపక్షమని.. పొత్తులపై భవిష్యత్‌లో చర్చిస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ తెలిపారు. ఈ క్రమంలో దేశ రాజకీయాలతో పాటు కర్ణాటక రాజకీయాలపై కూడా చర్చించేందుకు కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి హైదరాబాద్ వచ్చి పలుమార్లు ముఖ్యమంత్రి కెసిఆర్‌తో సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో జెడిఎస్‌కు.. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ మద్దతు ప్రకటించారు. జాతీయ రాజకీయాల్లోరాణించాలని లెక్కలు వేసుకుంటున్న బిఆర్ఎస్‌ను కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగు ఓటర్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పోటీ చేయాలని కుమారస్వామి కోరారు. కర్ణాటక-తెలంగాణ సరిహద్దులోని జిల్లాల్లో బిఆర్ఎస్ తమ అభ్యర్థులను బరిలోకి దింపనుందని అప్పట్లో ప్రచారం జరిగినా.. ఈ నిర్ణయాన్ని బిఆర్ఎస్ పార్టీ వెనక్కి తీసుకుంది. అయితే తాజాగా ముఖ్యమంత్రి కెసిఆర్.. జెడిఆఎస్‌కు మద్దతు తెలపడం వల్ల ఈ ప్రచారానికి బ్రేక్ పడింది. కర్ణాటక-తెలంగాణ సరిహద్దు జిల్లాల్లో జెడిఎస్ తరఫున సిఎం కెసిఆర్ ≫2

## 'ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మూసివేత కుట్రను అడ్డుకుంటాం'

7లో



సిఎం కెసిఆర్ ఆశీర్వాదం తీసుకుంటున్న మనుమడు హిమాన్షు. చిత్రంలో కెటిఆర్ తదితరులు

# మరింతగా ఎదగాలి.. సేవ చేయాలి

## 12వ క్లాస్ గ్రాడ్యుయేషన్ పట్టా అందుకున్న హిమాన్షును ఆశీర్వదించిన కెసిఆర్ దంపతులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్ 18:** ఉన్నత చదువులు చదివి జీవితంలో మరింతగా ఎదగాలని, సమాజానికి గొప్పగా సేవ చేయాలని, 12 క్లాస్ గ్రాడ్యుయేషన్ పట్టాను అందుకున్న తమ మనుమడు హిమాన్షురావును ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు దంపతులు ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మనుమడు,మంత్రి కెటిఆర్ తనయుడు కల్వకుంట్ల హిమాన్షురావు గచ్చిబౌలీ లోని వోక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ నుంచి 12న 12వ క్లాస్‌ను పూర్తి చేసి గ్రాడ్యుయేషన్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా తాను చదువుతున్న స్కూల్‌లో 12వ క్లాస్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హిమాన్షు తాత,నాయనమ్మలైన సిఎం కెసిఆర్ శోభమ్మ దంపతులు,తల్లీదండ్రులు కెటిఆర్, శైలిమలు, చెల్లెలు అలేఖ్య తదితర కుటుంబ సభ్యులు హాజరయ్యారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా 12వ తరగతిని విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు ఓక్రిడ్జ్ స్కూలు వారు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు. అదే సందర్భంలో విద్యనభ్యసిస్తూనే క్రీడలు,సాంస్కృతిక రంగం,సామాజికసేవ తదితర రంగాల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ యాజమాన్యం ప్రతిభా పురస్కారాలను అందజేసింది. ఇందులో భాగంగా, సిఎం కెసిఆర్ మనుమడు కల్వకుంట్ల హిమాంశురావు కమ్యూనిటీ యాక్టివిటీ సర్వీసెస్(సిఎఎస్) విభాగంలో గొప్ప ప్రతిభను ప్రదర్శించినందుకుగాను వారి ప్రతిభను గుర్తించి, హిమాన్షును సిఎఎస్ విభాగంలో ఎక్సలెన్స్ అవార్డును అందజేశారు.

గ్రాడ్యుయేషన్ పట్టాను అందుకున్న హిమాన్షు వెంటనే స్టేజీ దిగివచ్చి తమ తాత సిఎం కెసిఆర్ చేతుల్లో గ్రాడ్యుయేషనన పట్టాను పెట్టి పాదాలకు నమస్కరించారు. తాత దీవెనలను తీసుకున్నారు. చిన్నతనం నుంచీ తన చేతుల్లో పెరిగి నేడు పట్టభద్రుడుగా ఎదిగిన మనుమన్ని హృదయపూర్వకంగా సిఎం అభినందించారు. తాను చదువుకున్న పాఠశాల శిక్షణలో భాగంగా అప్పగించిన సామాజిక సేవ అంశాన్ని సవాలుగా తీసుకుని, ఆ విభాగానికి అధ్యక్షత వహిస్తూ సామాజిక సేవలో గొప్పగా ప్రతిభ కనబరిచి అందులో ఎక్సలెన్సీ అవార్డును పొందినందుకు సిఎం కెసిఆర్ ఈ సందర్భంగా తన మనుమడు హిమాంశును అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనుమడిని సిఎం ఆశీర్వదించారు. గ్రాడ్యుయేషన్ పట్టాలనందుకుంటున్న సహచర విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఈ కార్యక్రమానికి హాజరైన హిమాంశు తల్లిదండ్రులు మంత్రి కెటిఆర్,శైలిమ దంపతులు తమ కుమారుడు పెరిగి పెద్దవాడై సాధించిన ప్రతిభానైపుణ్యాల చూసి పుత్రోత్సాహంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హిమాన్షు అమ్మమ్మ,మేనమామలు,ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

హిమాన్షురావుతో పాటు గ్రాడ్యుయేషన్ పట్టాను పొందిన క్లాస్‌మేట్ అద్విత్ బిగాల తండ్రి,బిఆర్ఎస్ ఎన్నారై సెల్ గ్లోబల్ కోఆర్డినేటర్ మహేశ్ బిగాల,వారి పెదనాన్న ఎమ్మెల్యే గణేష్ బిగాల కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రాడుయేషన్ డే సందర్భంగా పట్టాలు అందుకున్న విద్యార్థులు,వారి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులతో సమావేశ మందిరం కిక్కిరిసింది. విద్యార్థుల హర్షధ్వానాలతో ప్రాంగణం మారు మోగింది.

## వారం - వర్జ్యం

**19-4-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి అశ్వని

చతుర్దశి ఉ.10-59; రేవతి రా.11-47

వర్జ్యం మ.12-12 ల 01-44

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** .ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు శుభ యోగం.

**వృషభం:** అదనపు ఆదాయ మార్గాలకై అన్వేషిస్తారు. ఉద్యోగులకు పనివత్తిడి.

**మిథునం:** విద్యార్థులకు అధిక శ్రమ. వ్యాపారులకు రుణాలు లభిస్తాయి.

**కర్కాటకం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు చేయాల్సి వస్తుంది.

**కన్య:** వృత్తి రంగాల్లో ఉన్నవారికి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**తుల:** వాహన యోగం. దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**ధనస్సు:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**మకరం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**కుంభం:** ప్రశాంతంగా గడుస్తుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మీనం:** క్రయ-విక్రయాలు సామాన్యం. చిరు వ్యాపారులకు లాభాలుంటాయి.

-పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ప్రచారానికి కెసిఆర్, మమత

ప్రచారం చేయనున్నారు. బిఆర్ఎస్ పార్టీ విస్తరణ వ్యూహంలో భాగంగా తెలంగాణ సరిహద్దులోని కళ్యాణ కర్ణాటకలోని కొన్ని జిల్లాలపై గులాబీ పార్టీకి కొంత పట్టున్న నేపథ్యంలో జెడిఎస్-బిఆర్ఎస్‌ల దోస్తీ ఏ మేరకు ఫలితాలనిస్తుందో మే 13న తేలిపోనుంది. వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఇందుకోసం ఇప్పటికే జెడిఎస్‌తో మంచి సంబంధాలు కొనసాగిస్తోంది.

**కొత్త పథకాలతో ప్రజల ముందుకు...**

ఇప్పటికే తెలంగాణలో అమలవుతున్న రైతుబంధు,రైతు భీమా,24 గంటల ఉచిత కరెంట్ వంటి పథకాలను అమలు చేస్తామంటూ కర్ణాటకలో జెడిఎస్ ప్రచారం చేస్తోంది. 2018లో జరిగిన ఎన్నికల్లో కర్ణాటక-తెలంగాణ సరిహద్దు జిల్లాల్లో దక్షిణ బీదర్, గుర్మత్‌కల్,మాన్వి,సింధనూర్ సహా నాలుగు నియోజకవర్గాల్లో కుమారస్వామి పార్టీ విజయం సాధించింది. వీటితో పాటు బిఆర్ఎస్ మద్దతుతో మరిన్ని నియోజకవర్గాల్లో కూడా గెలవాలనే వ్యూహంతో ముందుకెళ్తోంది. కర్ణాటకలోని బీదర్, బళ్లారి,రాయిచూర్,కొప్పల్,గంగావతి,యాదగిరి,కలబురగి,చిక్కబళ్లాపూర్,బాగేపల్లి,గౌరిబిదనూరు,కోలార్,చింతామణి జిల్లాలు తెలంగాణతో సరిహద్దును పంచుకుంటున్నాయి.ఈ జిల్లాల్లోని 41 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 30 స్థానాల్లో తెలుగు మాట్లాడేవారి సంఖ్య అధికంగా ఉంది. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతాల్లో కెసిఆర్‌తో ప్రచారం చేయిస్తే లాభపడొచ్చనేది జెడిఎస్ వ్యూహమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా జెడిఎస్ తరఫున ప్రచారం చేయనున్నారు. కొద్ది రోజుల క్రితం కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి మమతా బెనర్జీని కోల్‌కత్తాలో కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారానికి రావాలని మమతను కుమారస్వామి ఆహ్వానించారు.

# సమరశంఖం

సాక్షిగా నిరుద్యోగులను మోసం చేసినట్లు మోడి అంగీకరించారన్నారు. హైదరాబాద్‌లో వరదల సమయంలో బండి పోతే బండి ఇస్తామన్నారు. ఆ తరువాత ఇన్సురెన్స్ ఉంది కదా అన్నారు. అసలు ఏ శాఖలో ఎన్ని ఉద్యోగ ఖాళీలు ఉన్నాయో బండికి తెలుసా అన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం కాదు, ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. ఇంటికో ఉద్యోగం అని కెసిఆర్, ఒకే రోజు రెండు లక్షల ఉద్యోగాలని బండి సంజయ్ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ప్రజాక్షేత్రం నుంచి పార్లమెంటు వరకు నిరుద్యోగుల కోసం కొట్లాడింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. బండి సంజయ్ నిరుద్యోగ మార్చ్ మోడి ఇంటి దగ్గర చేయాలన్నారు. టిఎస్‌పిఎస్‌సీ పేపర్ లీకేజీ పాపం ముమ్మాటికి సర్కార్ అన్నారు. ఈ కేసును సిబిఐతో విచారణ జరిపించాలన్నారు. పేపర్ లీకేజీలో అసలు నిందితులు తప్పించుకుంటున్నారన్నారు. గతంలో ప్రభుత్వం వివిధ సందర్భాల్లో వేసిన సిట్‌లను చూస్తుంటే ప్రభుత్వంలో పెద్దలను కాపాడుకునేందుకు ప్రభుత్వం సిట్‌ను ఉపయోగించుకుంటదనే అభిప్రాయం కలుగుతుందన్నారు.

టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీపై గ్రామస్థాయి నుంచి అన్ని స్థాయిలో కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ పోరాటం చేశారన్నారు. పేపర్ లీకేజీలో మంత్రి కెటిఆర్‌ను బర్తరఫ్ చేయాలన్నారు. సంబంధిత కమిషన్‌పై చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరామని,కానీ గవర్నర్ చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వ సిట్ మంత్రి కెటిఆర్ కన్నుసన్నలలోనే పనిచేస్తూ ఇద్దరు ఉద్యోగులకు కేసును పరిమితం చేయాలని చూస్తుందన్నారు. తమ పోరాటం ఫలితంగానే ఈ కేసులో ఈడి దర్యాప్తు మొదలైందని, రేవంత్‌రెడ్డి ఆరోపించారు. మే 9వ తేది నుంచి రెండో విడత హాత్ సే హాత్ జోడో యాత్ర ఉంటుందన్నారు. జోగులాంబ జిల్లా నుంచి యాత్ర ప్రారంభం అవుతుందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# జీవవైవిధ్యంలో ముందంజ

తేలింది. దీంతో పాటు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో, ఉస్మానియా యూనవర్సిటీ, ఇక్రిసాట్ వంటి సంస్థలకు ఉన్న సువిశాలమైన క్యాంపస్‌లు జీవ వైవిద్యానికి కేంద్రాలుగా ఉన్నాయి. ఈ నివేదిక ప్రకారం హైదరాబాద్ 1305 వృక్షజాతులు ఉండగా, 577 ప్రాంతీయ వృక్ష జాతులు, 728 ఇతర ప్రాంత వృక్ష జాతులు నగరంలో ఉన్నాయని తేలింది. 30 రకాల తూనీగ జాతులు, 141 జాతుల సీతకోక చిలుకలు, 42 రకాల సాలీడు పురుగులు, 60 రకాల చేపలు, 16 రకాల ఉభయచర జాతులు, 41 రకాల సరీసృపాలు, 315 పక్షి జాతులు, 58 క్షిరదాలు ఉన్నట్లు ఈ నివేదికలో వెల్లడించారు. నగరం కోసం ప్రత్యేకంగా జీవవైవిధ్య సూచి నివేదికను తయారు చేసిన అధికారులను మంత్రి కెటిఆర్ ఈ సందర్భంగా అభినందించారు. ఒక నిజమైన ప్రపంచ స్థాయి నగరంగా మారే పరిమాణ క్రమంలో జీవవైవద్య అంత్యంత కీలకమైన అంశమని కెటిఆర్ ఈ సందర్భంగా అన్నారు. జీవించు-జీవించనివ్వు అన్న స్ఫూర్తి ఆధారంగా నగరీకరణ జరిగినప్పుడే ప్రకృతితో మమేకమై బతకలిగే పరిస్థితి ఉంటుందన్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హరితహారం, చెరువుల సంరక్షణ, బలోపేతం, అడవులు పెంపకం, అర్బన్ లంగ్ స్పేస్ వంటిఅభివృద్ధి కార్యక్రమాలు నగరజీవవైవిధ్యానికి ఎంతగానో ప్రయోజనకరంగా నిలిచాయని, భవిష్యత్తులోనూ నగరంతో పాటు, నగరం చుట్టుపక్కల కూడా జీవ వైవిద్యం మరింత పెరుగుతుందని మంత్రి కెటిఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని పురపాలికల్లో జీవవైవిద్యాన్ని పెంచడమే లక్ష్యంగా హరితహారం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతుందన్నారు. దీంతో పాటు పట్టణ ప్రకృతి వనాలు, నర్సరీల ఏర్పాటు వంటి అనేక ఇతర హరిత కార్యక్రమాలకు ప్రత్యేక గ్రీన్ బడ్జెట్‌ను కూడా ఏర్పాటు చేసిన విషయాన్ని మంత్రి కెటిఆర్ ప్రస్తావించారు. ప్రభుత్వ ప్రయత్నాలు ఫలించి అటు పట్టణాలు, ఇటు పల్లెల్లోనూ తెలంగాణ వ్యాప్తంగా హరిత కవర్ పెరిగిందన్నారు. దీంతో జీవ వైవిద్యం పెరిగేందుకు అవకాశాలు ఏర్పాడ్డాయన్నారు. ఇప్పటికే హైదరాబాద్‌తో పాటు అనేక పట్టణాలకు ఈ కేటగిరిలో అవార్డులు సైతం లభించాయన్నారు. అయితే దీన్ని మరింత ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో పట్టణాభివృద్ధి శాఖ జీవవైవిద్యాన్ని పెంపొందించేందుకు ఐదు సంవత్సరాలు యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసుకోవాలని మంత్రి సూచించారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి ప్రజల్లో బయోడైవర్సిటీ పట్ల మరింత అవగాహన పెంచేలా చర్యలు చేపడతామన్నారు. జూన్ 5వ తేదిన పట్టణాల్లో హరితాన్ని పెంచిన పురపాలికలకు, వాటి సిబ్బందికి ప్రత్యేకంగా హరిత అవార్డులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్‌కుమార్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, కమిషనర్ లోకేష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:18/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 169639
2nd Prize Rs.7000/- 27637
3rd Prize Rs.3500/-
05877 21094 27688 50116 55890
60445 65603 68781 89159 92744
4th Prize Rs.200/-
0541 0915 2355 2635 2644 4418 4935
5786 7653 8845
5th Prize Rs.100/-
0077 1323 2319 2856 3041 4945 5007
5075 7028 9120
6th Prize Rs.50/-
0018 1611 3229 4616 5856 7709 9062
0124 1632 3370 4650 5879 7850 9161
0133 1678 3399 4679 6025 7938 9178
0137 1692 3434 4772 6046 8138 9222
0489 1757 3567 4985 6220 8167 9494
0583 1783 3833 5055 6233 8175 9536
0925 1910 3838 5247 6435 8233 9610
0935 2091 3884 5338 6697 8319 9812
1076 2129 3997 5365 6847 8345 9820
1116 2265 4136 5447 7072 8513 9888
1218 2568 4278 5498 7131 8520
1320 2649 4283 5670 7236 8862
1514 2690 4293 5725 7433 8924
1565 2728 4471 5732 7516 8950
1574 2766 4557 5809 7692 9055

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 523243
2nd Prize Rs.7000/- 09397
3rd Prize Rs.3500/-
21369 31715 34256 42226 48213
52348 65588 74170 97280 97802
4th Prize Rs.200/-
0181 0623 2366 2541 3432 4306 5125
6041 6826 9739
5th Prize Rs.100/-
0075 0892 1503 2608 4291 5139 5889
5923 7091 8500
6th Prize Rs.50/-
0048 1333 2587 4173 6287 7538 9141
0058 1348 2633 4506 6415 7577 9202
0141 1364 2725 4513 6599 7686 9210
0157 1383 3150 4529 6706 7737 9340
0203 1528 3192 4632 6747 7760 9430
0233 1595 3277 5087 6765 7976 9460
0346 1606 3370 5229 6858 8367 9597
0665 1963 3371 5303 6865 8479 9661
0773 1976 3373 5426 6876 8489 9672
0789 2304 3454 5442 6898 8818 9863
0873 2309 3478 5541 7042 8894
0904 2316 3573 5803 7056 8910
1067 2410 3739 5963 7074 8911
1289 2446 3993 6009 7419 9012
1291 2483 4112 6191 7452 9096

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:18/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 789564
2nd Prize Rs.7000/- 56128
3rd Prize Rs.3500/-
05486 14005 14822 22793 24407
28199 41081 41183 54151 97352
4th Prize Rs.200/-
0202 1108 2263 3259 4322 5594 5675
9170 9200 9261
5th Prize Rs.100/-
0069 0174 1539 2650 2760 3314 3728
4561 5155 5425
6th Prize Rs.50/-
0019 1850 4175 5075 6271 7676 8826
0037 2045 4205 5212 6414 7737 8906
0079 2069 4247 5265 6516 7803 8921
0102 2089 4284 5353 6544 7895 8964
0230 2411 4291 5411 6547 8103 9374
0648 2483 4525 5467 6553 8187 9378
0664 2561 4637 5576 6615 8229 9618
0809 2731 4674 5667 6754 8336 9632
0859 2957 4698 5774 6790 8473 9904
0879 3056 4811 5787 7072 8491 9927
1200 3237 4847 5790 7318 8513
1430 3307 4848 5825 7388 8685
1459 3916 4849 5872 7470 8698
1516 4012 4893 6040 7531 8701
1645 4063 4919 6165 7674 8713

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 693852
2nd Prize Rs.7000/- 24081
3rd Prize Rs.3500/-
10652 19596 29708 36203 47539
54213 60214 66849 70038 81747
4th Prize Rs.200/-
0329 0575 1682 4980 5428 5536 7083
7311 7321 8522
5th Prize Rs.100/-
2410 3851 4797 4807 7042 7208 7753
8075 8250 9121
6th Prize Rs.50/-
0003 0980 1754 2912 4172 6500 8551
0156 0999 1786 2927 4631 6598 8593
0255 1302 1913 3010 4840 6663 8704
0297 1304 2095 3030 4878 6714 8729
0324 1333 2118 3031 4935 6884 9081
0454 1421 2282 3205 4952 7115 9173
0563 1463 2378 3297 5150 7194 9233
0566 1483 2395 3429 5299 7349 9419
0592 1526 2403 3620 5467 7390 9677
0624 1618 2428 3748 5616 7591 9952
0708 1632 2459 3886 5737 7669
0742 1661 2490 3922 5832 7778
0746 1707 2499 4072 5841 7889
0830 1713 2791 4100 5927 8067
0963 1738 2832 4106 5997 8172

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:18/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 134695
2nd Prize Rs.7000/- 12814
3rd Prize Rs.3500/-
04542 40399 43791 67810 70871
71236 74338 89182 92421 99065
4th Prize Rs.200/-
0371 1783 2613 3162 3839 4728 6599
9465 9714 9798
5th Prize Rs.100/-
0180 0867 1884 1900 1929 3504 4319
5449 6134 6658
6th Prize Rs.50/-
0045 2430 4271 5578 6928 8082 9555
0050 2479 4279 5682 6955 8169 9567
0329 2677 4346 5709 7118 8575 9573
0375 3189 4576 5850 7198 8614 9576
0503 3236 4591 5923 7224 8710 9656
0840 3251 4672 6084 7238 8711 9711
0982 3390 4702 6462 7349 8980 9812
1475 3433 4779 6537 7369 9100 9845
1731 3577 4787 6540 7461 9153 9922
1771 3702 4918 6600 7481 9187 9966
1781 4013 5194 6726 7581 9200
2039 4036 5369 6754 7656 9323
2162 4108 5476 6789 7728 9411
2244 4181 5511 6808 8022 9463
2403 4198 5520 6838 8026 9542

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 219478
2nd Prize Rs.7000/- 88875
3rd Prize Rs.3500/-
04470 10977 12994 19703 60679
63000 71886 83880 85961 87865
4th Prize Rs.200/-
0116 0361 0576 0900 2579 3128 4948
5337 7795 9411
5th Prize Rs.100/-
0394 2453 3122 3456 3507 4653 5821
7024 9876 9933
6th Prize Rs.50/-
0088 2071 4077 5209 6444 7652 9208
0160 2340 4114 5233 6482 7661 9256
0262 2345 4226 5321 6509 7687 9365
0273 2427 4246 5345 6705 7972 9448
0387 2570 4295 5542 6711 8094 9453
0520 2808 4416 5568 7092 8180 9565
0528 2835 4474 5713 7099 8275 9657
0793 3002 4586 5773 7174 8372 9697
0805 3335 4684 5805 7253 8477 9772
0909 3447 4800 5808 7360 8524 9854
1405 3496 4834 5817 7361 8643
1577 3630 4903 5917 7372 8829
1621 3739 5054 6163 7519 9110
1793 4036 5097 6348 7593 9182
1906 4052 5147 6362 7604 9204

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:18/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 259178
2nd Prize Rs.7000/- 57758
3rd Prize Rs.3500/-
14017 15447 27518 31922 36399
42818 43875 47720 60341 88456
4th Prize Rs.200/-
0829 0831 2974 3018 3530 3894 4577
7273 7468 8704
5th Prize Rs.100/-
0265 1054 1715 2003 2184 2890 3901
5656 6906 7994
6th Prize Rs.50/-
0030 1340 2779 4136 6211 7804 9223
0159 1372 3251 4139 6251 7879 9230
0197 1430 3252 4159 6322 8031 9236
0339 1479 3328 4220 6349 8098 9474
0378 1483 3370 4282 6631 8376 9488
0385 1511 3397 4320 6652 8408 9598
0447 1782 3476 4610 6808 8440 9698
0834 1909 3697 5045 6815 8491 9864
0869 1923 3782 5134 7111 8548 9898
0929 1990 3876 5275 7142 8645 9936
0941 2255 3898 5374 7333 8709
1020 2289 4027 5628 7340 8996
1076 2321 4050 5636 7404 9027
1172 2462 4081 5836 7455 9171
1188 2718 4126 6133 7545 9197

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 644542
2nd Prize Rs.7000/- 89139
3rd Prize Rs.3500/-
03754 13084 21810 28361 57660
63605 86704 88130 95696 96253
4th Prize Rs.200/-
0268 0778 0791 1974 2359 4191 6327
6363 8352 8437
5th Prize Rs.100/-
1819 2566 4430 5385 5721 5929 6429
7303 8115 8604
6th Prize Rs.50/-
0005 1350 2737 4274 5847 7269 8846
0183 1449 2766 4299 5857 7352 8929
0290 1504 2821 4365 5901 7355 9027
0388 1522 2890 4440 5956 7402 9065
0578 1775 2974 4514 5968 7414 9082
0701 2111 3295 4633 6013 7718 9184
0733 2118 3323 4841 6175 7833 9535
0857 2196 3329 4866 6220 7986 9824
0877 2276 3474 4948 6383 8006 9844
0879 2315 3612 4958 6539 8048 9931
0900 2479 3776 5070 6561 8120
0925 2526 3889 5217 6716 8246
1172 2608 3901 5368 6886 8479
1225 2724 3927 5450 7013 8536
1275 2727 4166 5758 7151 8627

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:18/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 328393
2nd Prize Rs.7000/- 39460
3rd Prize Rs.3500/-
01750 28430 48829 49881 66588
66888 86672 86776 87292 90821
4th Prize Rs.200/-
0765 1623 2222 2921 3394 5624 7452
7790 8722 9890
5th Prize Rs.100/-
0039 0516 0587 1874 2047 5396 5980
8964 9428 9563
6th Prize Rs.50/-
0076 1845 3032 4789 6354 7923 8982
0223 1920 3137 5066 6385 7924 9103
0241 1955 3202 5119 6634 8002 9159
0298 1976 3913 5191 6682 8049 9239
0352 2241 3996 5367 6766 8092 9240
0586 2294 4024 5408 6805 8210 9243
0719 2314 4027 5630 6808 8334 9263
0781 2419 4192 5686 6922 8414 9332
0852 2550 4208 5779 6931 8447 9722
0863 2564 4387 5840 6956 8479 9932
0870 2631 4472 5912 7075 8628
1026 2766 4474 5970 7107 8758
1517 2862 4481 6013 7238 8832
1675 2865 4503 6207 7723 8931
1680 2893 4577 6328 7761 8934

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 435245
2nd Prize Rs.7000/- 57122
3rd Prize Rs.3500/-
00179 12058 24460 26041 26986
27009 34768 75424 85573 86256
4th Prize Rs.200/-
1696 2274 4172 4422 5135 6079 7157
7245 7730 8496
5th Prize Rs.100/-
0547 0918 1868 2105 3249 3605 3666
7590 8308 8556
6th Prize Rs.50/-
0095 1679 3179 4434 6298 7537 8744
0140 1721 3242 4437 6316 7581 8792
0202 1775 3310 4515 6365 7645 8881
0386 2033 3335 4574 6450 7703 9191
0442 2077 3354 4737 6694 7802 9282
0666 2167 3630 4785 6844 7828 9466
0755 2372 3651 4805 6879 7877 9612
0789 2382 3801 5583 6907 8025 9723
1310 2385 3826 5591 6936 8058 9761
1412 2634 3901 5726 7021 8257 9963
1446 2662 3911 5871 7143 8322
1456 2843 4231 5921 7153 8334
1532 2924 4287 6218 7254 8482
1589 3010 4346 6252 7284 8523
1637 3054 4382 6286 7400 8664

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:18/04/23

SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 831719
2nd Prize Rs.7000/- 64229
3rd Prize Rs.3500/-
18742 29230 29952 31303 42612
53103 64730 86374 86822 97227
4th Prize Rs.200/-
1266 1786 2564 3054 5530 7001 7697
7997 9444 9841
5th Prize Rs.100/-
0582 0756 1256 3958 4463 5175 5190
5700 6797 7264
6th Prize Rs.50/-
0204 1765 3042 4908 6083 7736 9059
0239 2110 3072 5027 6103 7830 9129
0488 2144 3369 5172 6164 8068 9164
0681 2170 3707 5393 6301 8115 9240
0778 2209 3767 5451 6502 8141 9277
0809 2363 3818 5464 6541 8165 9303
0885 2380 3886 5588 6609 8216 9331
0908 2387 3918 5621 6635 8266 9623
1094 2409 4150 5694 6664 8569 9734
1188 2442 4191 5727 6683 8632 9898
1330 2499 4221 5882 6711 8678
1355 2718 4234 5921 6742 8737
1439 2837 4235 5930 6855 8777
1506 2905 4419 5992 7335 8793
1678 2951 4682 6059 7455 9034

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 952928
2nd Prize Rs.7000/- 96633
3rd Prize Rs.3500/-
17977 28121 28874 39462 41330
52195 63870 74802 85374 85700
4th Prize Rs.200/-
3085 3449 3807 4033 5398 7751 7973
8059 8361 9192
5th Prize Rs.100/-
0704 1699 2842 4457 4704 5845 6720
7079 7113 8962
6th Prize Rs.50/-
0146 1555 2668 3983 5900 7056 9247
0247 1600 2778 4121 6014 7405 9353
0279 1694 2876 4162 6203 7577 9448
0331 1702 3095 4440 6309 7697 9491
0653 1777 3182 4475 6317 8041 9540
0768 1778 3193 4523 6357 8422 9560
0795 1801 3228 4823 6475 8445 9701
0838 1818 3327 4979 6500 8510 9741
1001 1961 3335 5055 6557 8620 9746
1016 1972 3436 5135 6612 8630 9960
1060 2189 3713 5244 6702 8654
1192 2326 3774 5334 6752 8704
1291 2366 3854 5376 6859 9054
1386 2444 3922 5629 6926 9070
1484 2655 3977 5774 7027 9082

# అవినాష్‌కు ఊరట!

హేతుబద్ధంగా లేదని ఆయన తెలిపారు. కుటుంబ కలహాలు, వివాహేతర సంబంధాలు, ఆర్థిక విభేధాల వల్ల వివేకా హత్య జరిగి వుండవచ్చని, బం ధువు అయినందున అవినాష్ రెడ్డి ఘటనా స్థలికి వెళ్లారని, అంతమాత్రానా హత్యలో ఆయన పాత్ర వుందని ఎలా నిర్ధారిస్తారని న్యాయవాది ప్రశ్నించారు. వివేకా హత్య జరిగిన గదిని శుభ్రం చేయడం వెనుక ఎలాంటి దురుద్దేశం లేదని, కుట్ర కూడా లేదని ఆయన వాదించారు. అక్కడ వున్న వారు గుండెపోటు వల్ల వివేకా చనిపో యాడని చెప్పడం వల్లే అవినాష్ రెడ్డి అలా చెప్పారని, ఇందులో కూడా ఎలాంటి మతలబు లేదని న్యాయవాది తెలిపారు. ఇదే సమయంలో మంగళవారం నాడు సిబిఐ విచారణకు అవినాష్ రెడ్డి వెళ్లేందుకు సిద్ధంగా వున్నారని తెలిపారు. అయితే దీనిపై సిబిఐ తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ మంగళవారం నాటి విచారణకు అవినాష్ రెడ్డి రానవసరం లేదని, హైకోర్టులో దీనిపై విచారణ వున్నందున మినహాయింపు ఇచ్చామని, బుధవారం నుంచి వరుసగా విచారణకు రావాలని ఆయన తెలి పారు. ఇదే సమయంలో వివేకా హత్య కేసులో సిబిఐ కస్టడీలోకి తీసుకున్న భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలతో కలిపి అవినాష్ రెడ్డిని విచారిస్తామని సిబిఐ తరపు న్యాయవాది హైకోర్టుకు విన్నవించారు. వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి నుంచి మరింత సమాచారం సేకరించాల్సి వుందని, ఈ క్రమంలోనే ఆయనకు ముందస్తు బెయిలు ఇవ్వరాదని సిబిఐ తరపు న్యాయవాది హైకోర్టును కోరారు. వివేకా హత్య గురించి అవినాష్ రెడ్డితో పాటు ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిలకు ముందుగానే తెలుసు నని, అయితే వీటిని తండ్రి కొడుకులు దాచిపెట్టారని ఆయన వాదించారు. గతంలో నాలుగుసార్లు అవినాష్ రెడ్డిని విచారిం చిన సమయంలో ఆయన సిబిఐ అధికారుల కు సహకరించలేదని సిబిఐ తరపు న్యాయవాది తెలిపారు. ఈ కేసులో సిబిఐ అధికారులు పూర్తి శాస్త్రీయత ఆధారంగా విచారణ చేశారని, ఇదే క్రమంలో నిందితులకు సంబంధించి అన్ని ఆధారాలు సేకరించారని ఆయన తెలిపారు. ఇక వివేకా హత్య కేసుకు ఆర్థిక కారణాలు, కుటుంబ కలహాలు, వివాహేతర సంబంధాల వంటి కారణా లు ఎంతమాత్రం కాదని సిబిఐ తరపు న్యాయవాది వాదించారు. ఇక వివేకా హత్యకు వాడిన ఆయుధం ఇప్పటి వరకు రికవరీ కాలేదని, హత్య జరిగిన తరువాత నిం దితుడు ఆయుధంతో అవినాష్ రెడ్డి ఇంటికి వెళ్లినట్లు సిబిఐ వద్ద కచ్చితమైన ఆధారాలు వున్నాయని న్యాయవాది హైకోర్టుకు విన్నవించారు. ఇక ఇదే కేసులో వివేకా త నయ డాక్టర్ సునీతా రెడ్డి తరపు న్యాయవాది తన వాదనలు కూడా హైకోర్టుకు వినిపిస్తూ సిబిఐ విచారణకు పిలిచిన ప్రతీసారి అవినాష్ రెడ్డి విచారణకు హాజరవుతున్నా రని, అయితే నిందితులు మాత్రం అవినాష్ ప్రమేయంపై సిబిఐకి ఆధారాలు అందించారని, దీనిని కచ్చితంగా పరిశీలించాలని ఆయన హైకోర్టును కోరారు. ఈ కేసులో అందరి వాదనలు విన్న హైకోర్టు అవినాష్ రెడ్డి ముందస్తు బెయిలుపై ఈ నెల 25వ తేదీన తీర్పును వెలువరిస్తామని, అప్పటి వరకు ఆయనను అరెస్టు చేయరాదని సి బిఐని ఆదేశించింది. ఈ మేరకు మధ్యంతర ఉత్వర్వులు జారీ చేసింది. అవినాష్ రెడ్డి విచారణను వీడియో, ఆడియో తీయడంతో పాటు వీటిని కోర్టుకు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది.

**భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిలకు అరు రోజుల సిబిఐ కస్టడీ**

ఇదిలావుండగా వివేకా హత్య కేసులో భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిలకు ఆరు రోజుల పాటు సిబిఐ కస్టడీ ఇస్తూ హైకోర్టు ఆదేశించింది. బుధవారం నుంచి ఈ నెల 24వ తేదీ వరకు వీరిని సిబిఐ కస్టడీలోకి తీసుకుని విచారించవచ్చని హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో బుధవారం నుంచి చంచల్‌గూడ జైలు లో వున్న భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు ఆరు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని కోఠిలోని సిబిఐ కార్యాలయానికి తరలించి విచారించను న్నారు. ఇదే సమయంలో బుధవారం నుంచి అవినాష్ రెడ్డిని కూడా సిబిఐ విచారించనుంది, వివేకా హత్య కేసులో భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిలతో పాటు అవి నాష్ రెడ్డిలను సిబిఐ అధికారులు తొలిసారిగా ఏకకాలంలో విచారించనున్నారు. కాగా భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డి, అవినాష్ రెడ్డిల విచారణపు పురస్కరించుకుని కోఠిలోని సిబిఐ కార్యాలయం వద్ద భారీ భద్రతను ఏర్పాటు చేశారు. వైకాపా అనుచరులు, కార్యకర్తలు ఎవరూ సిబిఐ కార్యాలయం వద్దకు దారిదాపుల రాకుండా చూసే ందుకు స్థానిక పోలీసులను కూడా రంగంలో దించారు.



మంగళవారం జబల్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

# కరోనా కేసులు

గంటల్లో 6702 మంది కోలుకోగా జాతీయ స్థాయిలో మొత్తం 4.42 కోట్లవరకూ కోలుకున్నట్లు తేలింది. దేశవ్యాప్త కరోనా రికవరీ రేటు 98.68శాతంగా ఉంది. మరణాలు 1.18శాతంగా ఉన్నాయి. రోజువారి పాజిటివిటీరేటు 3.62శాతం కాగా వారం ప్రాతిపదికనచూస్తే 5.04 శాతంగా ఉంది. ఇప్పటివరకూ 92.43 కోట్ల పరీక్షలునిర్వహించారు. గత 24 గంటల్లో 2,11,029 మందికి పరీక్షలునిర్వహిస్తే 7633 మందికి కరోనా నిర్ధారణ అయినట్లు తేలింది. ఢిల్లీలో సోమవారం కేసులు 1017 కొత్తకేసులురాగా పాజిటివిటీరేటు ఒక్కసారిగా 32.25శాతానికిపెరిగింది. గడచిన 15 నెలలనాటి గరిష్టస్థాయిలో కేసులున్నాయి.

# పంట పరిహారం కొందరికే

చోటు చేసుకుంటున్నాయి. కాగా పంట నష్టం అంచనాకు, బాధిత రైతులను పరిహార జాబితాలో చేర్చడానికి 33 శాతం పంట నష్టాన్నే అధికారులు ప్రాతిపదికగా తీసుకుంటున్నారు.అంటే వేసిన పంటలో 33 శాతానికి మించి నష్టం జరిగితేనే ఆ పంటను, సంబంధిత రైతుల పేర్లను పరిహారం జాబితాలో చేర్చుతున్నట్లు పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్, ములుగు, భూపాలపల్లి, జనగామ తదతర జిల్లాల్లో పంట నష్టం వివరాలను సేకరించే పనిలో అధికారులు ఉన్నారు.

కాగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4.10 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నట్లు అంచనా. అయితే వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం రాష్ట్రం మొత్తం మీద 2 లక్షల 22 వేల 250 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేశారు. ఇందులో 1 లక్షా 29 వేల 446 ఎకరాల్లో మొక్కజొన్న, 72 వేల 709 ఎకరాల్లో వరి, 8 వేల 865 ఎకరాల్లో మామిడి, మరో 17 వేల 238 ఎకరాల్లో ఇతర పంటలకు నష్టం వాటిల్లినట్లు ఇప్పటికే వ్యవసాయ శాఖ లెక్కలు తేల్చింది. అయితే ఈ సర్వేలో అధికారులు చేస్తున్న సర్వే ఘోరంగా ఉందంటున్నారు. కామారెడ్డి జిల్లాలో దాదాపు 500 ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతినగా, అధికారులు మాత్రం కేవలం 14 ఎకరాల్లో మాత్రమే మొక్కజొన్న పంట దెబ్బతిన్నట్లు లెక్క తేల్చారు. ఈ జిల్లాలో కేవలం ఒక్క మొక్కజొన్న పంట వివరాలు మాత్రమే పంపాలని, అది కూడా 33 శాతానికి పైగా నష్టం జరిగిన రైతుల వివరాలే సేకరించాలని వ్యవసాయ శాఖ అధికారులు కింది స్థాయి అధికారులకు సూచించారు.

ఇందుకు అనుగుణంగా పంటలను పరిశీలించిన అధికారులు ఈ జిల్లాలో కేవలం 13 మంది రైతులకు చెందిన 14.15 ఎకరాల్లో మొక్కజొన్న పంట దెబ్బతిన్నట్లు గుర్తించారు. రాజంపేట్ మండలంలో 2 ఎకరాల్లోను, సదాశివనగర్ మండలంలో 12 ఎకరాల 15 గుంటల్లోనే పంటకు నష్టం సంభివించినట్లు లెక్కవేశారు. ఇదే విధంగా మిగిలిన జిల్లాల్లో సైతం పంట నష్టం వివరాలను అధికారులు సేకరిస్తున్నట్లు రైతుల నుండి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

# యాసంగి ధాన్యం కొనుగోలు వేళ సరిహద్దుల్లో నిఘా అవసరం



## పొరుగు రాష్ట్రాల ధాన్యం రాకుండా చూడాలి: డిజిపి

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రారంభమైనందున సరిహద్దుల్లో నిఘా మరింత పెంచాలని, ఇతర రాష్ట్రాల ను ంచి ధాన్యం అక్రమంగా తెలంగాణలోకి రాకుండా చూడాలని డిజిపి అంజనీ కుమార్ అన్ని జిల్లాల పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ విషయమై డిజిపి మంగళవారం నాడు పోలీసులతో పాటు విజి లెన్స్, పౌరసరఫరా అధికారులు, అబ్కారీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పౌర సరఫరాల కమిషనర్ అనిల్ కుమార్, అబ్కారీ కమిషనర్ సర్ఫరాజఖ అహ్మద్‌తో పాటు శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్ సహా ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ దేశంలోనే యాసంగిలో ధాన్యానికి మద్దతు ధర చెల్లించి కొంటున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని తెలిపారు. ఈ నేపథ్యంలో సరిహద్దుల నుంచి ఇతర రాష్ట్రాలకు చెందిన ధాన్యం వచ్చే అవకాశం వుందని, వీటిని నిరోధించాల్సిన అ వసరం వుందని ఆయన తెలిపారు. తెలంగాణకు ఎపి, ఛత్తీస్‌ఘ డ్, కర్నాటక, మహారాష్ట్రాల నుంచి 17 సరిహద్దులు వున్నాయని, వీటికి 50 ప్రాంతాలలో ప్రత్యేకంగా చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని డిజిపి తెలిపారు. 17 సరిహద్దు జిల్లాలలో వెంటనే చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడానికి అదనపు కలెక్టర్లతో పాటు ఎస్‌పిలు, రెవెన్యూ, పౌర సరఫరాల అధికారులు సంయుక్తంగా ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం ధాన్యం సేకరణ బాగా పెరిగిందని డిజిపి తెలిపారు. ఈ క్రమంలో కొంతమంది మిల్లర్లు అక్ర మాలకు పాల్పడే వీలున్నందున అధికారులు తనిఖీలు చేబట్టాలని ఆయన ఆదేశించారు. ఈ క్రమంలో విజిలెన్స్ విభాగాలు క్రియాశీలంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

### సెల్‌ఫోన్ చోరి అయితే గుర్తించే నూతన ప్రక్రియకు శ్రీకారం

ఇదిలావుండగా డిజిపి కార్యాలయంలో మంగళవారం నాడు మరో పథకానికి శ్రీకారం చు ట్టారు. సెల్‌ఫోన్ చోరికి గురైతే దానిని వెంటనే గుర్తించేందుకు ఉద్దేశించిన సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ (సిఈఐఆర్) అనే నూతన విధానాన్ని డిజిపి అంజనీ కుమార్ ప్రారంభించారు. ఈ కొత్తవిధానం గురించి డిజిపి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్‌పిలు, కమిషనర్లకు టెలి కాం శాఖ అధికారులతో కలిసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిజిలు శివధర్ రెడ్డి, శిఖా గోయల్, అభిలా ష్ బిస్త్, సిఐడి చీఫ్ మహేష్ భగవత్‌తో పాటు టెలికాం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ రాజశేఖర్ సహా ఇతర అధికారులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా అంజనీ కుమార్ మాట్లాడుతూ సెల్‌ఫోన్ చోరీల విషయంలో ఇకముందు ఎంతమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని పోలీసులను ఆదేశించారు. సెల్‌ఫోన్ వాడుతున్న వారందరికి సిఈ ఐఆర్ గురించి తెలిసేలా పోలీసులు కృషి చేయాలని కోరారు.

## బదలీలు సాధ్యం కాకపోతే.. పదోన్నతులు కల్పించాలి

### నెలాఖరులో షెడ్యూల్ ప్రకటించాలి

### విద్యామంత్రి సబితా ఇంద్రారెడ్డికి పిఆర్‌టియు విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యా యులకు బదలీలు వీలు కాకుంటే కనీసం పదోన్నతులు అయినా చేపట్లాని పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అంజిరెడ్డి విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి మంగళవారం విజ్ఞప్తి చేశారు. బదలీలు, పదోన్నతుల ప్రక్రియను న్యాయస్థానం జూన్ 13 వరకు వాయిదా వేసిన నేపథ్యంలో బదలీల పేరుతో పదోన్నతులను వాయిదా వేయవద్దని కోరారు. బదలీ అనేది ప్రభుత్వం అవసరం అనుకుంటే చేయాలి కానీ.. అది నిబంధన కాదన్నారు. కానీ గతంలో ఎన్నడూలేని విధంగా ఈ ప్రభుత్వ పాలనలో ఒక్కసారి కూడా పదోన్నతులు లేకపోవడం దురదృష్టకరమన్నారు. పదోన్నతి అనేది ఉద్యోగి హక్కు అన్నారు. 60 శాతంకు పైగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, వేలాదిగా స్కూల్ అసిస్టెంట్, ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంలు, ఖాళీగా ఉన్నా యంటే విద్యా వ్యవస్థ ఎంత దారుణంగా ఉందో ఆలోచించా లన్నారు. జీహెచ్‌ఎం తోపాటు కిందిస్థాయి పోస్టులకు ఎలాంటి కోర్టు అభ్యంతరాలు లేనందున బదలీలకు ముడిపెట్ట కుండా పదోన్నతులను కల్పిం చాలని మంత్రిని కోరినట్టు చెన్న య్య తెలిపారు. ఇప్పటికే జిల్లాల్లో సీనియారిటీ జాబితాను సిద్దం చేసిన నేపథ్యంలో నెలాఖరులో పదోన్నతుల షెడ్యూల్‌ను ప్రకటించాలని కోరారు.

## బెయిలుపై విడుదలైన జనశక్తి నేత క్కూర రాజన్న

**హైదరాబాద్ (సైదాబాద్), ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** చంచల్‌గూడ జైలులో రిమాం డ్‌లో ఉన్న జనశక్తి నేత కూర రాజయ్య అలియాస్ కూర రాజన్న (80) మంగళ వారం బెయిలుపై విడుదలయ్యారు. రాజన్న జిల్లా కోనరావు పేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు ప్రభాకర్‌రావు హత్య కేసులో గత యేడాది ఆగస్టులో రాజన్నను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయనకు కోర్టు అనుమతితో ఇప్పటికే కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. కాగా రాజన్నపై ఉన్న పలు కేసుల్లో బెయిల్ మం జూరు కావడంతో ఆయన మంగళ వారం బెయిలుపై విడుదలయ్యారు.

## హిందూ శ్మశానవాటికలను మాల బ్యాగరీలకే ఇవ్వాలి

### గ్రేటర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాల బ్యాగరి వృత్తిదారుల సంఘం డిమాండ్



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** హిందూ శ్మశాన వాటికలను అభివృద్ధి చేసి మాల బ్యాగరి కులవృత్తిదారులకే ఇవ్వాలని గ్రేటర్ హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాల బ్యాగరి వృత్తిదారుల సంఘం నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో మాల బ్యాగరి వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాల బ్యాగరి కాటి కాపరుల వృత్తిదారుల ఆత్మగౌరవము మరియు హక్కులకై ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గడమండ్ల చెన్నయ్య హాజరై మాట్లాడుతూ తరతరాలుగా మరణించిన వారి శవాలను దహనం చేయటం, పూడ్చిపెట్టటం వంటి మాల బ్యాగరీ వత్తిద్వారా జీవనోపాధి పొందుతున్న కులవృత్తిదారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హిందూ స్మశాన వాటికలను ప్రైవేట్ జేజెన్సీలకు, కాంట్రాక్టర్లకు అప్పగించటం అన్యాయమని, కాటికాపరి వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మాల బ్యాగరీ వృత్తిదారుల జీవనోపాధిని దెబ్బతీసే ఇటువంటి విధానాలకు ప్రభుత్వం స్వస్థిపలకాలని విజ్ఞప్తి చేశారు. మాల బ్యాగరి వృత్తిదారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుచేయాలని కోరారు. గ్రేటర్ హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాల బ్యాగరి వృత్తిదారుల సంఘం అధ్యక్షులు మన్నె శ్రీధర్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పేరోజి మహేశ్వర్, ప్రధాన కార్యదర్శి తునికి పద్మాకర్ మాట్లాడుతూ మాల బ్యాగరి కాటికాపరి వృత్తిని మానుండి దూరం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. హిందూ స్మశాన వాటికలను కబ్జాలు కాకుండా కాపాడాలని, మాల బ్యాగరి వృత్తి దారులకు ఎంఎల్‌సీ కేటాయించాలని కోరారు.

మాల బ్యాగరి వృత్తిదారులకు సంక్షేమ భవన నిర్మాణం కోసం రెండు ఎకరాల భూమి, ఐదు కోట్ల నిధులు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. మాల బ్యాగరి వృత్తి దారులకు జీవితభీమా, ఆరోగ్యభీమా కల్పించాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మాల బ్యాగరి వృత్తిదారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి మాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు కిషన్, రాష్ట్ర అధ్యక్షులు బేర బాలకిషన్, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఫెడరేషన్ ఛైర్మన్ మహేశ్వర్‌రాజు, మాలమహానాడు అధ్యక్షులు చెరుకు రాంచందర్ మద్దతు తెలపగా గ్రేటర్ హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాల బ్యాగరి వృత్తిదారుల సంఘం నాయకులు దాసరి సత్యనారాయణ, మేముల జగన్, పెగడ రమేష్, జి.హరినాథ్, కాలూరి రవిశేఖర్, ఎస్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోటెత్తుతున్న మిర్చి

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాత వార్త:** రాష్ట్రంలోని మా ర్కెట్ల లో మిర్చి పోటెత్తుతోంది. గత పది రోజులుగా కోసిన మిర్చి మండే ఎండలకు ఎండి పోవ డంతో ఇబ్బడి ముబ్బడిగా మా ర్కెట్లలోకి రైతులు తీసుకొను న్నారు. మిర్చికి మద్దతు ధర డీలక్స్ రకానికి రూ. 23 వేలు పలుకుతోంది. సాధా రణ రకం క్వాలిటీ అయితే క్విం టాలు 19 వేల రూపాయల నుండి 21 వేల రూపాయల వరకూ వ్యాపా రులు కొనుగోలు చేస్తున్నారు.

## నిరంకారీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానశిబిరం



**హైదరాబాద్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** మానవ ఏక్తా దివాస్ సందర్భంగా సంత్ నిరకారి ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నారు. దేశంలోని ఛారిటబుల్ శాఖలకు చెందిన సామాజిక విభాగం ఈ రక్తదాన శిబిరాను నిర్వహిస్తాయని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాబా గుర్బచన్‌సింగ్‌జీ బోధనల జ్ఞాపకార్థం ఈ కార్య క్రమాన్ని చేపట్టడం జరిగింది. సత్యాన్ని గ్రహించడంతో పాటు, సామాజిక, అభ్యున్నతి కోసం సంక్షేమ విధానాలు అమలు చేయబడ్డాయి. సంత్ నిరంకారి మిషన్ రక్తదాన శిబిరాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నుండి అర్హత, శిక్షణ పొందిన బృందాలు వస్తాయని ఆ ప్రకటనలో నిర్వాహకులు తెలిపారు.

## పలువురు జలమండలి ఉద్యోగులకు పదోన్నతి

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** జలమండలిలో వివిధ విభాగాల్లో జనరల్ పరపస్ ఎంప్లాయిస్‌గా పనిచేస్తున్న 23 మంది ఉద్యోగులకు పదోన్నతి లభించింది. వారి వారి విద్యార్హతలను భట్టి 15 మందికి అసిస్టెంట్ పి అండ్ ఏలుగా, ఐదుగురికి అసిస్టెంట్ ఎఫ్ అండ్‌ఏ, ఇద్దరికి మేనేజర్లుగా, ఒకరికి జూనియర్ టెక్నికల్ ఆఫీసర్లుగా పదోన్నతి లభించాయి. వీరికి ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో సిజిఎం పి అండ్ ఏ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ అధ్యక్షులు రాంబాబు యాదవ్‌లు నియామపకపు పత్రాలను అందించారు. అర్హతలను గురించి, వారికి పదోన్నతులు కల్పించడంతో ఎండి దానకిషోర్‌కు రాంబాబు యాదవ్ దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం సరస్వతి, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ వర్కింగ్ ప్రసిడెంట్ నారాయణ, జనరల్ సెక్రటరీ జయరాజ్‌లు పాల్గొన్నారు.

## సంతోష్ నాయక్ మృతిపై పూర్తి విచారణ జరుపుతాం

### ఎస్.టి కమిషన్ ఛైర్మన్ రవిబాబు వెల్లడి

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్18,ప్రభాతవార్త:** గిరిజనుడైన సంతోష్‌నాయక్ మృతిపై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతామని ఏపి రాష్ట్ర ఎస్.టి కమీషన్ ఛైర్మన్ కుంభ రవిబాబు వెల్లడించారు.మంగళవారంనాడు సంతోష్ నాయక్ మృతిపై సమగ్రస్థాయిలో విచారించేందుకు ఎస్.టి కమీషన్ ఛైర్మన్ కుంభ రవిబాబు,సభ్యులు శంఖర్‌నాయక్ శ్రీశైలంకు వచా ్చరు.ఈ సం దర్భంగా వారికి అతిది గృహం వద్ద శ్రీశైలం దేవస్థానం ఈఓ ఎస్.లవన్న, ఆత్మకూరు ఆర్‌డిఓ ఎన్.దాసు,శ్రీశైలం మండలం తహశీల్దార్ రాజేంద్రసింగ్,ఐటిడిఏ ఏపిఓ మురళీధర్,చెంచులక్ష్మి సొసైటి వ్యవస్థాపకులు బలమూర్ పరమేశ్వర్ తదితరులు పూల బోకేలతో,శాలువాలతో సత్కరించి ఆహ్వానం పలికారు.తదుపరి ఛైర్మన్ సంతోష్‌నాయక్ మృతికి గల కారణాలపై శ్రీశైలందేవస్థానం ఈఓ ఎస్.లవన్న,శ్రీశైలం మండల తహ శీల్దార్ రాజేంద్రసింగ్,శ్రీశైలంప్రాజెక్టు అసుపత్రి వైద్యులు రజిని,సర్కిల్ ఇన్స్‌పెక్టర్ దివాకర్‌రెడ్డి,ఐటిడిఏ ఏపిఓ మురళీధర్‌తో సమావేశం నిర్వహించి వివరాలు అడిగితెలుసుకున్నారు.తదుపరి మృతుని తల్లి,తండ్రిని కలుసుకోని వారిని పరామర్శించి వివారాలు అడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఛైర్మన్ కుంభ రవిబాబు విలేఖర్లతో మాట్లడుతూ గిరిజనుడు హత్యకాబడి అరచాకాలు సృష్టి_స్తున్న కొందిమంది వ్యక్తులను కేసును నీరుకార్చే విధంగా పోలిసులు వ్యవహరించడం అనేది చాల దురదృష్టకరం అని అన్నారు.ఈ విషయంను రాష్ట్ర ఎస్.టి కమీషన్ చాల సీరియస్‌గా తీసు కోవడం జరుగుతుందని చెప్పారు.ఈ కేసు విషయంలో దర్యాప్తు అదికారిగా విచారణకు హాజరు కావలసిన డి.ఎస్.పి హాజరుకాకపోవడంపై పోలిస్‌శాఖ వారిపై ఛైర్మన్ మండిపడ్డారు.సంతోష్ నాయక్‌ని కోట్టి చంపేసి ఉరివేసినట్లు చాల సాక్ష్య ఆదారాలు కనిపిస్తున్నాయని తెలిపారు.పోలిస్‌శాఖవారు చేప్పే ఆదారాలు ఒక్కటి కూడా నిరిపించే విధంగా లేవన్నారు.మృతుడికి ఒంటి నిండ గాయాలున్నాయని,తలపై బలమైన గాయం అయిందని ఉరి వేసుకున్న వ్యక్తికి ఈ విధంగా గాయలు ఎందుకు అవుతాయని సిఐ దివాకర్‌రెడ్డిని ప్రశ్నించారు.ఒక గిరిజనుడు చనిపోయిన తరువాత ఆ తల్లి,త ండ్రులు పిర్యాదు చేస్తే ఎఫ్.ఐ.ఆర్‌లో ఎస్.సి,ఎస్.టి కేసు నమొదు చేయాలి వెంటనే అరెస్ట్ చేయాలి ఇవేమి జరగలేదు అన్నారు.కేసు నమొదు చేసి తరువాత విచారణ జరపాలి రిపోర్టు ఆదారంగా తరువాత జరిగే చర్యలను ఉపక్రమించాలని వ్యాక్యనించారు.ఈ విషయంపై జిల్లా ఎస్.పి తో కూడా మాట్లడటం జరిగిందని తెలిపారు.వారికి కూడా చెప్పాము విచారణలో ఎటువంటి తప్పిదం జరిగినా రాష్ట్ర ఎస్.టి కమీషన్ చూస్తు ఊరుకుండదని తెలిపారు.ఎందుకంటే గిరిజనులకు సంబందించి రాజ్యాంగ పరమైన హక్కులను కాపాడడమే కాకా గిరిజనుల జీవితాలను కాపాడడం ఈ కమీషన్ యొక్క ప్రదానమైన భాధ్యత అని వివరించారు.అదే విధంగా పోలిస్ ఆదికారులు ఎవరైతే ఈ కేసును తప్పుదోవపట్టించేందుకు ప్రయ త్నం చెస్తున్నారో వారిపై కూడా తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగు తుందని పేర్కన్నారు.డాక్టర్లు ఇచ్చిన నివేదిక చాల స్పష్టంగా ఉందని తెలి పారు. అయినసరే పోలీస్‌శాఖ వారు మాత్రం వితండవాధం చెస్తు ఉరి వేసుకోని సంతోష్‌నాయక్ చనిపోయాడని మాట్లడటం చాల బాధకరం అని అన్నారు.ఈ విషయంపై స్థానిక ఎస్.ఐ,సి.ఐ,డి.ఎస్.పికి మొత_ంకు కూడా కమీషన్ నోటిసులు జారీ చేయడం జరుగుతుందని అన్నారు.తప్పు చేసినటువంటి వారిని ఎవ్వరిని వదిలిపెట్టమని,సంతోష్‌నాయక్ మృతికి కారకులైన వారిని ఎవ్వరైతే ఉన్నారో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు వదిలిపెట్టమని,అలాగే ఈ కుటుంబానికి తగిన న్యాయం జరిగే వరకు తప్పకుండా చర్యలు తీసుకొవడం జరుగుతుందని చెప్పారు.అదే విధంగా ఈ కేసుపై ప్రత్యేకంగా విచారణ టీంను వేసి దర్యాప్తు చేయాలని జిల్లా ఎస్.పిని కొరడం జరిగిందని తెలిపారు.ఈక్రమంలోనే మృతుని కుటుంబానికి ఒకరికి ఉధ్యోగం ఇప్పించేందుకు ప్రయత్నం చేయడం జరుగు తుందని,తప్పకుండా ఉధ్యోగం ఇప్పిస్తామని,చట్టప్రకారం డాక్టర్స్ ఇచ్చిన నివేదిక తరువాత చట్ట ప్రకారం దోషులు తెలితే ఈ కుటుంబానికి ఎనిమి దిన్నర లక్షాల రూపాయాలు,వ్యవసాయ భూమి,ఇండ్లు,అన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు.ఇందుకు సంబందించి తల్లి, తండ్రులు,సాక్ష్యులుగా ఉన్నా గ్రామ పెద్ద మనుషులు వస్తే పూర్తి స్థాయిలో విచారణ జరుగుతుందన్నారు.

## ఎస్‌ఆర్‌ఎం స్పోర్ట్స్ ఫెస్ట్ క్రికెట్ విజేత ఆర్‌విఆర్



### 3రోజుల పోటీలకు హాజరైన 700మంది క్రీడాకారులు

**మంగళగిరి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో ఈనెల 15న ప్రారంభమైన జాతీయస్థాయి ఉద్గమ్ స్పోర్ట్స్ ఫెస్ట్ (క్రీడా సం బరాలు) ఘనంగాముగిశాయి.ఏపి తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 14యూని వర్సిటీలు,ఇంజనీరింగ్ కాలేజీల నుండి సుమారు 700మంది క్రీడాకారులు పోటీలకు హాజరయ్యారు.విజేతలకు ప్రశంసా పత్రాలతో పాటు షీల్డులను ప్రదానం చేశారు.యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ఆచార్య మనోజ్ కె అరోరా,ప్రొ వైస్‌చాన్సలర్ డి.నారాయణరావు,రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్, స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌లు విజేతలకు షీల్డులను ప్రధానం చేశారు.

**విజేతల వివరాలు:**

ఏపి ఎస్ఆర్ఎం నిర్వహించిన ఉద్గమ్ క్రీడా సంబరాల్లో ఎస్‌ఆర్‌ఎంతో పాటు కెఎల్‌యు,విజ్ఞాన్,పిబి సిద్దార్థ,వివిఐటి,విట్ ఏపి,ఆర్వీఆర్జేసి,గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలతో పాటు తెలంగాణకు చెందిన పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.పురుషుల క్రికెట్ పోటీల్లో ఆర్వీఆర్జేసి,ఏపి ఎస్‌ఆర్‌ఎంలు ప్రథమ,ద్వితీయ స్థానాలను కైవశం చేసుకున్నాయి.పురుషుల ఫుట్‌బాల్ పోటీల్లో కేఎల్‌యు,ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీల జట్లు విజేతలు కాగా,వాలీబాల్ పోటీల్లో ఎంఐసి ఇంజనీరింగ్ కాలేజీ,ఎస్‌ఆర్‌ఎంలు మొదటి రెండు స్థానాలను కైవశం చేసుకున్నాయి.అదేవిధంగా మహిళల వాలీబాల్ పోటీల్లో ఎస్‌ఆర్‌ఎం ఈసి విన్నర్స్ కాగా,ఎస్‌ఆర్‌ఎం జట్టు రన్నర్స్‌గా నిలిచింది.అథ్లెటిక్స్ పోటీల్లో ఏపి ఎస్‌ఆర్‌ఎం,కేఎల్‌యు లు అన్నింటా పోటీ పడ్డాయి.పురుషుల ఫుట్‌బాల పోటీల్లో కేఎల్‌యు విద్యార్థులు అద్భుతమైన క్రీడా ప్రతిభను చూపారు. విజేతలకు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో డిన్ డాక్టర్ విష్ణుఫథ్, కమ్యూనికేషన్స్ డైరెక్టర్ పంకజ్‌బల్వేరియా పాల్గొన్నారు.



అమలాపురంలో మంగళవారం సత్యాగ్రహదీక్షలో మాట్లాడుతున్న గిడుగు రుద్రరాజు

## దేశ సంపదను మోడీ ప్రభుత్వం అదానీకి దోచిపెడుతోంది

### సత్యాగ్రహ దీక్షలో గిడుగు విమర్శ


**అమలాపురం కలెక్టరేట్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** దేశ సంపదను అదానీ కంపెనీ లకు మోడీ ప్రభుత్వం దోచిపెడుతుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్య క్షులు గిడుగు రుద్రరాజు విమర్శించారు.డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు అధ్యక్షతన మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జై భారత్ సత్యాగ్రహ దీక్ష నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వంలో జరుగు తున్న అవినీతిపై కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ నిరంతరం పోరాడు తున్నారు కనుకనే ఆయనపై రాజకీయ కక్షతో పార్లమెంట్‌లో బహిష్కరణ వేటు వేశా రన్నారు. అదానీ కంపెనీలు అనేక రకాలుగా అక్రమాలకు పాల్పడా ్డయని ఆధారాలతో సహా హైడెన్ బర్గ్ సంస్థ బయట పెట్టిందని గుర్తు చేశారు. మోడీ అదానీ సంబంధాలు పైన, అదానీ కంపెనీల అక్రమాలపై జాయింట్ పార్లమెం టరీ కమిటీ చేత విచారణ చేయించాలని కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష రాజకీయ పక్షాలన్నీ డిమాండ్ చేస్తున్నాయని రుద్రరాజు తెలిపారు. అవినీతి ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తున్న రాహుల్‌గాంధీ వెంట దేశ ప్రజలు అండగా నిలవాలని గిడుగు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ వర్కింగ్ అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, జంగా గౌతమ్, ఏపీసీసీ కోఆర్డినేటర్ కమిటీ నాయకులు కేబిఆర్ నాయుడు, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, ఏఐసీసీ సభ్యులు చీకట్ల అబ్బాయి, యార్లగడ్డ రాజేంద్ర, పీసీసీ అధికార ప్రతినిధి ముషిని రామకృష్ణ, పీసీసీ సభ్యులు అయితబత్తుల సుభాషిణి,ములపర్తి మోహన్‌రావు, మాచవ రాపు శివన్నారాయణ, గోపాలకృష్ణ రాజు, ఇసుకపట్ల సతీష్, దొనిపాటి విజ యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ- విశాఖ నడుమ నిలిచిపోయిన రైళ్ల రాకపోకలు

**విజయవాడ,ఏప్రిల్18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ-విశాఖ నగరాల నడు మ రైళ్ల రాకపోకలు మంగళవారం దాదాపు ఐదుగంటల పాటు నిలిచిపో యాయి.నిడదవోలు రైల్వే జంక్షన్ సమీపంలో ఎల్‌సి383 వద్ద పవర్ బ్రేక్ కావ డంతో రైళ్లరాకపోకలు నిలిచిపోవడానికి కారణంగా మారింది. రైల్వే ట్రాక్‌పై నుంచి 11 కెవి విద్యుత్తు లైన్ తెగి రైల్వే ఓహెచ్‌ఈప పడడంతో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది.దీంతో సమీపంలో నిలిచిన గూడ్స్‌రైలు.రాజమండ్రి వైపు వచ్చే రైళ్ళను ఎక్కడిక్కడ రైల్వే అధికారులు నిలిపివేసారు.సమాచారం అందుకున్న టీఆర్‌డీ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్తు లైన్ మరమ్మత్తులు చేపట్టారు.మంగళవారం మధ్యాహ్నం 12.10 గంటల నుంచి రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. పునురద్ధరణకు తొలుత మూడుగంటలు పడుతుందని రైల్వే అధికారులు ప్రకటించారు.అయితే ఇందుకు ఐదుగంటల వరకు సమయం తీసుకున్నట్లు ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేసారు.ప్రకటించిన సమయానికి కొన్ని గంటలు ఆలస్యంగా రాజమండ్రి నుంచి విజయవాడ వైపువెళ్ళే రైళ్లరాకపోకలు రైల్వే అధికారులు ప్రకటించారు.

## కరుణాకర్‌రెడ్డి హత్య కేసు.. ఐదుగురు నిందితుల అరెస్టు

**కొత్తూర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ఎట్టకేలకు డాక్యుమెంట్ రైటర్ కరుణాకర్‌రెడ్డి హత్యకు కారణమైన నిందితులను పోలీసులు మంగళ వారం అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి మంగళవారం డిసిపి కార్యాలయంలో వివరాలు వెల్లడిం చారు. కరుణాకర్‌రెడ్డి హత్యకు కారణం ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి అని, మృతుడు కరణాకర్‌రెడ్డికి జీవనోపాధికి అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ తహసీల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ రిజిస్ట్రేషన్ డాక్యుమెంటరీ షాపును పెట్టించి సహాయం చేశాడు. దాంతో మృతుడు ఆర్థికంగా ఎదిగాడు. 6 నెలల క్రితం కరుణాకర్‌రెడ్డి తన సొంత బావకు వ్యాపారంలో భాగస్వామి ఇవ్వాలని కోరాడు. కానీ అతని ప్రతిపాదన తిరస్కరించాడు. అప్పటినుండి ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి మృతి చెందిన కరుణాకర్‌రెడ్డి మధ్య విభేదాలు తలెత్తాయి. దీంతోపాటు కరణాకర్‌రెడ్డి ఎంపీపీ ప్రత్యర్థులతో చేతులు కలిపి అనేక సమస్యలలో గ్రామంలోని ప్రత్యర్థులకు మద్దతు ఇస్తున్నాడు. ఇటీవల ఒక భూసమస్యలో మృతుడు కరుణాకర్‌రెడ్డి ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి ప్రత్యర్థితో కలిసి మధుసూదన్‌రెడ్డి భూమిలో పినిషింగ్ కడ్డీలను ధ్వంసం చేశాడు. దీని కారణంగా మధుసూదన్‌రెడ్డి కరణాకర్‌రెడ్డిపై పగ పెంచుకున్నాడు. కరణాకర్‌రెడ్డిని ఎలాగైనా చంపాలని పక్క ప్లాన్‌తో ఈనెల 16న సాయంత్రం మామిడిపల్లి వద్ద రాంచంద్రారెడ్డిని దింపేందుకు శ్రీధర్‌రెడ్డి తన మామ రాంచంద్రారెడ్డి మృతునితో కలిసి మామిడిపల్లికి ఐ10కారులో వెళ్లి రిటర్న్ అవుతుండగా చేగూర్ రోడ్డు తీగపూర్ వద్ద నిందితులు మధుసూదన్‌రెడ్డి, విష్ణు వర్ధన్‌రెడ్డి, ఆరిఫ్, అరుణ్‌కుమార్ స్కార్పియో కారులో వెళ్లి కారుకు అడ్డంగా పెట్టి కారు అద్దాలను ధ్వంసం చేసి కరుణాకర్‌రెడ్డిని కిడ్నాప్ చేసి మొయినాబాద్ బహిరంగ ప్రదేశంలో కర్రలతో విచక్షరహితంగా కొట్టడంతో గాయాలపాలై మృతి చెందాడు. తర్వాత స్పృహలో లేని కరుణాకర్‌రెడ్డిని గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆసుపత్రికి పంపి ప్రమాదానికి గురయ్యాడని చెప్పి ఆసుపత్రిలో చేర్పించి నిందితులు అక్కడి నుండి వెళ్లిపోయారు. వైద్యులు పరీక్షలు చేసి మృతి చెందాడని నిర్ధారించారు. మృతునికి సంబంధించిన వారు ఎవరు లేకపోవడంతో వెంటనే పోలీస్ వారికి సమా చారం అందించారు. దీంతో కొత్తూర్ ఇన్స్పెక్టర్ బాల్‌రాజ్ అక్కడకు చేరు కుని మృతుని పరిశీలించి ఇతను కరణాకర్‌రెడ్డి అని నిర్ధారించారు. నిందితులలో ఏ1గా పిన్నింటి మధుసూదన్‌రెడ్డి, ఏ2గా పిన్నింటి విక్రమ్‌రెడ్డి, ఏ3గా పిన్నింటి విష్ణువర్ధన్‌రెడ్డి, ఏ4గా మహ్మద్ ఆరిఫ్‌పాషా, ఏ5గా చిట్టెడి అరుణ్‌కుమార్‌రెడ్డి వీరందరూ కూడా మల్లాపూర్ గ్రామానికి చెందిన వారే అని పోలీసులు వెల్లడించారు.



వివరాలు వెల్లడిస్తున్న డిసిసి నారాయణరెడ్డి

## రూ.35 కోట్లతో లంబసింగి గిరిజన ఫ్రీడం ఫైటర్స్ మ్యూజియం

### ప్రభుత్వ ప్రధాన కారదర్శి డా.కెఎస్.జవహర్‌రెడ్డి

**సచివాలయం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా లంబసింగిలో సుమారు రూ.35 కోట్ల అంచనాలతో నిర్మిస్తున్న గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం నిర్మాణాన్ని డిశంబరు నెలఖరులోగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార దర్శి డా.కెఎస్.జవహర్‌రెడ్డి తెలిపారు. దేశ వ్యాప్తంగా గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియంల నిర్మాణాల ప్రగతిపై మంగళవారం ఢిల్లీ నుండి ప్రధానమం త్రి సలహాదారు అమిత్‌ఖేర్ వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార దర్శులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సిఎస్ జవహర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మాచింగ్ గ్రాంటు రూ.15 కోట్లు సిఎస్‌ఎస్ స్కీమ్ గ్రాంటుతో పాటు రాష్ట్ర గిరిజన సంక్షేమ బిల్డింగ్ నిధులు కలిపి సుమారు రూ.35 కోట్లల అంచనాలతో లంబసింగిలో చేపట్టిన ఫ్రీడం ఫైటర్స్ మ్యూజియం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. డిశంబరు నెలాఖరు నాటికి పనులను పూర్తి చేసేందుకు అవస రమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఇంటర్నల్ రోడ్లు, నీటి సరఫరా పనులు ప్రగతిలో ఉన్నాయని సిఎస్ వివరించారు. ఈ ఫ్రీడం ఫైటర్స్ మ్యూజియం ఏర్పాటు పనులు నాలుగు కాంపొనెంట్లలో జరుగుతున్నాయ న్నారు. ట్రైబల్ హాట్‌తో కూడిన రెస్టారెంట్, ఎంట్రెన్స్ ప్లాజా, యాంపీ థియే టర్, మ్యూజియం, హార్డ్ స్కేపింగ్, ల్యాండ్ స్కేపింగ్ గోడ వంటి పనులు వేగంగా జరుగుతున్నట్లు ప్రభుత్వ ప్రధాన కారదర్శి డా.కె.ఎస్.జవహర్‌రెడ్డి, ప్రధానమంత్రి సలహాదారు అమిత్‌ఖేర్‌కు వివరించారు.

వార్త, మహబూబ్‌నగర్, బుధవారం 19 ఏప్రిల్ 2023

వార్త


పదిమందికి మన గురించి మనమే చెప్పుకోవలసిన స్థితిలో ఉన్నామంటే మనం సాధించింది ఏమీ లేదన్నమాట.

-గ్రెగరీలెక్

# పటిష్టమైన చట్టమే పరిష్కారం!


ఒ డ్లిఒడ్లి వారుపోతారు వండుకతిని మనం పోదాం అన్నట్లుగా ఉంది దేశంలో నకిలీ, నాసిరకం విత్తనాల పరిస్థితి. నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసి రైతులను మోసం చేసే వారిని ఏ పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని, పిడిచట్టాలను ఉపయోగించి కటకటలవెనక్కి పంపేందుకు కూడా వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీచేస్తున్నా నకిలీ విత్తనాల వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితిలో లేరు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఇప్పటికే కొందరు నకిలీ విత్తన వ్యాపారులు పెద్దఎత్తున సమాయత్తం అవుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. కొందరు ఉత్తరభారతం నుంచి నకిలీ విత్తనాలను తెలుగు రాష్ట్రాలకు చేరవేసినట్లు చెప్తున్నారు. అందులో ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ప్రధానంగా తెలంగాణలో సాగు ఊహించని రీతిలో పెరిగింది. పత్తి,మిర్చి, మొక్కజొన్న లాంటిపంటల సాగును పాలకులు ప్రోత్సహిస్తున్నారు. ముఖ్యంగా పత్తికి అంతర్జాతీయ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకొని మంచి ధర వస్తుందనే అంచనాలతో రాబోయే వర్షాకాలంలో భారీఎత్తున పత్తి సాగుకు రైతులు సమాయత్తం అవుతున్నారు. అయితే అందుకు అనుగుణంగా విత్తనాలు సరఫరా చేయడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. దీంతో ప్రైవేట్ వ్యాపారులు కొందరు నకిలీ, నాసిరకం విత్తనాలను ఖరీఫ్ సీజన్‌కు ఎంతో ముందుగానే రైతులకు చేరవేస్తున్నారు. మరొకపక్క నకిలీ వ్యాపారులపై దాడులు చేసి గత రెండు, మూడేళ్లుగా వేలాది క్వింటాళ్ల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకొని నిందితులపై కేసులు పెడుతున్నారు. అయితే పంపిణీ అవుతున్న నకిలీ విత్తనాల్లో పట్టుబడుతున్నది పదిశాతం కూడా ఉండకపోవచ్చునని వ్యవసాయరంగ నిపుణులే అభిప్రాయపడుతున్నారు. ప్రధానంగా కూరగాయలకు సంబంధించి నకిలీ విత్తనాలకు అదుపే లేకుండాపోతున్నది. రసీదులు, బిల్లులు ఎలాంటి ఆధారాలు లేకుండా వందలాది క్వింటాళ్ల కూరగాయల విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి వివిధ మార్గాల ద్వారా తెలుగు రాష్ట్రాలకు తెప్పించి ఇష్టానుసారంగా అమ్ముకుంటున్నారు. వీటికి రైతులు అడిగినా ఎలాంటి రసీదులు కానీ, మరే ఇతర ఆధారాలు కానీ లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడో మారుమూలల్లో ఈ వ్యాపారం జరగడం లేదు. హైదరాబాద్‌తోసహా పరిసర ప్రాంతాల్లోనూ, కరీంనగర్, ఖమ్మం, అదిలాబాద్, వరంగల్ అటు ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు, ప్రకాశం, కృష్ణా, ఒక్కటేమిటి అన్ని ప్రాంతాల్లోనూ జీరో వ్యాపారం ఒకపక్క, మరొకపక్క నకిలీ, నాసిరకం విత్తనాలఅమ్మకాలు యేడాది యేడాదికి పెరిగిపోతున్నాయి. ఇంకొకపక్క విత్తనాల కొరత లేకుండా చూస్తామని ఎప్పటికప్పుడు అధికారగణం చెప్తూనే ఉన్నది. కానీ అవి మాటలవరకే పరిమితమవుతున్నాయి. పోలీసులన్నా, చట్టాలన్నా వ్యవసాయాధికారులన్నా ఈవ్యాపారుల్లో భయభక్తులు లేకుండాపోయాయి. విత్తన చట్టం రైతులకంటే ఇలాంటి వ్యాపారులకే ఉపయోగకరంగా ఉండడం వల్లనేమళ్లీ ఈ పరిస్థితి దాపురిస్తున్నది. కొత్త పటిష్టమైన చట్టం కావాలని రైతులు ఏనాటి నుంచో కోరుతున్నా కార్యరూపం దాల్చడంలేదు. ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనలు కఠినంగా లేకపోవడంతో కొన్ని కంపెనీలు అధికారులను ప్రభావితం చేస్తూ కొద్దిపాటి జరిమానాలతో తప్పించుకుంటున్నాయి. పెద్దసంఖ్యలో రైతులు నష్టపోయినప్పుడు లైసెన్సు రద్దు చేస్తే మారు పేర్లతో అవే విత్తనాలు తయారుచేస్తూ రైతులను బురిడీకొట్టిస్తున్నారు. ఐరోపా దేశాల్లో విత్తనకంపెనీలు తాము తయారుచేసే విత్తనాలకు ప్రభుత్వ ఏజెన్సీ నుంచి ధృవీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలి. కానీ భారత్‌లో పరి స్థితి అందుకు భిన్నంగా ఉంది. ఆకంపెనీలు తయారు చేసే విత్తనాలు నాణ్యమైనవేనని కంపెనీలే సొంతంగా తమకు తామే ధృవీకరించుకొని 'ట్రూత్‌ఫుల్ లేబుల్'అతికించి విక్రయించే అవకాశాన్ని చట్టమే కల్పిస్తున్నది. ఇలా ట్రూత్‌ఫుల్ లేబుల్ అతికించి అమ్ముతున్నవాటిలో నాసిరకం విత్తనాలు ఉండటంతోరైతులు భారీగా నష్టపోతున్నారు. అంతెందుకు అంతర్జాతీయ మార్కెట్లో విత్తననాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. అందుకే మన విత్తనాలు అక్కడ ఆమోదం పొందలేకపోతున్నాయి. భారత దేశంలో దాదాపు నాలుగుకోట్ల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలు ఉత్పత్తి చేస్తున్నట్లు చెప్పుకుంటున్నా అందులో నాలుగోవంతు విత్తనాలు కూడా అంతర్జాతీయ మార్కెట్లో అమ్మలేకపోతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. అసలు విత్తనాలు ఎలా తయారుచేస్తున్నారు? వారికి ఉన్నవనరులు ఏమిటి? సిబ్బంది ఎంత? తదితర వివరాలు ఏవీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడానికి ఎన్నో కారణాలున్నాయి. తనిఖీలు కూడా అంతంతమాత్రంగానే ఉన్నాయి. విదేశాల్లో విత్తనాల మోసాలను పకడ్బందీగా పట్టుకోవడమేకాక రైతులను మోసగిస్తే తీవ్రమైన శిక్షలు అమలు చేస్తున్నారు. పెట్టుబడంతాపెట్టి తీరా పంటచేతికి వచ్చే సమయంలో నాసిరకం అని తేలి దిగుబడులు గణనీయంగా తగ్గిపోతే రైతు కుప్పకూలిపోతున్నాడు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో అధికశాతంఇలా మోసపోయినవారే. నిజమైన భారతదేశం గ్రామాల్లోనే ఉందని, గ్రామస్వరాజ్యం సాధించిన నాడే నిజమైన స్వాతంత్ర్య ఫలాలు అందినట్లని మహాత్ముడు చేసిన ప్రవచనం ఈనాటికీ ప్రామాణికమైనదే. మనదేశానికి సేద్యమే జీవనాధారమన్న వాస్తవాన్ని గ్రహించాలి. అన్నిటి కంటే ముఖ్యంగా రైతులను దగాచేస్తున్న నకిలీవ్యాపారులపై ఉక్కుపాదంమోపడం మాటల్లోకాకుండా చేతల్లో చూపాలి. పటిష్టమైన కొత్త చట్టమే సమస్యకు పరిష్కారం.

నీ ప్రతి మాటను, ప్రతి చర్యను అభినందించే వారు విశ్వసనీయులని భావించకు, నీ లోపాలను అభిమానంతో తెలియచెప్పే వారే నీ అభిమానులని తెలుసుకో.



సోక్రటీస్

దేశం అభివృద్ధి చెందడం అంటే అద్దాల మేడలు, రంగులగోడలు నిర్మించడం కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి.



గాంధీజీ

## ప్రజావాక్కు

### పులివెందులకే తలవంపులు!

వివేకానందరెడ్డి హత్యకేసులో తగిన ఆధారాలతో సిబిఐ నిందితుణ్ణిఅరెస్ట్‌చేస్తే కొంతమంది వైకాపా మద్దతుదారులు అందుకు నిరసన వ్యక్తంచేయడం, సిబిఐని అడ్డుకోవడం హాస్యాస్పదంగా ఉంది. అసలు సిబిఐ విచారణ కోరింది వైకాపా నేత జగన్మోహన్‌రెడ్డి. అలాగే వివేకానందరెడ్డి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డిగారి సొంత సోదరుడు. వైకాపా నేత కూడా. మరి ఆయన హత్యకు గురైనప్పుడు వీరంతా ఎందుకు స్పందించలేదు. ఒక ఆడ కూతురు తండ్రి హత్యకు గురైతే హంతకులను పట్టుకుని శిక్షించమని ఒంటరి పోరాటం చేస్తుంటే వీరికి కనీస ఇంగితజ్ఞానం లేదనుకోవాలా? వీరి తండ్రులు, బాబాయిలు హత్యకు గురైతేకూడా నిందితుల్ని శిక్షించవద్దని రోడ్డెక్కుతారా? నిందితులుఖరీదైన న్యాయవాదులను నియమించుకుని న్యాయస్థానముందు తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవచ్చు. మధ్యలో మీ పైత్యపు చేష్టలు ఎందుకు? ఎవరు ప్రేరేపిస్తున్నారు?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పెండింగ్ దరఖాస్తులు

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిపోలీసు స్టేషన్‌లలో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి దరఖాస్తుదారులకు తగిన న్యాయం చేయాలి. దరఖాస్తు ఇచ్చిన రోజునే కంప్యూటర్‌లో దరఖాస్తు నమోదు చేయాలి. బాధితులను స్టేషన్‌కు పిలిపించాలి. రోజులు, వారాలు, నెలలు గడిచినా కనీసం పట్టించుకోవడం లేదు. సమయపాలనలేదు. ఫ్రెండ్లీ పోలీసువ్యవస్థ నిర్లక్ష్యంగా ఉంటుంది. దరఖాస్తులను తగినసమయంలో పరిష్కరించాలి. ఆలస్యం, నిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నారు. బాధితులకు న్యాయం చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### రాళ్ల సీమగా మారుతున్న రాయలసీమ

రాయలసీమ రాళ్ల సీమగా మారిందని, గుక్కెడు నీటి కోసం తపిస్తుంటారని, ఉపాధిలేక గ్రామాలకు గ్రామాలు వలసపోతున్నాయని గత ఇరవైసంవత్సరాలుగా కథనాలు వస్తున్నా దిద్దుబాటు చర్యలుచేపట్టకపోవడం విషాదం. తత్ఫలితంగా రాయలసీమలో అభివృద్ధి అనేది నేతి బీరకాయ చందంగా మారింది. గత వర్షాకాలంలో కృష్ణానది వరద నీటితోపాటు పెన్నా వరద నీరు కూడా (మూడేళ్ల కాలంలో 965 టియంసిలు) సముద్రం పాలు అవుతోందన్న సత్యంకలిచివేస్తోంది. వాతావరణ పరిస్థితులు అంతగా అనుకూలించని నేటికాలంలో వర్షపు నీటిని వృధా కానివ్వకుండా ఒడిసిపట్టుకొని డ్యాముల ద్వారా నిల్వ చేసుకోవడమే అత్యున్నత విధానమని మన శాస్త్రవేత్తలు పదేపదే చెబుతున్నా ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరితో ప్రవర్తించడమే విషాదం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అపర కీచకుల భరతం పట్టాలి!

ఇటీవల కాలంలో మన తెలుగురాష్ట్రాల్లో కొన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులే విద్యార్థినులను లైంగికంగా వేధిస్తున్నారు అనే వార్తలను వింటున్నాం, చూస్తున్నాం. పవిత్రమైన ఉపాధ్యాయవృత్తి చేపట్టి ఇటువంటి పనులు చేసే ఉపాధ్యాయులకు తగిన దండన అవసరం. ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులకు తండ్రి వంటివారు. చదువులు చెప్పి విద్యార్థులను మంచిపౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే. ఇంట్లో తల్లి, తండ్రి పాఠశాలలో ఉపాధ్యాయుడు దేవుళ్లతో సమానం. మరి కంచె చేను మేస్తే ఎలా? ఇటువంటి ఉపాధ్యాయులు చదువు చెప్పడానికి అనర్హులు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ విషయాన్ని గమనించి అపర కీచకుల భరతం పట్టాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### పోలీసుల పహారా ఏది?

రాష్ట్రంలో రోజురోజుకు దొంగతనాలు, దోపిడీలు, పెరిగిపోతున్నాయి. సిబ్బంది తక్కువగా ఉండటంతో పోలీసులకు నేరాలను అదుపు చేయడం, నేరస్తులను పట్టుకోవడం క్లిష్టతరంగా మారింది. ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి రాష్ట్రమంతా సీసీ కెమెరాలు పనిచేసేలా చూడమని ఆదేశాలు జారీ చేసినా అవి అమలుకు నోచుకోలేదు. కొత్తగా సిబ్బందిని తీసుకోవడానికి జాప్యం జరగడంపాలన వైఫల్యాలు అనిచెప్పకతప్పదు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణతకు పాలకులు బాధ్యత వహించాలి.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

### మాతృభాషను బతికించండి

మాతృభాషను విద్యార్థులకు దూరంచేస్తే ఆ జాతికి సంబంధించిన సంస్కృతీ సాంప్రదాయాలు సైతం వారికి చేరవని పాలకులు గ్రహించాలి. పలురాష్ట్రాల్లో ప్రాథమికస్థాయిలో మాతృభాషకే పట్టం కడుతున్నారు. ఆంగ్లభాష అవసరమే అయినా మాతృభాషనువిస్మరించరాదు. మన మాతృభాషఅయిన తెలుగు భాషకు పూర్వపు వైభవం రావాలంటే తెలుగు ప్రభుత్వాలు ముందుకు రావాలి. ఒకప్పుడు వెలుగు జిలుగులు విరజిమ్మిన తెలుగుభాషకు పరభాషా వ్యామోహమనే గ్రహణం పట్టి మబ్బులు కమ్మేస్తున్నాయి. దాంతో మన సంస్కృతీ సాంప్రదాయాలు మరుగునపడుతున్నాయి. మాతృభాషను ప్రోత్సహించే తెలుగు పత్రికలు కనుమరుగవుతున్నాయి. కొందరు తమ పిల్లలకు బాల్యం నుండే మాతృభాషను దూరం చేస్తున్నారు. ఇప్పటికైనా తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులుమాతృభాషలో చదివిన వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తే, విద్యార్థులకు మాతృభాష పట్ల మక్కువ ఏర్పడుతుంది. మాతృభాషను బతికించినవారవుతారు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

# దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్ సబబేనా?

హైదరాబాద్‌ను రెండో రాజధాని చేయడం వల్ల హస్తినపై కొంత ఒత్తిడి తగ్గుతుంది. మహానగరంపై భారం తగ్గి కొంతకోలుకుని ఊపిరితీసుకునే అవకాశం ఉంటుంది. హైదరాబాద్ ఇప్పటికే మహానగరంగా విస్తరించింది. విశ్వనగరంగా పేరు సంపాదించుకుంటోంది. దేశానికి రెండో రాజధాని అయితే ఇక ఆ పరుగును ఊహించడం కూడా కష్టమే. అందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఢిల్లీ ఇంకా విస్తరణకు కూడా అవకాశం లేదు. కానీ భాగ్యనగరం గ్రేటర్ పరిధితోపాటు ఇంకా చుట్టుపక్కల జిల్లాలకు కూడా విస్తరించేందుకు అపారమైన అవకాశాలున్నాయి.

**ముద్దం నరసింహస్వామి**

హైదరాబాద్ విశ్వనగరం దిశగా పరుగులు పెడుతోంది. మహానగరం దినదినాభివృద్ధి చెందుతూ మరింత విస్తరిస్తోంది. ఆకాశాన్నంటేలా ఎత్తైన భవనాలతో వెలుగు జిలుగులు వెదజల్లుతోంది. హైటెక్‌సిటీ అంతర్జాతీయ ఖ్యాతి గడిస్తోంది. ప్రపంచంలోని ప్రఖ్యాత సంస్థలు ఇక్కడ కార్యాలయాలు నెలకొల్పుతున్నాయి. సైబర్‌సిటీలో భాగస్వామ్యం అవుతున్నాయి. ఎకరా ధర ఏకంగా వంద కోట్లు పలుకుతోంది. ఒక్కో లగ్జరీ ప్లాట్ రూ.20 కోట్లకుపైనేఉంది. అటు రాష్ట్ర రాజధానిగా, తెలంగాణకు గుండెకాయగా మారింది మహానగరం. తెలంగాణ జనాభాలో దాదాపు పావువంతు ఇక్కడే నివాసం ఉంటున్నారు. కోటికిపైగా జనాభాతో నగరం కిటకిటలాడుతోంది. అంతర్జాతీయ విమానాశ్రయం, మెట్రో రైల్ తదితర సౌకర్యాలతో దేశంలోని మిగతా మెట్రో నగరాలతో భాగ్యనగరం పోటీపడుతోంది. దేశరాజధాని ఢిల్లీకి దీటుగా హైదరాబాద్ దూసుకెళ్తోంది. భవిష్యత్‌లో అన్ని నగరాల కంటే ముందు వరుసలో నిలుస్తుందనే అంచనాలు ఉన్నాయి. ఈక్రమంలో హైదరాబాద్ రెండో రాజధాని అంశం మరోసారి తెరపైకి వచ్చింది. దేశ సరిహద్దుల్లో తరచుగా ఏర్పడుతున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయాలన్న అంశంపై యావద్దేశం దృష్టి సారించింది. భారత రాజ్యాంగ నిర్మాత, తన తాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధానిగా చూడాలని అనుకున్నారని, 60ఏళ్లయినా ఈ ప్రతిపాదన అమలులోకి రాలేదని అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ హైదరాబాద్‌లో ఇటీవల అంబేద్కర్ జయంతి రోజున చేసిన ప్రకటన మరోసారి చర్చకు దారి తీసింది. ఈ ప్రతిపాదన మరోమారు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ అంశాన్ని ఎవరో సాధారణ వ్యక్తి ప్రతిపాదిస్తే పెద్దగా పట్టించుకునే పరిస్థితి ఉండదు. కానీ అంబేద్కర్ మనవడే చెప్పడంతో అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఆనాడు అంబేద్కర్ హైదరాబాద్‌ను పలుమార్లు సందర్శించిన సందర్భంగా ఇక్కడి వాతావరణం ఆయన్ను కట్టిపడేసిందని, దేశంలోని అన్ని ప్రాంతాలకు కేంద్ర స్థానంలో ఉండడంతో రెండో రాజధానిగా చేయాలని తన పుస్తకంలో కూడా రాశారని ప్రకాశ్ అంబేద్కర్ వేలాదిమంది ప్రజల హర్షధ్వానాల మధ్యప్రకటించారు. హైదరాబాద్ రెండో రాజధానిగా మారాలని కోరుకుంటున్నానని కూడా ఆయన అన్నారు. హైదరాబాద్ లేదా సికింద్రబాద్‌ను రెండో రాజధానిగా మార్చాలనే ప్రతిపాదన దేశానికే స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో కూడా వచ్చింది. తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్‌నెహ్రూ వద్ద ఈ విషయం చర్చకువచ్చింది. రెండో రాజధానిగా మార్చేందుకు ఇక్కడ అనువైన పరిస్థితులున్నాయని, ఢిల్లీతో పోలిస్తే భద్రతాపరంగా దేశానికే రక్షణ కవచంగా హైదరాబాద్ ఉంటుందని ఆనాడే గుర్తించారు. దేశ రాజధాని ఢిల్లీ మహానగరం పాకిస్థాన్ సరిహద్దుకు కేవలం 300కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అదే విధంగా చైనా సరిహద్దుకు కేవలం 500 కిలోమీటర్ల దూరంలోనే ఉండడంతో రాజధానితోపాటు రెండో రాజధానికూడా ఉంటే బాగుంటుందనేది జవహర్‌లాల్ నెహ్రూ ఆనాడే అనుకున్నారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం కాకపోవడంతో నాటి ప్రధాని నెహ్రూ ఆదేశాల మేరకు అప్పటి హోంశాఖ మంత్రి సర్దార్ పటేల్



నిజాంపాలకులపై సైనిక చర్యకు దిగడంతో హైదరాబాద్ సంస్థానం దేశంలో విలీనమైన సంగతి ఒక చరిత్ర. సైనిక చర్య అనంతరం దేశానికి రెండోరాజధాని అవసరాన్ని నాటి కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. అంతటితో ఆగకుండా ఆనాటి కేంద్రమైన్స్, పవర్ అండ్ వర్క్స్ శాఖమంత్రి వివిన్ గాడ్గిల్‌ను మహారాష్ట్రలోని నాసిక్, హైదరాబాద్ స్టేట్‌లోని సికింద్రాబాద్‌ను సందర్శించాలని పంపించింది. నాసిక్ కంటే కూడా సికింద్రాబాద్ అయితేనే అనువైన ప్రదేశమని గాడ్గిల్ కేంద్రానికి నివేదిక సమర్పించినట్లు ఆధారాలున్నాయి. ఆ తర్వాత పట్టించుకునే వారు లేనందున ఈ అంశం మూలకుపడింది. ఆ తర్వాత 1950లో అంబేద్కర్ రెండో రాజధాని అంశాన్ని మరోమారు తెరపైకి తెచ్చారు. అందుకు హైదరాబాద్ అయితేనే బాగుంటుందని కూడా సూచించారు. అంతేగాక అదే సంవత్సరం తాను రాసిన థాట్స్ ఆఫ్ లింగ్విస్టిక్ స్టేట్స్ అనే పుస్తకంలో కూడా హైదరాబాద్ నగరాన్ని రెండో రాజధానిగా చేస్తే ఉమ్మడి ప్రయోజనాలు ఉంటాయని అంబేద్కర్ ప్రస్తావించారు. ముఖ్యంగా పాకిస్థాన్, చైనా సరిహద్దులకు హైదరాబాద్ దూరంగా ఉంది. దీనివల్ల భద్రతాపరంగా అనువైన ప్రాంతం. రాజధానిగా అభేద్యమైన కోటగా ఉంటుంది. ఇక్కడి వాతావరణం అన్ని సీజన్‌లలో సౌకర్యంగా ఉంటుంది. అంతేగాక భిన్నసంస్కృతులకు నిలయమని, తెలుగు, ఉర్దూ, హిందీ భాషలు మాట్లాడేవారు ఉన్నందున హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయాలని ఆయన ప్రతిపాదించారు. అంబేద్కర్ ఈ ప్రస్తావన చేసిన చాలాకాలం తర్వాత 2013లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవిభజన సమయంలో కూడా హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేస్తూ కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలని ఆంధ్ర ప్రాంతంనుంచి డిమాండ్లు వచ్చాయి. కేంద్రపాలితప్రాంతంగా ప్రకటిస్తే సహించే ప్రసక్తిలేదని తెలంగాణ ప్రాంత ప్రజలు వ్యతిరేకించారు. రెండుప్రాంతాలు భిన్నస్వరాలు వినిపించడంతోకేంద్రంలో ఉన్న నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని పక్కనబెట్టింది. మళ్లీ శుక్రవారం ప్రకాశ్‌అంబేద్కర్ హైదరాబాద్ రెండో రాజధానిఅంశాన్ని ప్రతిపాదించ డంతో మరోమారు చర్చకు వచ్చింది. హైదరాబాద్‌ను దేశానికిరెండో రాజధానిగా ఏర్పాటుచేయడంపై భిన్నభిప్రాయాలున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలోనే ఇలాంటి ప్రతిపాదన తెరపైకి వచ్చింది. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేస్తారని ఊహాగానాలు వచ్చాయి. అలాగే దేశానికిరెండోరాజధానిగా పాలన సాగి స్తారనే ప్రచారం జరిగింది. ఆ తర్వాత కూడా అనేక సార్లు బిజెపి నేతల నోట రెండోరాజధాని అనేమాట వినిపించింది. అధికారి కంగా మాత్రం ఇప్పటివరకు కేంద్రప్రభుత్వం అలాంటి ప్రస్తావన తీసుకురాలేదు. గతంలో మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు వంటి నేతలు రెండోరాజధాని అంటూవ్యాఖ్యలు చేశారు. దానిపై తీవ్ర చర్చజరిగింది. దేశ రాజధాని ఢిల్లీ ఇప్పటికే కాలుష్యంతో నిండిపోయింది. అత్యంత కాలుష్యమైన నగరాల జాబితాలోనూ చేరిపోయింది. ఓవైపు వాహన కాలుష్యం, మరోవైపు పొగ మంచుతో చలికాలంలో జనం ఊపిరికూడా పీల్చుకోలేకపోతున్నారు. విపరీతమైన రద్దీ కారణంగా ట్రాఫిక్‌జామ్‌లు ఏర్పడుతున్నాయి. సమీప ప్రాంతాల్లోని పంజాబ్, హర్యానా రైతులు పంట పొలాల్లోని వ్యర్థాలను కాల్చడం వల్ల కాలుష్యం మరింత పెరిగిపోతోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎన్నిచర్యలు తీసుకున్నా ఫలితం కనిపించడం లేదు. హైదరాబాద్‌ను రెండో రాజధాని చేయడం వల్ల హస్తినపై కొంత ఒత్తిడి తగ్గుతుంది. మహానగరంపై భారం తగ్గి కొంత కోలుకుని ఊపిరితీసుకునే అవకాశం ఉంటుంది. హైదరాబాద్ ఇప్పటికే మహానగరంగా విస్తరించింది. విశ్వనగరంగా పేరు సంపాదించుకుంటోంది. దేశానికి రెండో రాజధాని అయితే ఇక ఆ పరుగును ఊహించడం కూడా కష్టమే. అందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఢిల్లీ ఇంకా విస్తరణకు కూడా అవకాశం లేదు. కానీ భాగ్యనగరం గ్రేటర్ పరిధితోపాటు ఇంకా చుట్టుపక్కల జిల్లాలకు కూడా విస్తరించేందుకు అపారమైన అవకాశాలున్నాయి. రక్షణపరంగా ఇప్పటికే కంటోన్మెంట్‌తో పాటు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు ఇక్కడ కొలువైఉన్నాయి. యూటీ కాకుండా యధావిధిగా రెండోరాజధాని ఏర్పాటుచేస్తే పెద్దగా వ్యతిరేకత వ్యక్తంకాకపోవచ్చు. దక్షిణాది రాష్ట్రాలకు రాజధాని సేవలు చేరువవుతాయి. ●

# జాతీయ గుర్తింపును కోల్పోతున్న పార్టీలు

**డాక్టర్ తిరునాహరి శేషు**

బహుళ పార్టీ వ్యవస్థగా ఉన్న భారతదేశం లాంటి ప్రజాస్వామిక దేశాలలో ప్రజాస్వామ్యం పార్టీస్వామ్యంగా మారిపోయిందని విమర్శలు ఉన్నప్పటికీ ప్రజల తరపున చట్టసభలలో ప్రాతినిధ్యం వహించే పార్టీలకు ఎనలేని ప్రాధాన్యత కనిపిస్తూనే ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత్‌నీ 55 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన పార్టీగా ఎదిగిన బిజెపిలను చూస్తేనే భారత దేశ రాజకీయాలలో పార్టీల ప్రభావం ఏస్థాయిలో ఉంటుందో అర్థమవుతుంది. 96 కోట్ల ఓటర్లు ఉన్న భారతదేశంలో కేంద్ర ఎన్నికల కమిషన్ చేత గుర్తింపు పొందిన 8జాతీయ పార్టీలలో భారత కమ్యూనిస్టుపార్టీ తృణమూల్ కాంగ్రెస్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలు జాతీయ పార్టీ హోదాను కోల్పోతే కొత్తగా ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయపార్టీ హోదాని పొందటం వలన ప్రస్తుతం దేశంలో బిజెపి, కాంగ్రెస్, సిపిఎం, బిఎస్‌పి, ఎన్‌పిపి ఆప్‌తో కలిపి ఆరు జాతీయ పార్టీలు ఉన్నట్లుగా కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. కేంద్ర ఎన్నికల కమిషన్ రూపొందించిన నిబంధనలను ఏ రాజకీయ పార్టీ పూరించగలుగుతుందో ఆ పార్టీ జాతీయ పార్టీగానూ, రాష్ట్ర పార్టీగానూ గుర్తింపు పొందగలుగుతుంది. ఒక రాజకీయపార్టీ నాలుగు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలలో ఆరుశాతం ఓట్లని సాధించినా లేదా కనీసం నాలుగు రాష్ట్రాలలో రాష్ట్ర పార్టీగా గుర్తింపు పొందినా లేదా కనీసం మూడు రాష్ట్రాలలో రెండు శాతం (11 లోక్‌సభ స్థానాలు) లోక్‌సభ స్థానాలలో గెలిచిన పార్టీ జాతీయ పార్టీగా గుర్తింపు పొందుతుంది. అయితే ఈ గుర్తింపు శాశ్వతం కాదు. వరుసగా ప్రతిరెండు సాధారణ ఎన్నికల తరువాత కేంద్ర ఎన్నికల కమిషన్ పునఃసమీక్ష చేసి నిబంధనల మేరకు లేని రాజకీయ పార్టీల హోదాని రద్దు చేసే అధికారం కేంద్ర ఎన్నికల కమిషన్‌కి ఉంటుంది. పై మూడు నిబంధనలలో ఏ ఒక్క నిబంధన కూడా వర్తించకపోవడం వలన గతంలో జాతీయ పార్టీల హోదా పొందిన భారత కమ్యూనిస్టు పార్టీ తృణమూల్ కాంగ్రెస్ నేషనలిస్టు కాంగ్రెస్‌పార్టీలు తమ జాతీయ పార్టీ హోదాను కోల్పోయినాయి. అలాగే ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాలలో అధికారంలోకి రావడం, గోవాలో ఆరు శాతం కంటే ఎక్కువ ఓట్లు గుజరాత్ రాష్ట్రంలో 12.9 శాతం ఓట్లు సాధించడంతో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ పార్టీ హోదాను దక్కించుకుంది. మేఘాలయలో కాన్




రాడ్ సంగమా నేతృత్వంలో అధికారంలోఉన్న నేషనల్ పీపుల్స్ పార్టీ మణిపూర్, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్‌లలో రాష్ట్ర పార్టీగా గుర్తింపు పొందడం వలన 2019లో ఈశాన్య రాష్ట్రాల నుండి జాతీయ పార్టీ హోదా పొందిన మొదటి పార్టీగా ఎన్‌పీపీ గుర్తింపు పొందింది. విశేషమేమంటే ఎన్‌సిపి నుండి చీలిపోయి ఎన్‌పీపీ జాతీయపార్టీ హోదా పొందితే శరత్‌పవర్ నేతృత్వంలోని ఎన్‌సిపి మాత్రం జాతీయ పార్టీ హోదాను కోల్పోయింది. సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగి 1962 లోక్‌సభ ఎన్నికలలో 29 లోక్‌సభ స్థానాలు గెలిచిన భారత కమ్యూనిస్టు పార్టీ ప్రస్తుతం 0.58 శాతం ఓట్లతో రెండే లోక్‌సభ స్థానాలకు పరిమితం అవటం వలన తన జాతీయ పార్టీహోదాను కోల్పోవలసి వచ్చింది. ఒక రాజకీయ పార్టీ రాష్ట్రపార్టీ హోదా పొందాలంటే ఆ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ఆరుశాతం ఓట్లతోపాటు రెండు శాసన సభ స్థానాలు గెలవాలి లేదా ఆరు శాతం ఓట్లతోపాటు ఒక లోక్‌సభ స్థానాన్ని గెలవాలి. ఇటీవలత్రిపుర శాసనసభకి జరిగిన ఎన్నికలలో 19.7శాతం ఓట్లతో 13 శాసనసభ స్థానాలు గెలవడం వలన కొత్తగా తిప్రమోతా పార్టీ రాష్ట్ర పార్టీగా గుర్తింపు పొందబోతుంది. అలాగే మేఘాలయలో తృణమూల్ కాంగ్రెస్ కూడా రాష్ట్రపార్టీగా గుర్తింపు పొందబోతుంది. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో 2004 శాసనసభ ఎన్నికలలో టిఆర్‌ఎస్ పార్టీ 6.6 శాతం ఓట్లతో 26శాసనసభ స్థానాలు గెలిచి రాష్ట్ర పార్టీ హోదా పొందింది. కానీ రాష్ట్రవిభజన తరువాత జరిగిన 2014, 2019 సాధారణ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్‌లో బి.ఆర్.ఎస్ పోటీ చేయకపోవడం వలన ఆంధ్రప్రదేశ్‌లో బిఆర్‌ఎస్ రాష్ట్ర పార్టీ హోదాను కోల్పోయింది. అందరిదీ ఒక దారైతే ఉలిపికట్టెది మరొకదారి అన్న చందంగా లేని గుర్తింపుని ప్రకటించుకుని జాతీయ పార్టీగా మార్చి దానికి జాతీయ అధ్యక్షుడిని, జాతీయ ప్రధాన కార్యదర్శిని నియమించిన తెలుగుదేశం పార్టీ రాజకీయ వర్గాలలో అబాసుపాలైందనే చెప్పాలి. జాతీయ పార్టీ రాష్ట్ర పార్టీ హోదా పొందిన రాజకీయ పార్టీలకు గుర్తుల కేటాయింపులో బ్యాలెట్ పేపర్ ప్రాధాన్యత క్రమంలో ఎన్నికల ప్రచారంలో ఓటర్ల జాబితాల పంపిణీలో పార్టీ కార్యాలయాల ఏర్పాటులో ప్రాధాన్యత దక్కుతుంది. అలాగే గుర్తింపు ఆయా రాజకీయ పార్టీల రాజకీయ స్థాయినికూడా పెంచుతుంది. కాబట్టి గుర్తింపు రాజకీయ పార్టీలు అంతలా ప్రాధాన్యత ఇస్తుంటాయి. ఎన్నికల కమిషన్ రాజకీయ పార్టీ గుర్తింపుపైనే కాదు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడానికి నిబంధనలు అతిక్రమించే వారిపై చర్యలు చేపట్టడానికి ఎన్నికలవేళ ప్రలోభాలను అరికట్టడానికి కఠినమైన సంస్కరణలు తీసుకువచ్చి అమలు చేసినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుంది. మంచి ప్రభుత్వాలు ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణలో బలమైన సంస్కరణలు తీసుకురావలసిన అవసరం ఉంది. ●

# పాత రేట్లతోనే పది మూల్యాంకనం?

**జుర్రు నారాయణ యాదవ్**

ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ఉత్కంఠతను సృష్టించినప్పటికీ ఎట్టకేలకు ప్రశాంతంగా ముగిసాయి. ఈ నెల 13వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 6 కొత్త సెంటర్లతో కలిపి మొత్తం 18 సెంటర్లలో మూల్యాంకన ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ప్రక్రియ 9 రోజుల పాటు ఈ నెల 21వ తేదీ వరకు కొనసాగనుంది. ఇప్పటినుంచే అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులు పదవ తరగతి ఫలితాల కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 సెంటర్లలో ప్రారంభమైన పదవతరగతి మూల్యాంకనంలోసుమారు 25 వేలమంది ఉపాధ్యాయులు పాల్గొంటున్నారు. క్యాంప్ ఆఫీసర్ మొదలుకొని ఆఫీస్ సబార్డినేట్ వరకు అందరు ఈ 9రోజులు సాధారణ సెలవులు, ఆదివారాలతో సంబంధం లేకుండా మూల్యాంకన ప్రక్రియలో పాల్గొంటున్నారు, మూల్యాంకన ప్రక్రియ నిరాటంకంగా కొనసాగుతుంది. పదవ తరగతి మూల్యాంకనంపై ఉపాధ్యాయులు నిరాసక్తతతో ఉన్నారు. దీనికి ప్రధాన కారణం గత ఐదు సంవత్సరాలుగా మూల్యాంకనంలో చెల్లిస్తున్న రెమ్యునరేషన్, పేపర్ రేటు, గత ఎనిమిది సంవత్సరాలుగా డిఏ రేటు పెంచకపోవడమే. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ప్రక్రియ కాబట్టి ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పూర్తి కాన్సెంట్రేషన్‌తో మూల్యాంకనంలో నిమగ్నం కావాలి. అత్యవసరమైతే తప్పఎట్టి పరిస్థితిలో మూల్యాంకన బాధ్యతల నుంచి తప్పుకోవడానికి వీలులేదు. అయితే ఇంత గురుతర బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు మూల్యాంకనంలో చెల్లిస్తున్న రెమ్యునరేషన్ ప్రోత్సాహకరంగా లేనందువల్ల ఉపాధ్యాయులు నిరాసక్తతలో ఉన్నారు. ప్రస్తుతం చెల్లిస్తున్న రెమ్యునరేషన్ రేట్లు గత ఐదు సంవత్సరాల క్రితం నాటివి, ఇంకా వాటినే చెల్లిస్తున్నారు. ప్రస్తుత రెమ్యునరేషన్ రేట్లను నిర్ధారిస్తూ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌వారు గత ఐదు సంవత్సరాల క్రితం జీ.ఓ.ఎమ్.ఎస్. నం.11ని తేదీ 10-4-2018న విడుదల చేశారు. ఆ జీవో ప్రకారం క్యాంప్ ఆఫీసర్‌కు 578 రూపాయలు, డిప్యూటీ క్యాంపు ఆఫీసర్‌కు 495 రూపాయలు, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్‌కు 429 రూపాయలు, చీఫ్ ఎగ్జామినర్‌కు 396, అసిస్టెంట్ ఎగ్జామినర్‌కు పేపర్‌కు 10 రూపాయలు, స్పెషల్ అసిస్టెంట్‌కు రోజుకు 250 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. స్పెషల్ అసిస్టెంట్లకు కనీసం టిఏ, డిఏలు ఇవ్వడం లేదు. స్పెషల్ అసిస్టెంట్లకు డిఏ, టిఏ ఇవ్వాలని ప్రతి సంవత్సరం స్పాట్ కేంద్రాల వద్ద నిరసన తెలిపినా ఫలితం లేదు. ప్రస్తుతం మార్కెట్లో రోజు రోజుకు అన్ని రేట్లు



పెరుగుతున్నప్పటికీ గత అయిదు సంవత్సరాలుగా మూల్యాంకన రేట్లు పెరగకపోవడం వల్ల ఉపాధ్యాయులు మూల్యాంకనం పట్ల ఆసక్తి కనబరచలేకపోతున్నారు. పిఆర్‌సి 2015 సిఫారసు ప్రకారం జీఓఎమ్‌ఎస్ నం.60ని (తేదీ 02-05-2015) ప్రభుత్వం విడుదల చేసింది. ఆ జీఓ ప్రకారం గ్రేడ్ వన్ ఉద్యోగికి 450 రూపాయలు, గ్రేడుటూ ఉద్యోగికి 300రూపాయలు, గ్రేడ్ త్రీ ఉద్యోగికి 225 రూపాయలు డిఏగా నిర్ధారించారు. గత 8 సంవత్సరాలుగా ఆ రేట్లతోనే మూల్యాంకనంలో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు డిఏ చెల్లిస్తున్నారు. 2020 పిఆర్‌సి కమిషన్ కొత్త డిఏ రేట్లను సిఫార్సు చేసినప్పటికీ ఇప్పటికీ పాత డిఏరేట్లే అమల్లో ఉన్నాయి. 40 మార్కుల పేపరుకు 80 మార్కుల పేపరుకు ఒకే రేటా? గతంలో పదవ తరగతిలో 40 మార్కులు ఒక పేపర్ చొప్పున తెలుగుకు రెండు, హిందీకి(80 మార్కులు) ఒకటి, ఆంగ్లానికి రెండు, గణితంకు రెండు, భౌతిక శాస్త్రానికి ఒకటి, జీవ శాస్త్రానికి ఒకటి, సాంఘిక శాస్త్రానికి రెండు మొత్తం 11 పేపర్లు ఉండేవి. 40 మార్కుల పేపర్‌ని మూల్యాంకనం చేస్తే పది రూపాయల చొప్పున చెల్లించేవారు. కోవిడ్ అనంతరం మొత్తం పేపర్లు 11 నుంచి 6కు తగ్గించారు. ఒక పేపర్ మార్కులు 40 నుంచి 80కి పెంచారు. అప్పటి నుంచి 80 మార్కుల పేపర్‌కు కూడా 10 రూపాయల చొప్పున రెమ్యునరేషన్ చెల్లిస్తున్నారు. ప్రస్తుతం కూడా అదే 40 మార్కుల పేపర్‌గా ఉన్న భౌతిక, జీవ శాస్త్రాలకు పది రూపాయలు చెల్లిస్తున్నారు. మిగతా అన్ని సబ్జెక్టుల్లో 80 మార్కుల పేపర్‌కు పది రూపాయలే చెల్లిస్తున్నారు. 40 మార్కుల పేపర్‌కు రెమ్యునరేషన్ 10 నుంచి 20 రూపాయలకు, 80 మార్కుల పేపర్ రెమ్యునరేషన్ 10 నుంచి 30 రూపాయలకు పెంచాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఇంటర్మీడియట్ పేపర్ వాల్యుయేషన్ రేట్లకు, పదవ తరగతి పేపర్ వాల్యుయేషన్ రేట్లకు భారీ వ్యత్యాసం వుంది. ఇంటర్‌లో ఒక పేపర్ వాల్యుయేషన్‌కు 23.66 రూపాయలు చెల్లిస్తుండగా పదవ తరగతిలో కేవలం 10 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. ఇంటర్‌లో అదే డిఏ విషయంలో 50 కిలోమీటర్ల లోపు నుంచి వస్తే 300 రూపాయలు, 50 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం నుంచి వస్తున్న వారికి 706 రూపాయలు చెల్లిస్తున్నారు. పదవ తరగతి స్పాట్ వాల్యుయేషన్‌లో సుమారు 100కిలోమీటర్ల దూరంనుంచి వచ్చేవారు కూడాఉన్నారు. అయినా వారికి కేవలం 300 రూపాయలు మాత్రమే డిఏగా చెల్లిస్తున్నారు. లక్షల సంఖ్యలో విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ప్రక్రియ పదవ తరగతి మూల్యాంకనం. మూల్యాంకన ప్రక్రియ గుణాత్మకంగా సాగాలంటే అందులో పాల్గొనే ఉపాధ్యాయులు ఉత్సాహవంతంగా ఉండాలి. అందువల్ల వారికి చెల్లించే రెమ్యునరేషన్ ప్రోత్సాహకరంగా ఉండాలి. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులను ప్రోత్సహించే విధంగా పదవతరగతి మూల్యాంకన రెమ్యునరేషన్ రేట్లు, డిఏరేట్లు పెంచాలని, స్పెషల్ అసిస్టెంట్లకు టిఏ, డిఏలు చెల్లించాలని ఉపాధ్యాయ లోకం కోరుతోంది. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అతీక్ రాసిన రహస్య లేఖ యుపి సిఎం, సిజెఐల కోసమే!



**లక్నో, ఏప్రిల్ 18:** గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపీ అతీక్ అహ్మద్‌తో పాటు అతని సోదరుడు అష్రఫ్ అహ్మద్‌ను శనివారం కాల్చి చంపిన విషయం విదితమే. ఈ క్రమంలోనే తాజా గా ఓ రహస్య లేఖ విషయం వెలుగులోకి వచ్చింది. ఒకవేళ తాను మరణిస్తే, ఆ లేఖను ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి, భారత ప్రధాన న్యాయమూర్తికి చేర వేయాలంటూ అతీక్ ముందుగానే సిద్ధం చేసినట్లు తెలిసింది. ఈ మేరకు ఆ లెటర్‌ను ఆ ఇద్దరికి పంపుతున్నట్లు అతీక్ తరపు న్యాయవాది మంగళవారం వెల్లడించారు. ఒకవేళ ఏదైనా దుర్ఘటన జరిగితే, లేదా తాను హత్యకు గురైతే సంబంధిత లేఖను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి భారత ప్రధాన న్యాయమూర్తికి పంపాలని అతీక్ అహ్మద్ చెప్పారు. సీల్డ్ కవరులో ఉన్న ఆ లేఖ ప్రస్తుతం నా దగ్గర లేదు. వేరే వ్యక్తి దాన్ని చేరవేయనున్నారు. లేఖలోని విషయాలూ నాకు తెలియవు అని న్యాయవాది విజయ్ మిశ్రా మీడియాకు తెలిపారు. భారీ నేర సామ్రాజ్యాన్ని ఏలడంతోపాటు సుదీర్ఘ కాలం ప్రజా ప్రతినిధిగా వ్యవహరించిన అతీక్ అహ్మద్ ఆ లేఖలో ఏం రాశా డన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉండగా, అతీక్ అహ్మద్, అతని సోదరుడు అష్రఫ్‌లను వైద్య పరీక్షల కోసం పోలీసులు ప్రయాగ్‌రాజ్‌లోని మెడికల్ కాలేజీకి తీసుకెళ్తుండగా ముగ్గురు వ్యక్తులు అతి సమీపం నుంచి కాల్చి చంపారు. జర్నలిస్టుల్లా వచ్చిన సన్నీసింగ్, లవ్లేశ్, అరుణ్ మౌర్యలు ఈ హత్యలకు పాల్పడ్డారు. అతీక్‌ను హత్య చేసి పేరు సంపాదించాలనే లక్ష్యంతోనే కాల్పులు జరిపామని నిందితులు వెల్ల డించారు. ఇందులో ప్రధాన సూత్ర ధారిగా సన్నీ సింగ్‌ను భావిస్తున్నారు. అతీక్, సోదరుడిపై కాల్పులు జరిపేందుకు మిగతా ఇద్దరిని ఒప్పంచినట్లు తెలుస్తోంది.

# ఇసుక మాఫియా అరాచకం
## మహిళా ఆఫీసర్‌పై విచక్షణారహితంగా దాడి

**పాట్నా, ఏప్రిల్ 18:** బీహార్‌లో ఇసుక మాఫియా ముఠా బరి తెగించింది. సోదాలకు వెళ్లిన మహిళా ఇన్స్‌పెక్టర్ సహా మైనింగ్ అధికారులపై ఇసుక అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న వారు విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. రాళ్లు, కర్రలతో దాడి చేశారు.



ఇందుకు సంబంధించిన విడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ ఘటన బీహార్‌లోని పాట్నా జిల్లా బిహ్టాలో జరిగింది. ఇసుక మాఫియా లారీలలో ఓవర్ లోడింగ్ చేస్తున్నారని అధికారులకు సమాచారం అందించింది. వెంటనే పాట్నా జిల్లా మైనింగ్ విభాగం ప్రధానాధికారి కుమార్ గౌరవ్, ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి రంగంలోకి దిగారు. పోలీసుల అండతో తనిఖీలు చేపట్టారు. రోడ్డుపక్కన లారీలు ఆపి సోదాలు చేస్తుండగా, ఇసుక మాఫియా సభ్యులు అక్కడకు పెద్దసంఖ్యలో చేరుకున్నారు. రాళ్లు, కర్రలతో మైనింగ్ ఆఫీసర్లు, పోలీసులపై దాడికి దిగారు. ప్రాణ భయంతో పోలీసులు సహా ఇతర అధికారులంతా పరుగులు తీశారు. ఈ ఘటనలో కుమార్ గౌరవ్‌తో పాటు మహిళా మైనింగ్ ఇన్స్‌పెక్టర్లు ఆమ్యా, ఫర్హీన్, మరికొందరు గాయపడ్డారు. ఈ ఘటన సమాచారం అందిన తర్వాత పోలీసు ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. మైనింగ్ ఆఫీసర్లపై దాడి చేసిన కేసులో 44 మందిని పోలీసులు అరెస్టు చేసి, 3 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. 50 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని అరెస్టులు జరుగుతాయి. ఈ ఘటన వెనుక ఉన్న మాస్టర్ మైండ్‌ను పోలీసులు త్వరలోనే అరెస్ట్ చేస్తారు అని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాజీవ్ మిశ్రా చెప్పారు. కాగా ఈ ఘటనపై బీహార్ ప్రభుత్వం దృష్టిసారించింది. దాడికి పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సిఎం నితీశ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించినట్లు ఆర్జేడీ నేత శివానంద్ తివారీ తెలిపారు.



# బిల్కిస్ బానో కేసులో కేంద్రం, గుజరాత్‌లకు సుప్రీం నోటీసులు
## 11 మంది నిందితులకు రెమిషన్ ఎలా ఇచ్చారు?
## మే 2వ తేదీకి విచారణ వాయిదా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** బిల్కిస్‌బానో కేసులో 11 మంది నిందితులకు పెరోల్ ఎందుకు మంజూరుచేసారని సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. కేసు తీవ్రత అత్యంత ఎక్కువస్థాయిలో ఉండగా గుజరాత్‌ప్రభుత్వం వీరికి పెరోల్ ఎందుకు అనుమతించిందని సుప్రీం విస్తుపోయింది. యాపిల్‌పండ్లను బత్తాయిలతో పోల్చ లేదమని, అదేవిధంగా అరాచకం, విధ్వంసాన్ని కేవలం ఒక్క హత్యతో బేరీజువేయలేమని సుప్రీం వెల్లడించింది. సర్వోన్నత న్యాయస్థానంలోని ఇద్దరు న్యాయమూర్తుల బెంచ్ జస్టిస్ కెఎంజోసెఫ్, జస్టిస్ బివి నాగరత్నలతో కూడిన ధర్మాసనం ఈకేసు విచారించింది. 21ఏళ్ల వయసులో ఉన్నపుడు బిల్కిస్ బానో ఐదునెలల గర్భిణీ అని దాడులకు భయపడి ఆమె పరారవుతున్న తరుణంలోనే ఆమపై సామూహిక అత్యాచారం జరిగిందని అంతేకాకుండా ఏడుగురుకుటుంబసభ్యులను హత్యచేసారని వారిలో బిల్కిస్ మూడేళ్ల కుమార్తెకూడా ఉందని సుప్రీంకు ఆమె తరపు న్యాయవాదులు వెల్లడించారు. ఈరోజు బిల్కిస్‌కు అయింది రేపు మరొకరికి జరగవచ్చు. ఇలాంటి వాటికి కొన్ని నిర్దిష్టప్రమాణాలుండాలని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. బెంచ్ కేంద్రం, గుజరాత్‌ప్రభుత్వాలతో పాటు కేసులో దోషులకు కూడా నోటీసులు జారీచేసింది. వచ్చే విచారణ తేదీనాటికి మొత్తం వారి వారి అభ్యర్థనలు, స్పందనలు వివరణలు ఇవ్వాలని సుప్రీం బెంచ్ ఆదేశాలు జారీచేసింది. ప్రతి చర్య కూడా ప్రజాశ్రేయస్సుకోసం అయి ఉండాలని సుప్రీం తీవ్రస్థాయి వ్యాఖ్యలుచేసింది. మే నెల మొదటి వారానికి కేసు విచారణను వాయిదావేసింది. అంతేకాకుండా సుప్రీంకోర్టు నిందితులకు ఈకేసులో రిమిషన్ మంజూరుచేయడంపై సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్లను ఏకమొత్తంగా విచారణచేయాలనినిర్ణయించింది. మే ఒకటవ తేదీనాటికి కేంద్ర ప్రభుత్వం, గుజరాత్‌ప్రభుత్వాలు స్పందన ఇవ్వాలని ఆదేశించింది. అంతేకాకుండా కేంద్రం ఈ అంశానికి సంబంధించి ఒక రివ్యూపిటిషన్ దాఖలుచేసేదీ లేనిదీ కూడా తెలియజేయాలని సూచించింది. మార్చి 27వ తేదీ జారీచేసిన ఉత్తర్వులతోపాటు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 11 మంది నిందితులకు రిమిషన్ మంజూరు చేయడంపై స్పందించాలని ఆదేశించింది. సర్వోన్నత న్యాయస్థానం తదుపరి విచారణను మే 2వ తేదీకి వాయిదా వేసింది. కేసు అత్యంత తీవ్రమైనది అయినప్పటికీ గుజరాత్‌ప్రభుత్వం విచక్షణ లేకుండా 11 మంది నిందితులను ముందుగానే విడుదలచేయడంపై సుప్రీం మండిపడింది. బిల్కిస్‌బానో తరపు న్యాయవాది శోభా గుప్తా బానో తరపున పిటిషన్ దాఖలుచేస్తూ నిందితులకు రిమిషన్ దాఖలుచేయడంపై సవాల్‌చేసారు. గత ఏడాది డిసెంబరులోనే బానో పిటిషన్ దాఖలుకాగా ప్రస్తుతం విచారణ త్వరిత గతిన పూర్తిచేయాలని సుప్రీం నిర్ణయించింది. 2002 మార్చి గోద్రా అల్లర్ల అనంతరం బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారంచేయడంతోపాటు ఆమె కుటుంబంలోని 14 మంది సభ్యులను హత్యచేసారు. వారిలో ఆమెమూడేళ్ల కుమార్తెకూడా ఉంది. అత్యాచారంచేసే నాటికి ఆమె ఐదునెలల గర్భవతి అని తేలింది. వదోదరలో జరిగిన ఈ సంఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. సుప్రీంకోర్టు గత డిసెంబరు 13వ తేదీ మూడుపేజీల ఉత్తర్వులు జారీచేస్తూ ఆమె రివ్యూపిటిషన్‌ను డిస్మిస్‌చేసింది. రాష్ట్ర కోర్టుఇచ్చిన తీర్పులపై వచ్చిన రివ్యూ పిటిషన్‌ను విచారణచేస్తున్నందున ప్రత్యేక విచారణ అవసరం లేదని తేల్చింది. అంతేకాకుండా బిల్కిస్‌బానో చేసిన ఓపెన్‌కోర్టు విచారణ అభ్యర్థనను కూడా సుప్రీంకోర్టు తిరస్కరించింది. గుజరాత్‌ప్రభుత్వం 11 మంది నిందితులను విడుదలచేసింది. 11 మందికి జీవితఖైదు విధించిన వీరిని ప్రభుత్వం విడుదలచేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అయ్యాయి. గుజరాత్‌లోని రిమిషన్ విధానంలో ఉన్న నిబంధనలకు లోబడి వీరిని విడుదలచేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 2008లో ఆనాటికి ఉన్న ప్రభుత్వ రిమిషన్ నిబంధనలకు అనుగుణంగానే వీరిని విడుదలచేసామని గుజరాత్‌ప్రభుత్వం వెల్లడించింది.

# దండకారణ్యంలో కాల్పుల మోత.. మావోయిస్టు మృతి

**ఛత్తీస్‌గఢ్, ఏప్రిల్ 18:** ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో మరోసారి ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్‌లోని అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా సిబ్బందితో జరిగిన కాల్పుల్లో ఒక మావోయిస్టు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఎన్‌కౌంటర్ తర్వాత ఇద్దరు మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నామని, అందులో ఒకరు గాయపడినట్లు వెల్లడించారు. రాయ్‌పూర్‌కు 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న నైమెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కచ్లవారి గ్రామ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఉదయం 8 గంటలకు జిల్లా రిజర్వ్ గార్డ్ బృందం సెర్చింగ్ ఆపరేషన్‌లో ఉన్నప్పుడు ఎదురుకాల్పులు జరిగాయని బీజాపూర్ పోలీసు సూపరింటెండెంట్ ఆంజనేయ వర్ష్నే తెలిపారు. ఎదురుకాల్పుల తర్వాత ఘటనా స్థలం నుంచి ఒక మావోయిస్టు మృతదేహాన్ని భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు మావోయిస్టులను అదుపులోకి తీసుకోగా, వారిలో ఒకరు గాయాలపాలైనట్లు పోలీసులు చెప్పారు. గాయపడిన మావోయిస్టును ఆసుపత్రికి తరలిస్తున్నట్లు తెలిపారు.

# ప్రపంచదేశాల్లో 68.57 కోట్లకుచేరిన వైరస్ బాధితులు
## 68.43 లక్షలకు పెరిగిన మృతులు

**జెనీవా, ఏప్రిల్ 18:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న చిన్నదేశాల్లో అయితే పలురకాల వేరియంట్లు వెల్లువలా పుట్టుకొస్తుండటంతో మరింత ఆందోళన ఎదురవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 68.57 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.43 లక్షలమందిచనిపోయారు. మరో 39,485 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.85 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 24.83 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 20.35 లక్షలమంది చనిపోయారు. మరో 6408 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.41 కోట్లకుపైగా నమోదు కాగా మరో 21.67 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.60 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.25 లక్షలమంది చనిపోయారు. మరో 6760 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.79 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 21.60 కోట్లకుపైగా నమోదుకాగా 15.42 లక్షలమరణాలు సంభవించాయి. మరో 15,532 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.02 కోట్లవరకూ ఉంటే మరో 1.42 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84 కోట్ల మందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.53 లక్షల మంది చనిపోయారు. 10,166 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు.

# కర్నాల్ రైస్‌మిల్లు కూలి నలుగురు మృతి
## 20 మంది తీవ్రగాయాలు

**కర్నాల్(హర్యానా) ఏప్రిల్ 18:** హర్యానాలోని కర్నాల్‌ప్రాంతంలో ఒక రైస్‌మిల్లు కుప్పకూలిపోవడంతో నలుగురు వలసకార్మికులు చనిపోయారు. వీరంతా బీహార్‌నుంచి వచ్చినవారేనని తేలింది. మరో 20 మంది తీవ్ర గాయాలపాలయి ఆసుపత్రుల్లో చేరారు. హర్యానాల్లో కర్నాల్‌జిల్లాలోని తారోరి ప్రాంతంలోని మూడంతస్తుల రైస్‌మిల్ ఒక్కసారిగా మంగళవారం తెల్లవారుఝామున కూలిపోయింది. సుమారు 150 మంది కార్మికులు ఈభవనంలో ఉంటున్నారు. తెల్లవారుఝామును మూడు గంటలప్రాంతంలో ఈప్రమాదం సంభవించింది. కర్నాల్‌ఎస్‌పి మాట్లాడుతూ ఈ ప్రమాదంలో నలుగురుబీహార్ కార్మికులుచనిపోయారని, 20 మందికిపైగా గాయపడినట్లు ఎస్‌పి శశాంక్‌కుమార్ తెలిపారు. కర్నాల్ డిప్యూటి కమిషనర్ అనిష్‌యాదవ్‌మాట్లాడుతూ అందరూ ఒకే భవనంలో నివసిస్తున్నట్లు తెలిపారు. మొత్తంగా ఈ ప్రమాదంలో 24 మంది తీవ్రగాయాలపాలయ్యారు. 150 మంది వరకూ ఈ కట్టడంలో నివసిస్తున్నారు. కొందరు ఈప్రమాదంనుంచి తప్పించుకున్నారు. కిటికీలు బద్దలుకొట్టి కొందరు కిందకు దూకేసారు. ఈ భవన నిర్మాణంలోనే లోపాలున్నాయని, నిర్మాణ పరంగా భద్రత లేదని విచారణకు ఒక కమిటీని నియమించినట్లు ఎస్‌డిఎం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సభ్యులుగా ఉంటారన్నారు. ఈ సంఘటనపై వారే నివేదిక ఇస్తారన్నారు. కమిటీ నివేదిక వచ్చిన తర్వాత చట్టప్ర కారం భవన యజమానిపై చర్యలు ఉంటాయన్నారు. ప్రస్తుతం భవనం శిధిలాలకింద చిక్కుకున్నవారిని బైటకు తీయడంతోపాటు శకలాలను అక్కడినుంచి తొలగిస్తున్నట్లు ఎస్‌డిఎం తెలిపారు.



# కాంగ్రెస్ బలోపేతానికి చర్యలు
## బిజెపికి చెక్ పెట్టేందుకు వ్యూహం

**బెంగళూరు, ఏప్రిల్ 18:** రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తోంది. ఇందుకోసం కర్ణాటక ఎన్నికలను ఓ ప్రయోగశాలగా ఉపయోగించుకోవాలని భావిస్తోంది. ఇక్కడ పార్టీకి గెలుపు అవకాశాలు ఎక్కువ ఉన్నాయని పలు సర్వే సంస్థలు నిర్వహించిన సర్వేల్లో తేలడంతో ఇంకాస్త కష్టపడితే అధికారం తమదేనన్న ధీమా పార్టీ నేతల్లో కనిపిస్తోంది. దీంతో సౌత్ ఇండియాలో బిజెపికి చెక్ పెట్టడంతో పాటు రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి బిజెపిని మరింత డిఫెన్స్‌లో పడేయాలని కాంగ్రెస్ యోచిస్తోంది. ఇందుకోసం కర్ణాటకలో అధికార బిజెపిని ఇరుకున పెట్టేలా పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రచారాన్ని ముమ్మరం చేస్తుంటే మరోవైపు పార్టీపరంగా వ్యూహాత్మక నిర్ణయాలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారాయి. సోమవారం రాహుల్ గాంధీ కూడా కర్ణాటక ఎన్నికల ప్రచారంలో పాల్గొని కన్నడనాట కీలక హామీలు ఇచ్చిన విషయం విదితమే. తాము ప్రధాని నరేంద్ర మోడీలా తప్పుడు హామీలివ్వబోమని తమపై భరోసా ఉంచాలన్నారు. కాంగ్రెస్‌కు 150 సీట్లను గెలిపించి సంపూర్ణ మెజార్టీ ఇవ్వాలని ఓటర్లను కోరారు. అయితే రాహుల్ ఓ వైపు హామీలు ఇవ్వగా మరోవైపు హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి పాత పెన్షన్ విధానం అమల్లోకి వచ్చిందని ఆ రాష్ట్ర సిఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు తెలిపారు. గత యేడాది జరిగిన ఎన్నికల్లో ఎపిఎస్ అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీని ఇచ్చిందని ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని చెప్పారు. అయితే హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల సమయంలోనూ కాంగ్రెస్ పార్టీ తాము అధికారలో ఉన్న రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో హామీలపై కీలక ప్రకటనలు చేసింది. ఆ ప్రకటనలు హిమాచల్‌ప్రదేశ్‌లో పార్టీ గెలుపునకు దోహదపడ్డాయనే చర్చ జరిగింది. తాజాగా కర్ణాటక ఎన్నికల సమయంలోనూ హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ద్వారా తమ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేస్తుందనే విషయాన్ని ప్రజల్లోకి మరింత చేరువ చేయాలనే వ్యూహంతో హస్తం నేతలు ఉన్నట్లు తెలుస్తోంది.

మరోవైపు బిజెపి అసంతృప్తులనే పెద్ద ఎత్తున కాంగ్రెస్ ఆహ్వానిస్తోంది. దీంతో కన్నడనాట కాంగ్రెస్ పార్టీ రాబోయే సార్వత్రిక ఎన్నికల కోసం రాజకీయ ప్రయోగాలు చేస్తోందనే చర్చ జరుగుతోంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 7629, మృతులు 7
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,34,859

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7629కేసులు నమోదయ్యాయి. మృతి 7 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,34,859కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,42,474మంది కోలుకోగా 61,233మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,152కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.68 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,56,344కి చేరగా,80,01,778మంది వరకు కోలుకున్నారు.1,48,479మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,70,498కి చేరింది.అందులో 67,79,091మంది కోలుకున్నారు.71,693మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,82,425కి చేరింది.అందులో 40,40,185 మంది కోలుకున్నారు.40,336మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,02,736కి చేరింది.అందులో 35,61,350 మంది కోలుకున్నారు. 38,056 మంది మరణించారు.

# ఆ వార్తలన్నీ నిరాధారమే.. ఎలాంటి చర్చలు జరపలేదు
## ఎన్సీపి నేత మాజీ డిప్యూటి సిఎం అజిత్‌పవార్



**ముంబయి, ఏప్రిల్ 18:** నేషనల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ డిప్యూటి సిఎం అజిత్‌పవార్ తాను బిజెపితో కలిసి ప్రభుత్వ ఏర్పాటుచేసేందుకు సిద్ధం వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని ఖండించారు. తన పార్టీలో కొందరు ఎమ్మెల్యేల సాయంతో తాను బిజెపితో జట్టుకట్టి సిఎం పదవిని అధిష్టించనున్నట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని ఆయన ఖండించారు. ఇది పూర్తిగా అవాస్తమని తాను ఇంతవరకూ మా పార్టీ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులతో సమావేశానికి రావాలని ఇప్పటికీ పిలవలేదని ఆయన స్పష్టంచేసారు.

అలాగే బిజెపి మహారాష్ట్ర చీఫ్ చంద్రశేఖర్ బవాన్‌కులే కూడా ఈ ఊహాజనిత వార్తలను ఖండించారు. కాషాయం పార్టీ శిబిరం నిర్వహిస్తున్నట్లు వచ్చిన వార్తలు కూడా నిజంకాదన్నారు. శరద్‌పవార్ ఆధ్వర్యంలోని ఎన్‌సిపి ఇప్పటివరకూ తమతో ఎలాంటి చర్చలుజరపలేదన్నారు. బిజెపితో చేరడం కానీ, లేదా తమతో చర్చలుజరపడం కాని జరిగినట్లుతమకు ఎలాంటి సమాచారం లేదన్నారు. ఇలాంటి వార్తలుమహావికాస్ ఆగాఢి కే నష్టం కలిగిస్తాయన్నారు. అజిత్ పవార్ తమతో ఇప్పటివరకూ ఎలాంటి చర్చలుజరపలేదన్నారు. శివసేన ఉద్ధవ్‌థాకరే విభాగం నాయకుడు రాజ్యసభ ఎంపి సంజయ్‌రౌత్ మాట్లాడుతూ ఇవన్నీ నిరాధారమైన ఆరోపణలన్నారు. అజిత్‌పవార్‌తో తాము మాట్లాడామని, ఇతర ఎన్‌సిపి నేతలతో కూడా మంగళవారం చర్చలుజరిపినట్లు తెలిపారు.

# ఇకపై గ్యాంగ్‌స్టర్లు ఏ ఒక్కరూ ఎవ్వరినీ హెచ్చరించలేరు!
## యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ హెచ్చరిక



**లక్నో, ఏప్రిల్ 18:** యుపి శాంతిభద్రతలపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తొలిసారి గళం విప్పారు. గ్యాంగ్‌స్టర్ రాజకీయనేత ఆతిక్ అహ్మద్ ఆతని సోదరుడు అష్రాఫ్‌లు ప్రయాగరాజ్‌లో పోలీస్ కస్టడీలోనే హత్యకు గురయిన సంఘటన తర్వాత యుపి సిఎం యోగి మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో గ్యాంగ్‌స్టర్లకు ఇక నూకలు చెల్లాయని కరడు కట్టిన నేరస్తులు ఇకపై వారికి నూకలు చెల్లినట్లే భావించాలన్నారు. ఇపుడు మాఫియా రాష్ట్రంలో ఎవ్వరినీ హెచ్చరించ లేవన్నారు. యుపికి గతంలో వీరంతా ఒక ముప్పుగా ఉండేవారని ఇపుడు యుపియే వారికి ముప్పు లా తయారయిం దన్నా రు. యుపిలో ఏర్పాటుచేయతలపెట్టిన టెక్స్‌టైల్ పార్కుకు సంబంధించి కేంద్రం, యుపి ప్రభుత్వంమధ్య జరిగిన ఒప్పందం కార్యక్రమంలో పాల్గొన్న యుపి సిఎం యోగి మాట్లాడుతూ ఇన్వెస్టర్లకు పూర్తి భద్రత కల్పిస్తామని, వారి ఆస్తులు, పెట్టుబడులకు పూర్తి రక్షణ ఉంటుందని హామీ ఇచ్చారు. మీ వ్యక్తిగత భద్రతకు కూడా మేం పూచీగా ఉంటామని, మీ సొమ్ములకు భద్రత కల్పిస్తామన్నారు. ఉత్తరప్రదేశ్‌లో 2017నుంచి శాంతిభద్రతలు శరవేగంగా మెరుగుపడుతున్నాయన్నారు. ఇపుడు రాష్ట్రంలో శాంతిభద్రతలు కొనసాగుతున్నాయని, చట్టం పనిచేస్తోందన్నారు. 2017కు ముందు అధ్వాన్నంగా తయారయిందన్నారు. ఆతిక్, అష్రాఫ్‌ల హత్యతర్వాత సిఎం యోగిని విపక్ష పార్టీలు తీవ్రస్థాయిలో విమర్శిస్తూ ధ్వజమెత్తాయి. ఉమేష్‌పాల్ హత్యకేసులో వాంటెడ్ నిందితుడిగా ఉన్న అతిష్‌ను పట్టుకున్న పోలీసులు వారి కస్టడీలో ఉండగానే హత్యచేయడం శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఇకపై రాష్ట్రంలో ఏ ఒక్క గ్యాంగ్‌స్టర్;ఏ ఒక్క నేరగాడు కూడా ఎవ్వరినీ హెచ్చరించలేడని యోగి ప్రకటించారు. 2017కు ముందు యుపిలో దాడులు నిత్యకృత్యంగా జరిగాయని, 2012నుంచి 2017లో ఉత్తరప్రదేశ్‌లో సుమారు 700కిపైగా దాడులు, ఘర్షణలుజరిగాయన్నారు. 2007నుంచి 2012వరకూ 364 చోట్ల మతఘర్షణలుకూడాజరిగాయన్నారు. 2017 నుంచి 2023వరకూ కనీసం ఒక్క ఘర్షణ లేదా ఒక్కదాడి కూడా జరగలేదని యుపిసిఎం వెల్లడించారు. అలాగే యూపిరోడ్లపై గుంతలు కనిపించేవని ఇపుడు యుపిలో రోడ్లన్నీ నిర్దిష్టప్రమాణాల మేరకు జరుగుతున్నాయన్నారు. ఎక్స్‌ప్రెస్‌వేల నెట్‌వర్క్ వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు దోహదంచేస్తున్నాయన్నారు.

# ఉగ్రదాడుల భయంతోనే పాక్‌లో చైనా వ్యాపార సంస్థల మూసివేత

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 18:** పాకిస్థాన్‌లో చైనా వ్యాపారాలు ప్రమాదంలో పడ్డాయి. అక్కడి ప్రజల్లో చైనా వ్యతిరేకత పెరగడంతో పోలీసులు రక్షణ కల్పించలేని పరిస్థితి నెలకొంది. ఇటీవల కరాచీలో చైనీయులు నిర్వహించే వ్యాపార సంస్థల్లో కొన్నింటిని తాత్కాలికంగా మూసి వేయించారు. ఈ సంస్థలపై ఉగ్రదాడులు జరుగనున్నాయన్న భయంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారు. నెల క్రితం ఇస్లామాబాద్‌లోని తమ దౌత్య కార్యాలయంలో కొంత భాగాన్ని మూసివేయాలని చైనా నిర్ణయించింది. అంతేగాక పాక్‌లో నివసిస్తున్న చైనీయులకు అప్రమత్తంగా ఉండాలని బీజింగ్ సూచించింది. దాడులపై ముందస్తు నిఘా సమాచారంతోనే ఈ ఆదేశాలు జారీ చేసింది. చైనీయుల భద్రతకు పాక్ అధికారులు తగిన చర్యలు చేపట్టే వరకూ తమ వ్యాపార సంస్థలను మూసివేయాలని చైనా భావిస్తోంది. ప్రస్తుతం మూసివేతకు గురైనవాటిలో చైనా సూపర్ మార్కెట్, సముద్ర ఉత్పత్తుల కంపెనీలాంటివి ఉన్నాయి. ఈ సంస్థలు సింధ్ రాష్ట్ర చట్టాలకు అనుగుణంగా తగిన భద్రతా చర్యలు చేపట్టకపోవడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పాక్ అధికారులు చెబుతున్నారు. చైనీయుల భద్రత కోసం చర్యలు తీసుకోవాలని బీజింగ్ పలుమార్లు కోరింది.

# అతిక్ సోదరుల ఎన్‌కౌంటర్‌పై 24న విచారణ
## న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** ఉత్తరప్రదేశ్‌లో గ్యాంగ్‌స్టర్‌రాజకీయ నేత ఆతిక్ అహ్మద్ ఆయన సోదరుడు హత్యపై దాఖలయిన పిటిషన్‌ను ఈనెల 24వ తేదీ విచారిస్తామని సుప్రీంకోర్టుప్రకటించింది. అంతేకాకుండా రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో ఈ హత్యకేసును దర్యాప్తుజరిపించాలని ఆతిక్‌తరపు న్యాయవాది పిటిషన్ దాఖలుచేసారు.విశాల్ తివారి దాఖలుచేసిన ఈ పిటిషన్‌పై స్పందించిన సుప్రీంకోర్టు ఈనెల 24వ తేదీ విచారణచేస్తామని ప్రకటించింది. తివారి తన పిటిషన్‌లో స్వతంత్ర నిపుణుల కమిటీని ఏర్పాటుచేయాలని, ఆ కమిటీకూడా రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని ఛైర్మన్‌గా నియమించాలని కోరారు. పోలీస్ కస్టడీలో ఉండగానే ఆతిక్ సోదరులు హత్యకు గురికావడంపై సమగ్ర విచారణజరిపించాలనికోరారు. అంతేకాకుండా మొత్తం ఉత్తర్‌ప్రదేశ్‌లో 2017 నుంచి జరిగిన అన్ని ఎన్‌కౌంటర్లపైనా స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలోని బెంచ్ తివారి అభ్యర్థనను ఈనెల 24వ తేదీ విచారిస్తామని ప్రకటించింది. శాంతిభద్రతల కట్టడిలో ఈతరహా చర్యలు ఎదురుకాకూడదని, ఎవ్వరూ చట్టాలను తమచేతుల్లోకి తీసుకోడానికి వీలులేదని, కేసుల్లో నిందితులు లేదా దోషులుగా ఉన్నవారిని కొందరు వ్యక్తులు హత్యచేయడాన్ని ఆమోదించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సమంజసం కాదన్నారు. నిందితులపై చర్యలు తీసుకునేందుకు చట్టాలున్నాయని విశాల్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇలాంటిచర్యలుప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు వంటివన్నారు. ఇలాంటి సంఘటనలు పోలీస్ రాజ్యాన్ని శాసించడమేనని, చట్టం, న్యాయసూత్రాలను ఉల్లంఘించి వ్యవహరించడమేనని తివారి తన పిటిషన్‌లో వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటివరకూ మొత్తం 183 ఎన్‌కౌంటర్లు జరిగాయని, ఉత్తరప్రదేశ్ స్పెషల్ డిజిపి ఈ విషయం స్వయంగా వెల్లడించారన్నారు. అలాగే బోగస్ ఎన్‌కౌంటర్లపైనా విచారణజరిపించాలని, సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. 2020లో జరిగిన కాన్పూర్ బిక్రు ఎన్‌కౌంటర్‌పైనా విచారణ జరగాలన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో వికాస్ దూబే ఆయన అను యాయులు మొత్తం పోలీస్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయారని, విచారణ కమిషన్ సాక్ష్యాలను నమోదు చేయాలేదని, అంతేకాకుండా తన విచారణ నివేదికను కూడా అందచేయలేదన్నారు.



కాన్పూర్‌లో వికాస్ దూబేపై చేసిన ఎన్‌కౌంటర్ సమయంలోనే తాను కోర్టునూశ్రయించానని, తిరిగి అదే తరహా ఎన్‌కౌంటర్‌లో అసద్, ఆతిక్‌అఉ హతమయ్యారన్నారు. ప్రైవేటు హంతకులు ఆతిక్ అహ్మద్, ఆదని సోదరుడు అష్రాఫ్‌లు పోలీస్ కస్టడీలో ఉండగానే హతమవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. హంతకులు, నిందితులకు శిక్షలు వేయడం అనేది న్యాయవ్యవస్థ పరిధిలోనిదన్నారు. చట్టానికి ఎవ్వరూ అతీతులు కాదన్నారు. ఇలాంటి బోగస్ ఎన్‌కౌంటర్లు శాంతిభద్రతలు పరిరక్షణలో చట్టవ్యతిరేకవిధానాలు అనుసరించేందుకు దోహదం చేస్తున్నాయని పిటిషనర్ వాదించారు.



# చైనాకు చెక్ పెట్టేందుకు
## అమెరికా నుంచి 400 క్షిపణులు కొననున్న తైవాన్

**తైపీ, ఏప్రిల్ 18:** అమెరికా నుంచి 400 హార్ఫూన్ క్షిపణులను తైవాన్ కొనుగోలు చేయనుంది. సముద్రంలో నౌకల్ని విధ్వంసం చేయడానికి ఈ క్షిపణులను వినియోగిస్తారు. చైనా ఆక్రమణ నుంచి కాపాడుకోవడానికి వీటిని వినియోగించే అవకాశం ఉన్నదని నిపుణులు చెబుతున్నారు. ఏప్రిల్ 7న 1.17 బిలియన్ డాలర్ల విలువైన క్షిపణుల కాంట్రాక్ట్ దక్కిందని పెంటగాన్(అమెరికా రక్షణశాఖ) ప్రకటించింది. కానీ, ఏ దేశం నుంచి వచ్చిందో మాత్రం వెల్లడించలేదు. తైవాన్ తగినంత స్వీయ రక్షణ సామర్థ్యం కలిగి ఉండేందుకు ఎల్లప్పుడూ సహకరిస్తామని అమెరికా తెలిపింది. మార్చి 2029 వరకు ఒప్పందం ప్రకారం క్షిపణుల సరఫరా పూర్తవుతుందని తెలిపింది. సైనిక ఆధునీకరణలో భాగంగా ఉపరితలం నుంచి ప్రయోగించే నౌక విధ్వంసక క్షిపణులను కొనుగోలు చేయాలని యోచిస్తున్నట్లు తైవాన్ రక్షణశాఖ 2020లో తెలిపింది. క్షిపణుల కొనుగోలు ఒప్పందం ప్రకారం కొనసాగుతుందని తైవాన్ రక్షణశాఖ ప్రతినిధి సన్‌లీఫ్యాంగ్ తెలిపారు. తైవాన్ ఇప్పటివరకూ నౌకలపై నుంచి ప్రయోగించే వెర్షన్‌ని కలిగి ఉంది. తైవాన్ అధ్యక్షురాలు త్సాయ్ ఇంగ్ వెన్‌కు అమెరికా స్పీకర్ కెవిన్ మెకార్తీ కాలిఫోర్నియాలో ఇటీవల ఆతిథ్యమిచ్చారు. చైనా నుంచి ముప్పు పొంచి ఉన్నందున ఆయుధాలను త్వరగా సరఫరా చేయాలని ఆ సందర్భంగా అమెరికాకు ఆమె విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే కాన్వాయ్‌పై మావోల దాడి

**నయారాయ్‌పూర్, ఏప్రిల్ 18:** ఛత్తీస్ఘఢ్‌లోని కాంగ్రెస్‌ఎమ్మెల్యే కాన్వాయ్‌పై బీజాపూర్‌ప్రాంతంలో మావోయిస్టులు దాడిచేసారు. అయితే మావోలు జరిపిన కాల్పుల్లో ఏ ఒక్కరూ గాయపడలేదు. దాడినుంచి చాకచక్యంగా తప్పించుకోగలిగారనిపోలీసులు వెల్లడించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే విక్రమ్ మండవి పంచాయత్ సభ్యుడు పార్వతి కశ్యప్‌తోకలిసి కాన్వాయ్‌లో వెళుతుండగా మావోయిస్టులు ఈ దాడిచేసారు. మావోయిస్టులు రాష్ట్రంలో తరచూ ఎమ్మెల్యేలు, ఇతర రాజకీయనేతలే టార్గెట్‌గా దాడులు జరుపుతున్నట్లు పోలీసులు నిర్ధారించారు. 2019 ఏప్రిల్‌లో బిజెపి ఎమ్మెల్యే భీమా మండవిని మావోయిస్టులు దాడిచేసి దంతెవాడ ప్రాంతంలో కాల్చిచంపేసారు.

# ఎంసెట్ పరీక్షలను సజావుగా నిర్వహించాలి

## పరీక్షా కేంద్రాల్లో లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలి విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీతోపాటు.. టెన్త్ ప్రశ్నాపత్రాలు పరీక్షలు ప్రారంభం అయిన తరువాత బయటికి రావడం.. అలాగే టెన్త్ పరీక్షల అనంతరం జవాబు పత్రాల రవాణాలో జరిగిన అలసత్వం నేపథ్యంలో త్వరలో జరగబోయే కామన్ ఎంట్రన్స్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఉన్నత విద్యా మండలి అధికారులను, వివిధ సెట్స్ కన్వీనర్లను ఆదేశించారు. ఉన్నత విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ పరీక్షలను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు.
ప్రధానంగా ఎంసెట్ పరీక్ష నిర్వహణకు ఛాలెంజింగ్‌గా తీసుకోవాలని.. ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. కామన్ ఎంట్రన్స్ పరీక్షల నిర్వహణపై తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో మంత్రి ఎంట్రన్స్ నిర్వహించే కన్వీనర్లతోపాటు ఆయా యూనివర్సిటీల వీసీలు, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌తో మంత్రి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎంసెట్ భద్రత చర్యలపై జెఎన్‌టీయూ అధికారులు, ఎంసెట్ కన్వీనర్, ఉన్నత విద్యా మండలి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. పేపర్ లీకేజీలు జరుగుతున్న నేపథ్యంలో భద్రతపై అధికారులు ఇప్పటి వరకు ఒక్క సమావేశం కూడా పెట్టుకోకపోవడాన్ని ప్రశ్నించినట్టు సమాచారం. గతంలో కన్వీనర్‌గా ఉన్న ప్రొఫెసర్ గోవర్ధన్ ఎప్పటికప్పుడు వివరాలను పారదర్శకంగా ఉంచేవారని.. ప్రస్తుత కన్వీనర్ కొత్త కావడంతో అటువంటి పారదర్శకత లేనట్టుగా అనిపిస్తోందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేసినట్టు తెలిసింది. కామన్ ఎంట్రన్స్‌లకు సంబంధించిన నివేదికలను పరిశీలించి, పరీక్షా కేంద్రాల్లో లోపాలు లేకుండా చూడాలన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల లోకేషన్‌ను గుర్తించడంలో ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

## బంజారాహిల్స్ డీఏవి స్కూల్ డ్రైవర్‌కు 20 యేళ్ల జైలుశిక్ష



**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** బంజారా హిల్స్‌లోని డిఎవి పాఠశాలలో నాలుగేళ్ల బాలికపై లైంగిక దాడి చేసిన కేసులో నాంపల్లి కోర్టు కీలక తీర్పు వెలు వరించింది. నిందితుడిని దోషిగా తేల్చింది. 20 యేళ్ల జైలుశిక్ష విధిస్తూ నాంపల్లి ఫాస్ట్ ట్రాక్‌కోర్టు తీర్పు చెప్పింది. గతేడాది అక్టోబరు 17న బంజారాహిల్స్‌లోని డిఎవి స్కూల్ ప్రిన్సిపాల్, డ్రైవర్‌పై చిన్నారి తల్లి దండ్రులు ఫిర్యాదు చేశారు. దీంతో ప్రిన్సిపాల్ మాధవితోపాటు ప్రిన్సిపాల్ కారు డ్రైవర్ రజనీకుమార్‌పై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పాఠశాలలో చదువుతున్న నాలుగేళ్ల బాలికపై రజనీకుమార్ పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు చిన్నారి తల్లిదండ్రులు ఆరోపించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. అదే ఏడాది 19న పోలీసులు అతడిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. బాలికపై లైంగిక దాడికి సంబంధించిన సాక్ష్యాలను బంజారా హిల్స్ పోలీసులు కోర్టుకు సమర్పించారు. కాగా, ఈ కేసుపై విచారణ చేపట్టిన నాంపల్లి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు నిందితుడు రజనీకుమార్‌ను దోషిగా తేలుస్తూ తీర్పు వెల్లడించింది.



బంజారాహిల్స్‌లో బాలికపై లైంగికదాడి ఘటనలో నిందితుడికి 20 యేళ్ల కారాగార శిక్ష పడేలా చేసిన పోలీసులను, న్యాయాధికారులను తన కార్యాలయంలో సత్కరించిన కొత్వాల్ ఆనంద్.

## పోలీసులు, న్యాయాధికారులకు కొత్వాల్ అభినందన

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** నగరంలో సంచలనం రేపిన బంజారాహిల్స్‌లోని డివిఏపి పాఠశాలలో చిన్నారిపై లైంగిక దాడి ఘటనలో పాఠశాల బస్సు డ్రైవర్ భీమన్న రజని కుమార్‌కు 20 ఏళ్ల కారాగార శిక్ష విధిస్తూ నాంపల్లి పోస్కో కోర్టు తీర్పు ఇవ్వడంపై సిటీ కొత్వాల్ ఆనంద్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బంజారాహిల్స్ పోలీసులతో పాటు ఈ కేసులో వాదించి, నిందితుడికి శిక్ష పడేలా చేసిన న్యాయాధికారులను తన కార్యాలయంలో అభినందించి వారికి మెమొంటో లతో సత్కరించారు.

## మే 1న జరిగే టెన్త్, ఇంటర్ ఓపెన్ పరీక్షను వాయిదా వేయాలి

### ఓపెన్ స్కూల్ డైరెక్టర్‌కు ఎఐఎస్ఎఫ్ విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్తః మే 1వ తేదిన జరిగే 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ పరీక్ష తేదిని వాయిదా వేయాలని అఃల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఓపెన్ స్కూల్ సొసైటీ డైరెక్టర్ శ్రీహరికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రెహమాన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్ మంగళవారం వినతిపత్రం సమర్పించారు. 2023 సంవత్సరానికి సంబంధించి 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ పరీక్షలు ఈ నెల 25 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సందర్భంగా మే 1న కూడా పరీక్షలను నిర్వహిస్తున్నారని వినతిపత్రంలో గుర్తు చేశారు. మే 1న ప్రపంచ కార్మికుల దినోత్సవం(మే డే) కాబట్టి.. ఆ రోజున జరిగే పరీక్షను మరొక తేదికి వాయదా వేయాలని ఓపెన్ స్కూల్ సొసైటీ డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. స్పందించిన డైరెక్టర్ పరిశీలిస్తామని చెప్పారని ఏఐఎస్ఎఫ్ నేతలు తెలిపారు.



## కొత్త జిల్లాల్లో జడ్‌పి జిపిఎఫ్ ఖాతాలు ప్రారంభించాలి

### పిఆర్ కార్యదర్శికి పిఆర్‌టియు ఎమ్మెల్సీ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన అన్ని జిల్లాల్లోనూ జడ్‌పి జిపిఎఫ్ ఖాతాలను ప్రారంభించాలని పీఆర్‌టీయూ టీఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌లు మంగళవారం పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 9 ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో జడ్‌పి జిపిఎఫ్ ఖాతాలు కొనసాగుతున్నాయని తెలిపారు. నూతనం ఏర్పాటైన 32 జిల్లాల వారీగా శాశ్వత ప్రాతిపదికన జిపిఎఫ్ ఖాతాలను ప్రారంభించాలని కోరారు. పీఆర్‌టీయూ టీఎస్ ప్రాతినిధ్యం మేరకు వెంటనే 32 జిల్లాల్లో నూతనంగా జడ్‌పి జిపిఎఫ్ ఖాతాలు ప్రారంభించాలని పంచాయతీరాజ్ కమిషనర్ మరియు సంబంధిత అధికారులకు పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఆదేశాలు జారీ చేసినట్టు సంఘం నేతలు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, శాఖ కార్యదర్శి సందీప్ కుమార్‌కు పీఆర్‌టీ యూ టీఎస్ నేతలు కృతజ 4తలు తెలిపారు. రాబోయే మే, జూన్ మాసాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సూమరు రూ. 700 కోట్ల పెండింగ్ బిల్లులను మంజూరు చేస్తామని ఆర్థిక శాఖ అధికారులు తెలిపినట్టు పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్‌రావు తెలిపారు.

## రైతులకు 90 శాతం సబ్సిడీపై సోలార్ పంప్‌సెట్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** సౌరశక్తిని ఉపయోగించి తక్కువ ఖర్చుతో పంప్‌సెట్ల ద్వారా పంటలను పండించుకునేందుకు రైతులకు అవకాశం కల్పిస్తూ కేంద్రం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రధానమంత్రి కుసుమ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రైతులకు సోలార్ పంప్‌సెట్లను అమర్చుకునేందుకు వీలుకల్పించింది. ఈ సోలార్ పంప్‌సెట్లను ఏర్పాటు చేసుకునేందుకు రైతులకు ప్రోత్సాహకం కల్పిస్తోంది. ఇందులో భాగంగా 90 శాతం వరకూ సబ్సిడీ ఇవ్వనుంది. ఇంధన మంత్రిత్వ శాఖ అధికారవర్గాల వివరాల ప్రకారం రైతులు తమ పొలాలకు నీటిని అందించేందుకు విద్యుత్ గొట్టపు బావులను వాడుతుంటారని, దీంతో తక్కువ ఖర్చుతో మెరుగైన సౌకర్యం కల్పించేందుకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించాయి. సోలార్ పంప్‌సెట్ల ఏర్పాటుకు ఇచ్చే 90 శాతం సబ్సిడీలో కేంద్ర ప్రభుత్వం 30 శాతం, రాష్ట్ర ప్రభుత్వాలు 30 శాతం, ఇతర ఆర్థిక సంస్థలు మరో 30 శాతం భరిస్తాయని, రైతు కేవలం 10 శాతమే చెల్లించాల్సి ఉంటుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు తెలిపాయి.

## కుల గణన చేపట్టకపోతే బిజెపిపై తిరుగుబాటు తప్పదు

### 16 ప్రతిపక్షాల మద్దతు కూడగట్టాం : ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** త్వరలో చేపట్టనున్న జనగణనలో కులగణన చేపట్టకపోతే బిజెపి ప్రభుత్వంపై బిసిల తిరుగుబాటు తప్పదని రాజ్యసభ సభ్యులు ఎంపి.ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ బిసి సంక్షేమసంఘం నిర్వహించిన చలోఢిల్లీ కార్యక్రమం పూర్తిగా విజయవంతమైందని కాంగ్రెస్ పార్టీతోపాటు 16ప్రతిపక్ష పార్టీల మద్దతు కూడగట్టామని చెప్పారు. కులగణన చేపడితేనే బిసిలకున్యాయం జరుగుతుందని తమ డిమాండ్లు పరిష్కరించకపోతే వచ్చే ఎన్నికల్లో బిజెపికి ఓటు వేయమని ఆయన తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఈమేరకు మంగళవారం కాచిగూడలో బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, ఏపీ బిసి సంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి కె.రాము సంయుక్త ఆధ్వర్యంలో బిసి సంఘాల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ కులాల వారిగా లెక్కలుత తీయాలని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీలు ప్రధానమంత్రికి లేఖ రాయడాన్ని స్వాగతిస్తాస్తున్నామన్నారు. అలాగే బిసిలకు రావాల్సిన వాటా ఇవ్వకపోతే దేశంలో బిసిల తిరుగబాటు తప్పదని ౼ దేశంలోని బిసిల జన్‌దన్‌ఖాతాలో 20లక్షల రూపాయలు జమచేయాలని డిమాండ్ చేశారు. అలాగే పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని ,బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ,క్రిమిలేయర్‌నుపూర్తిగా రద్దు చేయడంతోపాటు కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిసిసంఘాల నేతలు నీలా వెంకటేష్,పగడాల సుధాకర్, వేముల రామకృష్ణ, సి.రాజేందర్, జి.అనంతయ్య, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## నేటి నుంచి కరోనా బూస్టర్ డోస్ పంపిణీ

### ప్రకటించిన వైద్య, ఆరోగ్య శాఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** ప్రపంచంలోన కొన్ని దేశాలతోపాటు.. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం అయింది. నేటి(బుధవారం) నుంచి రాష్ట్రంలో కోవిడ్ బూస్టర్ డోస్ పంపిణీని చేపట్టాలని వైద్య, ఆరోగ్య శాఖ నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం టీకాల పంపిణీపై చేతులెత్తేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా రంగంలోకి దిగి 5 లక్షల కార్బేవ్యాక్స్ టీకా డోసులను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. నేటి నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల(పీహెచ్‌సీ)లు, యూపీహెచ్‌సీల్లో బూస్టర్ డోసులు అందుబాటులో ఉంచినట్టు పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ జి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. కోవిషీల్డ్, కోవాగ్జిన్ మొదటి, రెండు డోసులు తీసుకున్న వారు కూడా కార్బేవ్యాక్స్ బూస్టర్ డోసును తీసుకోవచ్చని తెలిపారు. కాబట్టి నేటి నుంచి ప్రారంభం అవుతున్న కోవిడ్ బూస్టర్ డోస్‌ను ఉపయోగించుకోవాలని శ్రీనివాసరావు సూచించారు.

## ఐపిఎల్ బెట్టింగ్ గుట్టురట్టు

### పోలీసుల అదుపులో ముగ్గురు.. ఆరుగురు నిందితులు పరార్

### 40 లక్షల నగదు స్వాధీనం.. సెల్‌ఫోన్‌లు సీజ్

**మొయినాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** మండలంలోని ఓ పామ్‌హౌస్‌లో జరుగుతున్న ఐపిఎల్ మ్యాచ్ బెట్టింగ్ గుట్టు రట్టుచేశారు, పక్కా సమాచారంతో మొయినాబాద్ మండల పోలీసులు ఎస్ఐ ప్రణేయ్‌తేజ్ రెడ్డి,



వారి బృందంతో దాడిచేయగా 9 మంది రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు సంబంధించిన వక్తులు గ్రూప్‌గా ఏర్పడి ఐపిఎల్ బెట్టింగ్ నిర్వహిస్తుండగా పట్టుబడ్డారు, మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామ రెవెన్యూలోగల ఎ.ఎస్. ఫామ్‌హౌస్‌లో బెట్టింగ్ ఆడుతున్న కొంత మంది వ్యక్తులను పట్టుకున్నారు, వీరి నుండి సెల్‌ఫోన్స్, నలభై లక్షల నగదును రికవరీ చేసుకున్నారు, మొత్తం 9మంది బెట్టింగ్ ఆటగాలు ఉండగా పోలీసులను చూసి అక్కడి నుండి ఆరుగురు తప్పించుకొని పారిపోయారు. ముగ్గురిని అదుపులోని తీసుకోని పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేస్తున్నారు, ఐపిఎల్ బెట్టింగ్ విషయమై శంషాబాద్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి, ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు.

## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం..

## జైల్లో ప్రవీణ్, రాజశేఖర్‌లను రెండోరోజు విచారించిన ఇడి

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) చంచల్‌గూడ జైల్లో వున్న ఇద్దరు కీలక నిందితులు ప్రవీణ్, రాజశేఖర్‌లను రెండవ రోజు మంగళవారం నాడు ఆరు గంటల పాటు సుదీర్ఘంగా విచారిం చింది. వీరిద్దరిని రెండు రోజుల పాటు విచారించేందుకు నాంపల్లి కోర్టు నుంచి అనుమతి పొందిన ఈడీ అధికారులు ఇందులో భాగంగా సోమవారం కూడా ఆరు గంట ల పాటు విచారించడం తెలిసిందే. మంగళవారం కూడా వీరిద్దరిని జైల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓ గదిలో ఈడీ అధికారులు విచారించారు. ఉదయం 11 గంటలకు మొదలైన ఈ విచారణ సాయంత్రం ఐదు గంటల వరకు సాగింది. మధ్యన అరగంట పాటు భోజన విరామం ఇచ్చారని సమాచారం.
టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో 40 లక్షల రూపాయలు చేతులు మారాయని ఈ కేసును విచారిస్తున్న సిట్ అధికారులు తేల్చిన సంగతి తెలిసిందే. ఇదే క్రమంలో మనీలాండరింగ్ కోణంలో ఈడీ అధి కారులు విచారణ చేబట్టి ప్రవీణ్, రాజశేఖర్‌లను భిన్న అంశాలపై ప్రశ్నించి సమాధానాలు సేకరించారని తెలిసింది. ఇదే కేసులో మంగళవారం నాడు ప్రవీణ్, రాజశేఖ ర్‌ల నుంచి ఈడీ అధికారులు వాంగ్మూలం తీసుకున్నారు. ఇదే కేసులో టిఎస్‌పిఎస్ సి సెక్షన్ ఆఫీసర్‌గా వున్న శంకర లక్ష్మీతో పాటు ఈ కేసుపై ఫిర్యాదు చేసిన సత్య నారాయణలను ఈడీ ఇంతకు ముందు విచారించడం తెలిసిందే. ఈ కేసులో శంకరల క్ష్మిని సిట్ అధికారులు సాక్షిగా పరిగణించారు. వీరిని ఈడీ అధికారులు సుధీర్ఘంగా విచారించి అనేక అంశంలపై సమాధానాలు రాబట్టారు. ఈ వివరాల ఆధారంగా రెండు రోజుల పాటు ప్రవీణ్, రాజ శేఖర్‌లను ఈడీ అధికారులు విచారించారు. వీరి ద్దరి విచారణపై ఈడీ అధికారులు నాంపల్లి కోర్టులో నివేదిక ఇవ్వనున్నారు.

## టిఎస్‌పిఎస్‌సి స్కాం జరిగి నెలన్నర.. ఒక్క సమీక్ష లేదు, మీటింగ్ లేదు: వైఎస్ షర్మిల

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి స్కాం జరిగి నెలన్నర దాటుతున్నా, ఇప్పటి వరకు ఒక్క సమీక్ష లేదు, మీటింగు లేదని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. మంగళవారం ఈ మేరకు ట్వీట్ చేశారు. గతంలో నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడినా, ఇప్పుడు పేపర్ లీకేజీలో నిరుద్యోగుల కష్టార్జితం నీటిపాలైనా దొరగారికి పటినంపు లేదన్నారు. టిఎస్‌పిస్‌సి బోర్డు అంగట్లో సరుకులు అమ్ముతున్నట్లు, క్వశ్చన్ పేపర్లు అమ్మకాలు పెట్టినీ ఈ సర్కారు సిగ్గురాదన్నారు. నిరుద్యోగుల పక్షాన గళమెత్తితే పిరికిపందలా, అధికార మదంతో పోలీసులు పంపిచడం జరుగుతుందన్నారు హౌజ్ అరెస్టు చేయించడం, ఇది మాత్రం చేతనైందన్నారు.

## ఎసిబి వలలో టిఎస్ఇడబ్ల్యుఐడిసి సైట్ ఇంజనీర్

**వికారాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని విద్యా మౌలిక వసతుల కల్పన (టిఎస్ఇడబ్ల్యూఐడిసి) శాఖలో సైట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రూ.5 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ సంఘటన వికారాబాద్ జిల్లాలో మంగళవారం చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ సూర్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం..వికారాబాద్ జిల్లా నవాబ్ పేట మండలం మాదారం గ్రామం ప్రాథమిక పాఠశాలలో మన ఊరు-మనబడి కింద నిధులు మంజూరు అయ్యాయి. సంబంధిత పనిని సివిల్ కాంట్రాక్టర్ ముష్టి ప్రభు కొన్ని రిపేరింగ్ పనులు నిర్వహించాడు. ఇట్టి పనులకు సంబంధించి ఎస్టిమేషన్ వేయడానికి గాను సైట్ ఇంజనీర్ ఇర్ఫాన్ ఇదివరకే రూ.51 వేలు లంచం తీసుకున్నాడు. అంతటితో ఆగకుండా మరికొంత డబ్బు కావాలని గత కొన్ని రోజులుగా కాంట్రాక్టర్ ప్రభుపై ఒత్తిడి తేవడంతో చేసేదేమిలేక చివరికి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముందు గల పరిగి రోడ్డులో ప్రభు నుండి రూ.5 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామని ఏసీబీ డిఎస్పి సూర్యనారాయణ తెలిపారు. విచారణ ముగిసిన అనంతరం బుధవారం ఏసీబీ కోర్ట్ లో హాజరు పరుస్తామని, తదనంతరం చంచల్‌గూడ జైల్ కు తరలిస్తామని అన్నారు. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే 1064 నెంబరుకు పిర్యాదు చేయవచ్చని సూచించారు. అవినీతి లేని సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన పేర్కొన్నారు.

## కల్తీ ఐస్‌క్రీం తయారీదాయుల ఆటకట్టు

- పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- రూ.29 లక్షల విలువైన ఐస్‌క్రీంలు, ఇతర రసాయనాలు స్వాధీనం

**వికారాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** కల్తీవ్యాపారులపై జిల్లా టాస్క్‌ఫోర్సు పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. దీంతో జిల్లా పోలీసులపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇందులో భాగంగానే వికారాబాద్ జిల్లాలో కల్తీ ఐస్‌క్రీం లు తయారు చేస్తున్న కంపెనీలపై దాడులు చేసి, సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకున్న సంఘటన వికారాబాద్ జిల్లాలో మంగళవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. వికారాబాద్ పట్టణంలోని మణికంఠ ఐస్‌క్రీం ఫ్యాక్టరీలో కల్తీ ఐస్‌క్రీం లు తయారు చేస్తున్నారని సమాచారం రావడంతో జిల్లా టాస్క్‌ఫోర్సు పోలీసులు స్థానిక సీఐ, పోలీసుల సహకారంతో దాడులు నిర్వహించారు. మణికంఠ ఐస్‌క్రీం ఫ్యాక్టరీలో శివం అనే రసాయన పదార్థాన్ని ఐస్‌క్రీం తయారీలో వినియోగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ రసాయన పదార్థం ఆరోగ్యానికి హానికరమైనదని, ఇలాంటి రసాయనాలు వినియోగించకూడదని నిబంధన ఉన్నప్పటికీ నిర్వాహకుడు అర్వా రామక్రిష్ణ ఈ రసాయనంతో ఐస్‌క్రీం తయారు చేస్తున్నాడని ఎస్పీ తెలిపారు. ఎన్నెపల్లి చౌరస్తాలోని ఏ.కె ఐస్‌క్రీం ఫ్యాక్టరీ లో యజమాని ఆవేష్‌ఖాన్ సైతం కల్తీ ఐస్‌క్రీం తయారు చేస్తున్నట్లు సమాచారం తెలుసుకుని దాడులు నిర్వహించడం జరిగిందని, ఇట్టి ఫ్యాక్టరీకి ఐస్‌క్రీం తయారీకి సంబంధించి ఎలాంటి అనుమతులు సైతం లేవని ఎస్పీ వివరించారు. పరిగి పట్టణంలోని మహా ఐస్‌క్రీం ఫ్యాక్టరీని తనిఖీ చేయగా, పెద్ద ఎత్తున రసాయనాలతో ఐస్‌క్రీంలు తయారీ చేస్తున్నట్లు గుర్తించాము. సంబంధిత యజమాని కమర్తి రమేశ్ ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే ఐస్‌క్రీం ఫ్యాక్టరీ నడుపుతున్నట్లు విచారణలో తేలిందని ఎస్పీ తెలిపారు. పరిగి మండలం సయ్యద్‌మల్కాపూర్ గ్రామంలోని శ్రీ దుర్గా ఐస్‌క్రీం ఫ్యాక్టరీని తనిఖీ చేయగా హానికరమైన రసాయనాలతోనే కల్తీ ఐస్‌క్రీయం తయారు చేస్తున్నారు. తాండూరు పట్టణంలోని సోనూగీత ఐస్‌క్రీం ఫ్యాక్టరీ, రాయల్ ఐస్‌క్రీం ఫ్యాక్టరీలను తనిఖీ చేయగా, కల్తీ ఐస్‌క్రీం లు తయారు చేస్తున్నట్లు నిర్ధారించడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు. ధనార్జనే ధ్యేయంగా హానికరమైన రసాయనాలతో ఐస్‌క్రీం లు తయారీ చేస్తున్న 6 మంది ఐస్‌క్రీం ఫ్యాక్టరీ యాజమానులైన అర్వా రామక్రిష్ణ, ఆవేష్ ఖాన్, కమర్తి రమేష్, కావలి శ్రీకాంత్, ఎండి.అప్సర్, ఎండి.వాహెద్ లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. వారి వద్ద నుంచి రూ.29 లక్షల విలువైన ఐస్‌క్రీం, ఇతర రసాయనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. కల్తీ ఐస్‌క్రీం తయారీదారుల ఆటకట్టించిన జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ వెంకటేశంను, వారికి సహకరించిన స్థానిక పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ మురళీధర్, వికారాబాద్ డీఎస్పీ సత్యనారాయణ, వికారాబాద్ సీఐ టంగుటూరు శ్రీను, పరిగి సీఐ వెంకట్రామయ్య, తాండూరు పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి

## ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముతున్న ప్రధాని మోడీకి గుణపాఠం చెప్పాలి

- ప్రజాచైతన్య యాత్రలో సిపిఐ జాతీయ నాయకుడు : చాడ వెంకటరెడ్డి

**కొమురవెల్లి, ఏప్రిల్ 18, ప్రభాత వార్త :** నిత్యావసర సరుకుల ధరలతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా అమ్ముతున్న బిజెపి ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. బిజెపికి హఠావో దేశ్‌కీ బచావో అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా సీపీఐ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మంగళ వారం కొమురవెల్లి మండల కేంద్రానికి చేరుకుంది. నాయకులు ఘనస్వాగతం పలికారు. కొమురవెల్లి మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద జరిగిన యాత్రలో అయన పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బి.అర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగ అమలుకాడం లేదన్నారు. ప్రధాని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. కేంద్రం బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసీ, విద్యుత్ వంటి సంస్థలను ప్రైవేటీకరణ చేస్తుందాన్నరు. పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించకుండా సామాన్య ప్రజలపై కేంద్రం భారం మోపుతుందన్నారు. బిజెపి అధికారంలోకి రావడానికి మతోన్మాద రాజకీయాలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. పల్లె పల్లెకు సీపీఐ ప్రజల వద్దకు సీపీఐ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకొని భవిష్యత్‌లో బలమైన ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఎఐఎస్ఎఫ్ నాయకులు మంద పవన్, సదానందం, మల్లేష్, కణికంఠరెడ్డి, అశోక్, బాల్‌మోహన్, భూమయ్య, లక్ష్మణ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





ప్రజాచైతన్య యాత్రలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

## గురుకుల పోస్టుల వన్‌టైం రిజిస్ట్రేషన్‌లో సమస్యలు పరిష్కారం

### సంక్షేమ గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** సాంక్షేమ గురుకులాల్లో జూనియర్, డిగ్రీ లెక్చరర్లు, లైబ్రేరియన్, ఫిజికల్ డైరక్టర్ తదితర పోస్టుల ఖాళీ భర్తీకి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు వన్ టైం రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని గురుకుల రిక్రూట్ మెంట్ బోర్డు స్పష్టం చేసింది. దీంతో పలువురు అభ్యర్థులు వన్ టైం రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రయత్నాలు చేశారు. అయితే సాంకేతిక సమస్యలు తలెత్తి వన్ టైం రిజిస్ట్రేషన్‌కు అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు వెంటనే చర్యలు చేపట్టింది. అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా సమస్యను పరిష్కరించినట్లు వెల్లడించింది. అలాగే వన్ టైం రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఎలాంటి గడువు విధించ లేదని స్పష్టం చేసింది.



## స్కూలు బస్సు అందచేసిన ఎల్ఐసి

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**ఎల్ఐసీ జోనల్ మేనేజర్ ఎల్కె శ్యాంసుందర్ స్కూలు బస్సును అందజేశారు. ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ తరపున చంద్రాయన్‌గుట్టలోని కరుణశ్రీ సేవా సమితికి ఈ బస్సును అందించారు. ప్రతీ రోజూ అనాథ పిల్లలను రవాణా చేయడానికి ఉపకరించే ఈ బస్సును ఎల్ఐసీ సమకూర్చింది. ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ సామాజిక అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ ఈ ఫౌండేషన్‌ను 2006లో స్థాపించబడిందన్నారు. ఆసుపత్రులు, పాఠశాల భవనాలు, తరగతి గదులు, గ్రంథాలయాలు వంటి వాటిని సమకూర్చుతోంది. అలాగే గిరిజన ప్రాంతాల్లోని పిల్లలకు వసతి గృహాలు, వృత్తి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం, విభిన్నమైన సామర్థ్యాలు కలిగిన వ్యక్తులు, జీవనోపాధి కల్పన కోసం మహిళా సాధికారత, మౌలిక సదుపాయాలను కల్పించడం వంటి కార్యక్రమాలను చేపడుతోంది. ఈ కార్యక్రమంలో సీనియర్ డిఎం రాజీవ్ బిశ్వాస్, సంస్థ అధ్యక్షులు కె సత్యమూర్తి, సెక్రటరీ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో బిసిల కులగణన చేయండి

### బిజెపి నేతలు లక్ష్మణ్, బండి సంజయ్‌లకు పొన్నం ప్రభాకర్ లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**జాతీయ స్థాయిలో బిసిల కులగణన చేయాలని, ఈవిషయంలో రాష్ట్ర ఎంపిలు డా.లక్ష్మణ్, బండి సంజయ్‌లు ప్రధాని మోడిని ఒప్పించాలని కాంగ్రెస్ సీనియర్ నేత పొన్నం ప్రభాకర్ వారికి సూచించారు. ఈ మేరకు వారికి లేఖ రాసారు. బిజెపి మూల సూత్రంలోనే చిట్టచివరి మనిషికి సమన్యాయం అటూ మోడి మొదటి నుంచి చెప్తున్న న్యాయం అన్నారు. నాటి జనసంఘ్ నాయకులు, బిజెపి మూల సిద్దాంత కర్త అయిన శ్యాంప్రసాద్ ముఖర్జీ బోధనలకు ఒకసారి గుర్తుచేసుకోవాలన్నారు. కోట్లాది మంది బిసిలు తామెంతో, తమకు ఎంతో తేల్చాలని డిమాండ్‌చేస్తున్నారని, ఈ విషయంలో రాష్ట్ర బిజెపి నాయకత్వం, ఓబిసి జాతీయ నాయకులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, మోడిని ఒప్పించాలని లేఖలో పేర్కొన్నారు.

## టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజిపై సిబిఐ విచారణ జరిపించాలి

### అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన సత్యాగ్రహ ధర్నాలో పలువురు వక్తల డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** టిఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజిపై తక్షణమే సీబీఐకు అప్పగించాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పలువురు నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం అఃలపక్షం ఆధ్వర్యంలో టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీని నిరసిస్తూ సత్యాగ్రహ ధర్నా నిర్వహించారు. తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం



**అఖిలపక్ష ధర్నాలో అభివాదం చేస్తున్న టిజెఎస్ చీఫ్ ప్రొ.కోదండరామ్ తదితరులు**

అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాను రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి ప్రారంభించగా కాంగ్రెస్ మాజీ ఎంపీ మల్లురవి, ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్, ప్రజా గాయకుడు గద్దర్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు, ఆమ్‌ద్మీ నేత డాక్టర్ సుధాకర్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.గోవర్ధన్, చలపతిరావు, రంగారావు తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కోదండరాం మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్, సెక్రటరీ, బోర్డ్ మెంబర్‌లను తొలగించి, కొత్త బోర్డు ఏర్పాటుచేసి పరీక్షలు నిర్వహించాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల ఆలోచన చేయాలని, పేపర్ లీకేజీ వల్ల నష్టపోయిన నిరుద్యోగులకు ఒక్కొక్కరికి లక్షరూపాయల పరిహారం అందివ్వాలని డిమాండ్ చేశారు. పేపర్ లీక్‌పై ఎమ్మెల్యేలను, మంత్రులను నిలదీయాలని, ప్రభుత్వ నిర్ణయం కోసం వారం రోజులు ఎదురు చూసి న్యాయం జరగకపోతే పోరాటం ఉధృతం చేద్దామని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ తెలంగాణ నిరుద్యోగులకు, విద్యార్థులకు చాలా అన్యాయం జరిగిందని, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ లో తప్పు చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి, నిరుద్యోగులకు న్యాయం చేయకపోతే ఎమ్మెల్యేలు, ఎంపీల ఇండ్ల దగ్గర ధర్నాలు నిర్వహించి, నిర్భంధం చేస్తామని హెచ్చరించారు.

# మంత్రుల ఫాంహౌజ్‌లపై శ్వేతపత్రం విడుదల చేయాలి

### బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు



**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫాంహౌజ్ కట్టుకున్నారని, మంత్రులు కూడా సిఎంను అనుసరించి విలాసవంతమైన ఫాంహౌజ్‌లను కడుతున్నారని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆరోపించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. జీతాలు, ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న వివరాలు బయటపెట్టి ఫాంహౌజ్‌లు కట్టుకుంటున్న మంత్రులను సూచించారు. అగ్రి, హార్టికల్చర్‌లోనే తీసుకుని వ్యవసాయ శాఖ మంత్రి ఫాంహౌజ్‌లో తోటలు పెట్టుకున్నారన్నారు. వనపర్తి జిల్లా చందూరులో 165 ఎకరాల ఫాంహౌజ్‌కు కాంపౌండ్ కట్టుకున్నారన్నారు. కృష్ణానదిని ఆక్రమించుకుని గోడ కట్టారన్నారు. ఫాంహౌజ్‌లో మూడున్నర ఎకరాల్లో సిసి రోడ్డువేశారన్నారు. అక్కడిదాకా తహశీల్దార్ ఆఫీసులు కాలిపోయాయని, మంత్రి ఫాంహౌజ్ కట్టుకున్న మానవ పాడు మండల తహశీల్దార్ ఆఫీసు అక్టోబర్ 21, 2021వ సంవత్సరంలో కాలిపోయిందన్నారు. 80 ఎకరాలు కొనుక్కొని 165 ఎకరాల్లో ప్రహరి కట్టారన్నారు. ప్రభుత్వ భూములను ప్రైవేట భూములుగా మార్చుకునేందుకేనా ధరణి తీసుకుని వచ్చారన్నారు. గట్టుకాడిపల్లి వెంకటేశ్వరస్వామి దేవలయానికి వచ్చి సెంట్ భూమి కబ్జా చేయలేదని, తహశీల్దార్ ఆఫీసు దగ్ధం వెనుక ప్రభుత్వ ప్రమేయం లేదని వ్యవసాయ శాఖ మంత్రి ప్రమాణం చేయాలని రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. బిసి, ఎస్సీ, ఎస్టీలకు ఒక న్యాయం, అగ్రకులాలకు ఒక న్యాయమా అంటూ ప్రశ్నించారు. గతంలో ఇద్దరు మంత్రులపై చర్యలు తీసుకున్న సిఎం కెసిఆర్ వ్యవసాయ శాఖ మంత్రిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మంత్రుల ఫాంహౌజ్‌లపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## నీటి పారుదల శాఖ భూముల్లో పచ్చదనం పెంపునకు కార్యాచరణ రూపొందించాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా వచ్చే హరితహారంలో నీటి పారుదల శాఖ భూముల్లో మొక్కలు నాటే కార్యక్రమంలో పచ్చదనం పెంపు కోసం కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులకు సూచించారు. మంగళవారం హరితహారం సన్నాహక ఏర్పాట్లపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో బిఆర్‌కెఆర్ భవన్‌లో సమీక్షించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సూచన మేరకు నీటి పారుదల శాఖ పరిధిలో ఖాళీగా ఉన్న అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలన్నారు. చక్కటి పచ్చదనం పెంపుతో పాటు, సమీప గ్రామాల ప్రజలకు స్వచ్ఛమైన ఆక్సిజన్, ఫల సహాయం అందేలా సంపద వనాలను సృష్టించాలని సాగునీరు, పంచాయతీరాజ్, అటవీశాఖ అధికారులకు చీఫ్ సెక్రటరీ కోరారు.



మూడు శాఖల క్షేత్రస్థాయిలో అధికారులతో జిల్లాల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, స్థలపరిశీలన, స్థానికంగా అనుకూలతు కలిగిన చెట్ల జాతులను గుర్తించాలన్నారు. మొక్కలు నాటిన తరువాత వాటి రక్షణ చర్యలకు కూడా ముందస్తు ప్రణాళిక ఉండాలన్నారు.

ఇరిగేషన్ ప్రాజెక్టు దగ్గర, కాలువల వెంట ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించటంలో పాటు, రక్షణ చర్యలు చేపట్టి, అన్ని కాలువల వెంటన ఎమెన్యూ ప్లాంటేషన్ చేయాలన్నారు. అందుబాటులో ఉన్న చోట బ్లాక్ ప్లాంటేషన్ చేపట్టాలని సమీప గ్రామాల ప్రజలు, రైతుల సహకారం కూడా తీసుకోవాలన్నారు. ఒకసారి నాటిన మొక్కలు మంచి ఎదుగుదలతో పెరిగేలా చర్యలు తీసుకోవాల్సి న బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇప్పటి వరకు శాఖ పరిధిలో ప్రాంతాల వారీగా ప్రణాళిక బద్ధంగా రానున్న హరితహారంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సిఎస్ సూచించారు. అటవీభూముల్లో చేపట్టిన హరితవనాల్లో మొక్కలు నాటే కార్యక్రమం పురోగతిని కూడా సమీక్షించారు. రానున్న సీజన్‌లో అన్ని హరితవనాల్లో టార్గెట్ పూర్తికావాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పిసిసిఎఫ్, హెచ్‌ఓఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్, పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్‌సుల్తానియా, కమిషనర్ ఎం.హన్మంతు, స్పెషల్ కమిషనర్ విఎన్ఎస్‌వి ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ఉప్పల్ మ్యాచ్‌లో చేతులెత్తేసిన సన్‌రైజర్స్

### 14 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ గెలుపు

**హైదరాబాద్, ఏప్రిల్ 18 :** ఐపిఎల్ 2023 సీజన్‌లో 25వ మ్యాచ్‌గాజరిగిన ఉప్పల్‌మ్యాచ్ రసవత్తరంగా సాగింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ ముంబయి ఇండియన్స్ జట్ల మధ్య జరిగిన ఈమ్యాచ్‌లో ముంబయిజట్టు 14 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ముంబయి ఇండియన్స్ ఐదు వికెట్ల నష్టానికి 192 పరుగులుచేసి ఆరెంజ్ ఆర్మీకి 193 పరుగుల లక్ష్యం విధించింది కాగా ఛేదనలో 178 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీనితో ముంబయి జట్టు 14 పరుగుల తేడాతో గెలిచి హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసింది. సొంతగడ్డపై హైదరాబాద్ జట్టు చేతులెత్తేసింది. తొలుత బౌలర్లు నిరాశపరచడంతో ముంబయి మెరుగైన స్కోరు చేసింది. ఆ తర్వాత ఛేదనలో కూడా ఆరెంజ్ బ్యాటర్లు చేతులెత్తేసారు. మ్యాచ్ లో టాస్ ఓడి బ్యాటింగ్‌చేసిన ముంబయి ఇండియన్స్ టీమ్ ఐదు వికెట్ల నష్టానికి 192 పరుగులుచేసింది. టీమ్‌లో కామెరూన్‌గ్రీన్ 64 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 40 బంతుల్లో ఆరుఫోర్లు, రెండు సిక్స్‌లతో అర్థసెంచరీ సాధించగా చివరిలో తిలక్‌వర్మ 37 పరుగులుచేసాడు. 17 బంతుల్లో రెండుఫోర్లు, నాలుగు సిక్స్‌లతో హిట్టింగ్‌చేసి అదరగొట్టాడు. కానీ ఓపెనర్లు రోహిత్‌వర్మ 18 బంతుల్లో ఆరు ఫోర్లతో 28 పరుగులుచేసాడు. ఇషాన్‌కిషన్ 31 బంతుల్లో 38 పరుగులుచేసాడు. మూడుఫోర్లు, రెండు సిక్స్‌లతో నిరాశపరిచారు. అలాగే టిమ్‌డేవిడ్ 11 బంతుల్లో 16 పరుగులుచేసాడు. రెండుఫోర్లు కూడా చేసినా బ్యాటింగ్‌లో తేలిపోయాడు. సన్‌రైజర్స్ బౌలర్లలో మార్కో జాన్సెన్ రెండు వికెట్లు, భువనేశ్వర్‌కుమార్, నటరాజన్, ఒక్కో వికెట్‌తీసారు. ఇక ఛేదనలో సన్‌రైజర్స తొలినుంచే చేతులెత్తేసింది. గతమ్యాచ్‌లోసెంచరీతో మెరిసిన హ్యారీబ్రూక్ తొమ్మిదిపరుగులకే ఔట్ అయ్యాడుకాసేపటికే రాహుల్‌త్రిపాఠి ఏడుపరుగులతో పెవిలియన్‌కు చేరాడు. ఈదశలోక్రీజులోకి వచ్చిన కెప్టెన్ మకక్రమ్ 22 పరుగులతో జట్టును ఆదుకోవాలనిచూసినా వీలుకాలేదు.



అయితే మరో ఎండ్‌లో ఉన్న మయాంక్ అగర్వాల్ నెమ్మదిగా ఆడుతుండటంతో మార్‌క్రమ్ భారీ షాట్లకు వ ఎళ్లాడు. ఈ క్రమంలోనే ఔట్ అయ్యాడు. అయితే హెన్రిచ్ క్లాసెన్ ఉన్నంతసేపు సన్‌ట్రైజర్స్ ఈజీగా గెలుస్తుందని భావించారు. అయితే పియూష్ చావ్లా బౌలింగ్‌లో రెండు సిక్సర్లు రెండుఫోర్లు బాది అదే ఓవర్‌లో ఔట్ అయాట్యడు. ఇక చివరిలో సమద్, వాషింగ్టన్‌సుందర్‌లు సైతం విఫలం అయ్యారు. చివరి ఓవర్‌లో 20 పరుగులు అవసరం కాగా అర్జున్ టెండూల్కర్‌కు రోహిత్ బంతిని ఇచ్చాడు. తన ఆఖరి ఓవర్‌లో కేవలం ఐదుపరుగులుమాత్రమే ఇచ్చి ఒక వికెట్‌తీసాడు. మ్యాచ్‌లో లోకల్‌బాయ్ తిలక్‌వర్మ రెచ్చియపోయాడు. వచ్చీరావడంతో సిక్సర్ల వర్షంకురిపించాడు. స్పిన్, పేస్ ఇలా ప్రతిబౌలింగ్‌లోనూ బౌండరీల వర్షం కురిపించాడు. తిలక్‌వర్మ ఉన్నంతసేపూ గ్రీన్‌ప్రేక్షకపాత్రకే పరిమితం అయ్యాడు. అయితే భువనేశ్వర్‌కుమార్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు యత్నించి క్యాచ్‌ఔట్ అయ్యాడు. 57 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. చివరిలోగ్రీన్‌ధాటిగా ఆడటంతో ముంబయి ఇండియన్స్ 192 పరుగుల మార్కు సాధించింది.

## 21న కెజిబివిల సిబ్బంది టెర్మినేషన్

### 25న తిరిగి 2023-24 యేడాదికి తిరిగి ప్రెష్ అగ్రిమెంట్

### ఉత్తర్వులిచ్చిన పాఠశాల విద్య డైరెక్టర్

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్రంలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల(కేజీబీవీ)ల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందిని 2022-23 విద్యా సంవత్సరంలో ఈ నెల 21న ఈ ఏడాదికి సంబంధించిన అగ్రిమెంట్ ముగియనుండటంతో టెర్మినేషన్ చేస్తున్నట్టు పాఠశాల విద్య డైరక్టర్ ప్రకటించారు. ఈ నెల 25న 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన అగ్రిమెంట్‌ను తిరిగి ప్రెష్‌గా ఓట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా చేసుకోవాల్సి ఉంటుందని ఉత్తర్వులో పేర్కొన్నారు. కొత్తగా 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన నప్రెష్ అగ్రిమెంట్‌ను మూడు రోజుల్లో చేసుకోవాల్సి ఉంటుందని ఉత్తర్వులో స్పష్టం చేశారు. కేజీబీవీల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది 2023-24 సంవత్సరంలో అగ్రిమెంట్‌కు సంబంధించి సమగ్ర శిక్ష నిబంధనల మేరకు.. ప్రస్తుతం అమలు జరుగుతున్న ప్రొసిజర్ మేరకు తిరిగి కొత్తగా ప్రెష్ అగ్రిమెంట్‌ను చేసుకోవాలని సూచించారు. ఈ కొత్త అగ్రిమెంట్ ఏడాది పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు.

### పంచాయతీరాజ్ అవార్డులు తెలంగాణకే కాదు

## దేశంలో అన్ని రాష్ట్రాలకు ఇచ్చారు

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్



**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ జాతీయ అవార్డుల విషయంలో తెలంగాణతో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాలన్నింటికి ఇచ్చారని, తెలంగాణాకు ఎక్కువ రావడం వాస్తవం అని మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రభాకర్ మాట్లాడారు. పంచాయతీరాజ్ అవార్డులు కెసిఆర్ పాలనకు, పనితీరుకు కెసిఆర్ నిర్ణయాల అమలుకు అవార్డులు వచ్చినట్లుగా మంత్రులు డబ్బాలు కొడుతున్నారన్నారు. ఈ అవార్డులు కెసిఆర్ పాలనకు, పనితీరుకు, నిర్ణయాలకు అమలుకు సంబందించిన విషయంలో గ్రామాలకు వచ్చిన అవార్డులు కాదన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి దేశంలోని నగరాల నడుము గ్రామపంచాయతీలకు నడుమ పోటీ ఉండాలని, దీంతో పాటు గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి కేంద్రం తీసుకున్నటవంటి నిర్ణయాలు అమలుకు సంబంధించినటువంటి విషయంలో కేంద్రం నేరుగా 73,74 రాజ్యాంగ సవరణ తరువాత విధులు, నిధులు నేరుగా ఆ గ్రామపచాతీలకు ఇస్తున్న నేపథ్యంలో ఆ గ్రామపంచతీల పనితీరు అన్నారు. పరిపాలన, అక్కడ ఉన్న అధికారి, ఎన్నికైన సర్పంచ్ పాలన, పరిపాలన, కింది స్థాయిలో జరుగుతున్నటువంటి వ్యవహారాలపైన ఇచ్చినటువంటి అవార్డులు అన్నారు. ఆ ప్రకారంగానే జాతీయ స్థాయిలో అవార్డులు ఎంపిక జరిగి, ఆ ప్రకారంగానే ఇచ్చారంటూ మనవి చేసుకుంటూ ఈ అవార్డులు సర్పంచులు, అధికారుల పని తీరుకు వీటిని సమన్వయం చేసినటవంటి డిఆర్‌డిఏకు సంబందించినటువంటి కలెక్టర్ పనితీరుకు అర్థం పడుతుందన్నారు. మన రాష్ట్రం మాత్రం రాజకీయంగా దీన్ని తమ ఖాతాలో వేసుకోవాలని, ఇదేదో ముఖ్యమంత్రి కలలు కన్నటువంటి పల్లె వెలుగు, పల్లె ప్రగతి ద్వారా పొందినట్లుగా ప్రచారం చస్తున్నారన్నారు. ఇది పూర్తిగా అవాస్తవం అన్నారు.

## ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మూసివేత కుట్రలను అడ్డుకుంటాం

### వినోద్‌కుమార్‌తో ఫ్యాక్టరీ జెఎసి నాయకుల భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 18:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుంచి పబ్లిక్ సెక్టార్ యూనిట్స్(పిఎస్‌యు) ప్రైవేటీకరణ పరంపర కొనసాగుతోందని, చివరికి దేశానికి రక్షణ కల్పించే రక్షణ శాఖకు కూడా ప్రైవేటీకరణ గండం తప్పడం లేదని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైఎస్ ఛైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ పరిరక్షణ జేఏసీ నాయకులు వినోద్‌కుమార్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ లాభాల బాటలో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా ప్రైవేటీకరణ చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు. మేకిన్ ఇండియా ముసుగులో పిఎస్‌యులను ప్రైవేటు బాట పట్టిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ వైఖరి ఏమాత్రం సరికాదని వినోద్‌కుమార్ అన్నారు. మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీకి వర్క్ ఆర్డర్ ఇవ్వకుండా సిక్ యూనిట్‌గా చిత్రీకరించి మూసి వేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని,ఈ కుట్రలను తిప్పి కొడతామని వినోద్‌కుమార్ అన్నారు. మెదక్ ఆర్డినెన్స్‌ను ఫ్యాక్టరీలో యుద్ధ ట్యాంకర్స్,బుల్లెట్ ప్రూఫ్,ల్యాండ్ మైన్స్ ప్రూఫ్ వాహనాలు,లాంచర్స్ వంటి దేశ రక్షణ కోసం కీలక ఉత్పత్తులు తయారవుతాయని వినోద్‌కుమార్ పేర్కొన్నారు. మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీకి వర్క్ ఆర్డర్ ఇవ్వాలని, ఈ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న సుమారు మూడున్నర వేల మంది ఉద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడటం మానుకోవాలని వినోద్‌కుమార్ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## రఘునందన్ ఆరోపణలు రాజకీయ దురుద్దేశంతో చేసినవే: మంత్రి నిరంజన్

>> తాను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తా, లేకుంటే అసత్య ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే తన పదవికి రాజీనామా చేయాలన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో అగ్నిప్రమాదం ఘటన ఈ భూములకు ముడిపెట్టడం నీచపు ఆరోపణ. రికార్డులు మండల స్థాయిలోనే కాదు, జిల్లా స్థాయి,సిసిఎల్‌ఏలో కూడా ఉంటాయని, నిజాలు తెలుసుకోకుండా రాజకీయ దురుద్దేశంతో చేసిన ఆరోపణలకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## హైదరాబాద్‌లో బోర్డు తిప్పేసిన సాఫ్ట్‌వేర్ సంస్థ

>> 9 నెలల పాటు ట్రైనింగ్ ఉంటుందని చెప్పి దాదాపు 700మంది ఉద్యోగులను ఎంపిక చేసింది. ఎంపికైన విద్యార్థులు గతకొన్ని నెలలుగా గచ్చిబౌలిలోని ఇన్సోసి సాఫ్ట్‌వేర్ సంస్థలో మూడు బ్యాచ్‌లుగా ట్రైనింగ్ తీసుకుంటూ స్థానికంగా ఉన్న ప్రైవేటు హాస్టళ్లలో నివాసం ఉంటున్నారు. కంపెనీలో డేటా సైంటిస్ట్, మెషిన్ లెర్నింగ్ విభాగాల్లో ట్రైనీలుగా పనిచేస్తున్నారు. ఒక్కో బ్యాచ్‌కు 40 నుంచి 60మంది చొప్పున వారానికి రెండు క్లాసులు తీసుకుంటున్నారు. కాగా ట్రైనింగ్ మొదటి నెలలోనే ఇందులో 60మంది ఉద్యోగుల పేరుతో ఒక్కక్కరి మీద 4లక్షలు, మరో 50మంది ఉద్యోగుల పేరుతో ఒక్కక్కరి మీద 10 లక్షల చొప్పున ఇన్సోసీ సంస్థ ప్రైవేటు బ్యాంకుల్లో లోన్లు తీసుకుంది. మరోవైపు ఉద్యోగులకు ప్రతినెల మొదటివారంలో స్టైఫండ్ పేరుతో ఇన్సోసీ సంస్థ 10వేల రూపాయలను అకౌంట్లలో జమ చేయగానే, వెంటనే లోన్ల పేరుతో ప్రైవేటు బ్యాంకులు సదరు డబ్బును కట్ చేసుకుంటున్నాయి. ఓవైపు ఈ విషయమై ఉద్యోగులు సంస్థ ప్రతినిధుల వద్ద ఆందోళన వ్యక్తం చేస్తుండగా, ప్రతిసారి ఏదో సాకుతో సంస్థ ప్రతినిధులు కాలం వెళ్లబుచ్చారు. తాజాగా ఇన్సోసీ సంస్థలో ట్రైనింగ్ పూర్తయిన, ప్రస్తుతం ట్రైనింగ్ తీసుకుంటున్న ఉద్యోగులకు పింక్ మెయిల్ పిడుగు పడింది. ఇన్సోసీ సంస్థ తమ వద్ద ప్రాజెక్టులు లేవని, అందరు ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నామంటూ మెయిల్స్ పెట్టడంతో వందల మంది ఖంగుతిన్నారు. తమ పేరుతో తీసుకున్న లోన్లను క్లియర్ చేసి ఎన్‌ఓసీ ఇవ్వాలని, ట్రైనింగ్ సర్టిఫికేట్, ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికేట్లు అందజేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వందలాది ఉద్యోగులు గచ్చిబౌలి కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయకపోతే ఆందోళన మరింత ఉద ృతం చేస్తామని ఉద్యోగులు హెచ్చరించడంతో ఇన్సోఫీ సీఈఓ దక్షిణామూర్తి ఉద్యోగులతో చరి ్చంచారు. తమ వద్ద ప్రాజెక్టులు లేని కారణంగా ఉద్యోగులను తొలగిస్తున్నామని, ఉద్యోగుల మీద తీసుకున్న లోన్లను క్లియర్ చేసి ఎన్‌ఓసి అందజేస్తామని, ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికేట్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. కాగా సాఫ్ట్‌వేర్ సంస్థ బోర్డు తిప్పేసిన వైనంపై తమకు ఉద్యోగుల నుంచి ఎటువంటి పిర్యాదు అందలేదని, పిర్యాదు అందితే చర్యలు తీసుకుంటామని రాయదుర్గం పోలీసులు తెలిపారు.

# కేంద్రం, కోర్టు నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు

- బాధ్యులపై చర్యలు తీసుకోండి
- నిర్మల్‌లో వృత్తినైపుణ్య శిక్షణ కేంద్రానికి స్థలం కేటాయిస్తే ఈద్గా నిర్మాణం చేపడుతున్నారు
- సిఎం కెసిఆర్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ లేఖ



**హైదరాబాద్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** నిర్మల్ పట్టణంలో వృతి నైపుణ్య శిక్షణా కేంద్రం కోసం కేటాయించిన అటవీ భూమిని చట్ట విరుద్దంగా ఈద్గా నిర్మాణం కోసం కేటాయించిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ లేఖ రాసారు. నిర్మల్ జిల్లా చించోలి గ్రామంలోని సర్వేనెంబరు. 543,544,969లోని అటవీ భూమిని వృత్తి విద్యా నైపుణ్యాల అభివృద్ధి కోసం కేటాయించాలనే రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థన మేరకు సుమారు 3373 హెక్టార్ల అటవీ భూమిని రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తూ ఆమోదం తెలిపిందన్నారు. ఆయా అటవీ భూములను సైతం డీ నోటిఫై చేసిందన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం, అటువంటి భూమిని మీ స్వార్థ రాజకీయాల కోసం ఈద్గా ప్రార్థనాల కోసం కేటాయించడం చట్ట విరుద్ధం అన్నారు.

ప్రజా ఉపయోగ కార్యక్రమాల కోసం ఉపయోగించాల్సి న ప్రభుత్వ భూములను ప్రార్థన స్థలాలకు కేటాయించడానికి వీలు లేదన్నారు. ఈ విషయం ప్రభుత్వం నిబంధనలు స్పష్టం చేస్తున్నాయన్నారు. అంతేకాకుండా ఏ ప్రజాప్రయోజనాల కోసమైతే భూములను కేటాయిస్తారో, ఆ ప్రయోజనాలకు మాత్రమే సదు భూమిని వినియోగించాలే తప్ప అందుకు భిన్నంగా ఇతర ప్రయోజనాలకు వినియోగించుకోవడం చట్ట విరుద్ధం అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుతో సహా పలు కోర్టులు ఈ మేరకు స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశాయన్నారు. ఈవిషయంలో న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులే పాలకులకు అనుసరణీయం అన్నారు. అయినప్పటికీ కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా నిర్మల్ జిల్లాలోని చించోలిలో ఈద్గాను నిర్మించడం అంటే న్యాయ వ్యవస్థను అవమానపరిచినట్లే అన్నారు. ఇది ముమ్మాటికి కోర్టు ధిక్కరణే అన్నారు. రాజ్యాంగాన్ని దిక్కరించడమే, ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన ఫారెస్టు భూములను మీ స్వార్థ రాజకీయాలకు వాడుకోవాలనుకోవడం నీచమైన పని, ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

ఈద్గా ప్రార్థన కోసం ప్రభుత్వం ప్రారంభించాలనుకుంటున్న ప్రాంతాలకు అత్యంత సమీపంలో రెండు హిందూ దేవాలయాలు ఉన్న విషయం మీ దృష్టిలో లేదనుకోలేను అన్నారు. నిరుద్యోగ యువత కోసం కేటాయించిన భూమిని ప్రార్థన స్థలాలకు కేటాయించడం ఒక పొరపాటు అయితే ప్రజల మధ్య వైష్యమ్యాలను రెచ్చగొట్టేందుకు ప్రభుత్వం స్వయంగా పూనుకోవడం క్షమించరాని నేరం అన్నారు. ఓట్ల కోసం విద్యార్థుల ప్రయోజనాలను పక్కనపెట్టి ఒక మతానికి కొమ్ము కాసేలా నిర్ణయాలు తీసుకోవడం మీ స్వార్థ రాజకీయాలకు పరాకాష్ట అన్నారు. ప్రభుత్వ భూములను మతపరమైన కార్యక్రమాలకు వినియోగించకూడదన్న స్పష్టమైన నిబ:దనలు ఉన్నప్పటికీ ఆ భూములను ఈద్గా నిర్మాణానికి కేటాయించడం దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మమమూద్ అలీ ఆ నిర్మాణ పనులకు స్వయంగా ప్రారంభించేందుకు వెళ్లడం బాధకరం అన్నారు. రాజ్యాంగంపై ప్రమానం చేసి మంత్రులుగా కొనసాగుతూ ఆ రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థ తీర్పులను దిక్కరించడం దుర్మార్గపు చర్య అన్నారు. ఈ విషయం తెలిసి కూడా మీరు సైతం అటువంటి చట్ట వ్యతిరేక పనులకు సహకరిస్తున్నట్లు కన్పిస్తుండటం చూస్తుంటే ఉద్దేశ్యపూర్వకంగా చట్టాలను, న్యాయస్థాన తీర్పులను దిక్కరిస్తున్నట్లు భావిస్తున్నామన్నారు.

మీ రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం యువత భవిష్యత్తును బలి చేసే చర్యలను బిజెపి తెలంగాణ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈవిషయంలో నిబందనలకు అనుగుణంగా చేయాల్సి న అధికారులు సైతం మౌనం వహిస్తుండటం బాదకరం అన్నారు. మీ ప్రభుత్వం నిర్వాకం వల్ల ఉద్యోగాలు లేక నిరుద్యోగ యువత ఇప్పటికే తీవ్రంగా నష్టపోయిందన్నారు. అనే మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ఉపాధి శిక్షణలోఐనా వారికి అందించాల్సి న కనీస సౌకర్యాలను దూరం చేసే చర్యలకు పాల్పడవద్దన్నారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర పర్యావరణ శాఖ ఉత్తర్వులు బేఖాతరు చేసి ప్రభుత్వం ముందుకు వెళితే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. ఇకనైనా వృత్తి విద్యా, నైపున్యం అభివృద్ధి కోసం కేటాయించబడిన భూమిని అదే ప్రయోజనాల కోసం వినియోగించాలని డిమాండ్ చేశారు. దీనికి భిన్నంగా ప్రభుత్వం వ్యవహారిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో పాటు ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేసేందుకు సిద్ధం అన్నారు. ప్రజాక్షేత్రంలోనూ మీ ప్రభుత్వం తీవ్రమైన ప్రతిఘటన ఎదుర్కొక తప్పదన్నారు.

# 'ఓజీ' సెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన పవర్‌స్టార్

## ముంబైలో ప్రారంభం: ఈనెలాఖరుదాకా షూటింగ్

పవన్‌కళ్యాణ్ హీరోగా ప్రతిభగల యువ దర్శకుడు సుజీత్ దర్శకత్వంలో భారీ యాక్షన్ డ్రామాను డివివి ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ప్రముఖ నిర్మాత డివివి దానయ్య నిర్మిస్తున్నారు. ఇంకా టైటిల్ ఖరారు చేయని ఈచిత్రం ఓజీ (ఒరిజినల్ గ్యాంగ్ స్టర్)గా ప్రాచుర్యం పొందింది.. జనవరి 30న పలువురు సినీ ప్రముఖుల సమ క్షంలో ఈచిత్రం పూజా కార్య క్రమాలతో ప్రారంభమైన సంగతి






విదితమే.. అప్పటి నుంచి అభిమానుల్లో, సినీ ప్రియుల్లో ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈసినిమా షూటింగ్‌లో పవన్ ఎప్పుడెప్పుడు పాల్గొంటారా అని అభిమానులు, ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.. ఆరోజురానే వచ్చింది..ఓజీ సెట్స్‌లో పవన్‌కల్యాణ్ అడుగుపెట్టారు. తాజాగా ముంబై చిత్రీకరణ ప్రారంభమైంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ మేకర్స్ కొన్ని ఫొటోలను విడుదల చేశారు.. ఇందులో బ్లాక్ హూడీ ధరించి, కళ్లద్దాలతో పవన్ చాలా స్టైల్‌గా కన్పిస్తున్నారు..ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సన్నివేశాలతోపాటు పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. రవి.కెచంద్రన్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.. థమన్ సంగీతం అందిస్తున్నారు.

# 'హంట్ ఫర్ పుష్ప' కాన్సెప్ట్ వీడియో

పాన్ఇండియా స్టార్ అల్లు అర్జున్ హీరోగా డైరెక్టర్ సు కుమార్ తెరకెక్కించిన చిత్రం పుష్ప.. ఈ సినిమా రికార్డులను గురించి కలెక్షన్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సి న పనిలేదు.. పుష్ప సినిమా ప్రపంచ వ్యాప్తం గా ప్రేక్షకులపై చూపిం చిన ఇంపాక్ట్ అంతా ఇంతా కాదు.. పుష్పరాజ్ అనే క్యారెక్టర్‌ను అద్భుతంగా డిజైన్ చేసిన ప్రపంచ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించారు దర్శకుడు సుకుమార్.. ఈచిత్రాన్నిమైత్రీ మూవీమేకర్‌స ఇన్ అసోసియేట్ విత్ సుకుమార్ రైటింగ్స్



బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా పుష్ప ది రూల్ చిత్రం యొక్క హంట్ ఫర్ పుష్ప అనే కాన్సెప్ట్ వీడియోను రిలీజ్ చేశారు. 3 నిముషాల 17 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియో గూస్‌బమ్స్ తెప్పించి సినిమాపై అంచనాలను పెంచేసింది.. ఇపుడు 100 మిలియన్స్ పైగా వ్యూస్ సాధించింది.. 3.3 మిలియన్ లైక్స్‌తో ఒక అరుదైన రికార్డును సృష్టించింది.. పుష్ప తరహాలోనే పుష్పను మించి పుష్ప ది రూల్ ప్రకంపనలు సృష్టించనుంది.

# యుఎస్ బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లు




మాస్ మహారాజా రవితేజ 'ధమాకా', 'వాల్తేరు వీరయ్య' చిత్రాలతో బ్యాక్‌టు బ్యాక్ హిట్ చిత్రా లను అందుకున్నారు. ఇపుడు యాక్షన్ థ్రిల్లర్ రావణాసురతో థియేటర్లలోకి వచ్చారు.. సుధీర్‌వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రానికి శ్రీకాంత్ విస్సా కథను అందించారు. ఈచిత్రంలో రవితేజ నెగటివ్ షేడ్స్‌లో కూడ బాగా నటించారు. ఇప్పటి వరకు , ఈ చిత్రం యుఎస్ ప్రాంతంలో 164 డాలర్లు వసూలు చేసింది.. ప్రీమియర్లు, మొదటి రోజుతో 117 కే డాలర్లు కలెక్ట్ చేసిన తర్వాత ఈచిత్రం మొదటి శనివారం లెక్కకు 47కే డాలర్లు వసూలు చేయటం జరిగింది. అక్కినేని హీరో సుశాంత్ కీలకపాత్రలో నటించిన సంగతి తెలిసిందే. హార్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, శ్రీరామ్, అను ఇమ్మా న్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్ష నగర్కార్., పూజిత పొన్నాడ , రావు రమేష్, మురళీ శర్మ , సంపత్‌రాజ్ నటించారు. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్‌వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ ఈచిత్రాన్ని




# 'రామబాణం' ట్రైలర్ రిలీజ్ డేట్

గోపీచంద్, దర్శకుడు శ్రీవాస్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ రామబాణం... పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత.. ఈచిత్రంలో గోపీ చంద్ సరసన డింపుల్ హయతి నటిస్తోంది.. ఇప్ప టికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. తాజాగా ట్రైలర్ రిలీజ్ డేట్‌న ప్రకటించారు.. ఏప్రిల్ 20న రాజమండ్రిలో జరిగే కార్యక్రమంలో గ్రాండ్ గా విడుదల చేయనున్నారు.. ఈ సందర్భంగా పోస్టర్‌ను విడుదల చేశారు.. మిక్కీ జే మేయర్ సంగీతం అంది స్తున్నారు. మే 5న ఈచిత్రం భారీస్థాయిలో విడుదల కానుంది.




**గోపీచంద్, డింపుల్ హయతి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం రామబాణం.. శ్రీవాస్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల సంయుక్తగా భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. మే 5న విడుదల కానుంది. ఈనేపథ్యంలో ఈచిత్రంలో కీలకపాత్రలో నటించిన ప్రముఖ నటి ఖుష్బూ మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు...**



## బాలకృష్ణగారితో సినిమా చేయాలని ఉంది:

**సినిమాలో మీ పాత్ర గురించి చెప్పండి?**

ఈసినిమా ప్రధానంగా కుటుంబ సంబంధాల గురించి ఉంటుంది.. మనం ఎంత డబ్బు సంపాదించినా, ఉన్నత స్థాయికి చేరినా..కుటుంబ బంధం అనేది చాలా ముఖ్యం.. అలాంటి కథతో ఈ చిత్రం రూపొం దింది.. అందుకే రామ బాణం నాకు ఇంత దగ్గరైంది.. ఇందులో నాపాత్ర మనం మరిచిపోతున్న సంప్రదా యాలు, ఆచార వ్యవహారాలు గుర్తు చేసేలా ఉంటుంది. ప్రస్తుతం మనం తింటున్న ఫాస్ట్‌ఫుడ్ వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి.. సంప్రదాయ ఆహారం తెలిపేలా నా పాత్ర ఉంటుంది.. నాపాత్ర పేరు భువనేశ్వరి.. ఆ పాత్రను దర్శకులు మలిచిన తీరు చాలా బాగుంది.

**తమిళ్‌లో వచ్చినంత పేరు తెలుగులో రాకపోవటానికి కారణం?**

మొదట్లో తెలుగు సినీ పరిశ్రమ కూడ చెన్నైలోనే ఉండుది.. కానీ తెలుగు పరిశ్రమ ఇక్కడికి తరలి వచ్చాక నేను నా కుటుంబం కోసం అక్కడే ఉండిపోయాను.. తమిళంలో ఎక్కువ అవకాశాలు వచ్చాయి.. డేట్స్ సర్దుబాటు గాక తెలుగులో చంటి వంటి సినిమాలను వదులుకోవాల్సి వచ్చింది.. ఆ విషయంలో ఇప్పటికీ కొంచెం బాధ ఉంది.

**గోపీచంద్, జగపతిబాబుతో కలిసి నటించటం ఎలా ఉంది?**

గోపీచంద్‌తో కలిసి మొదటిసారి నటించాను.. సెట్స్‌లో ఆయన చాలా సైలెంట్‌గా ఉంటారు. ఆయన పనేదో ఆయన చేసుకుని వెళ్లిపోతుంటారు.. కారవాన్‌లో కంటే ఎక్కువగా లొకేషన్‌లో కుర్చీలోకూర్చోవటానికి ఇష్టపడతారు.. ఆయన ప్రతి విషయాన్ని గమనిస్తూ ఉంటారు. జగపతిబాబు గారంటే ఆయన నటుడు కాకముందు నుంచే తెలుసు.. బాలనటిగా వారి బ్యానర్ జగపతి ఆర్ట్స్‌లో రెండు సినిమాలు చేశాను.. ఆయన మంచి మనసున్న వ్యక్తి.. నేను చౌ మామ అని పిలుస్తాను.

**ఈ సినిమాలో సందేశం ఉంటుందా?**

ఈ సినిమాలలో చాలా మంచి సందేశం ఉంటుంది. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా కుటుంబమంతా కలిసి ఉండాలని, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ఈసినిమా చెబుతుంది.

**ఎలాంటి పాత్రలు, సినిమాలు ఎంచుకుంటున్నారు?**

మంచి సినిమాలు చేయాలనే ఆలోచనతో పాత్రలు ఎంచుకుంటున్నాను.. గ్లామర్ రోల్స్ చేశాం.. డ్యాన్సులు చేశాం... అవన్నీ అయిపోయాయి... ప్రేక్షకులు సినిమా చూసే కోణం కూడ మారింది.. ఎలాంటి పాత్రలు చేస్తున్నారని చూస్తున్నారు.. ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించుకునే పాత్రలు పోషించాలి.. అలాంటి పాత్రనే రామబాణంలో చేశాను. అజ్ఞాతవాసిలో మంచి పాత్ర చేశాను.. కానీ నన్ను, పవన్ కల్యాణ్ తల్లిగా ప్రేక్షకులకు అంగీకరించలేదని అనుకుంటాను.. ఆ సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది.. వారిసులో బలమైన పాత్ర చేశాను.

**ఫలానా పాత్ర చేయలేకపోయా..అని ఎపుడైనా అనుకున్నారా?**

అమితాబ్‌బచ్చన్‌గారితో కలిసి చినీ కంలో టబు చేసింది.. ఆ చాన్స్ టబు కొట్టేసినందుకు ఫీల య్యాను. ఎందుకంటే నేను అమితాబ్ గారికి చాలా పెద్దఫ్యాన్‌ని.. నా బెడ్‌రూమ్‌లో ఆయన పోస్టర్లు కూడ ఉంటాయి.. అమితాబ్‌గారితో చైల్డ్ ఆర్టిస్టుగా చేశాను. కానీ ఆయనకు జోడీగా చేయలేదనే బాధ ఉంది.

**తెలుగులో ఇంకా ఎవరితో సినిమాలు చేయాలని ఉంది?**

ఇప్పటిదాకా బాలకృష్ణగారితో సినిమా చేయలేదు. ఆయనతో సినిమా చేయాలని ఉంది.

# 100 రోజుల వేడుకలకు సన్నాహాలు

గాడ్ ఆఫ్ మాసస్ నటసింహ నందమూరి బాలకృష్ణ బ్లాక్‌బస్టర్ దర్శకుడు గోపీచంద్ మలినేని మాసీయస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వీరసింహారెడ్డి'..సంక్రాంతి కానుకగా విడుదలైన ఈచిత్రం వీరమాస్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని,




వై.రవిశంకర్ భారీగా నిర్మించారు.. బాలకృష్ణ కెరీర్‌లోనే హయ్యస్ట్ గ్రాసర్‌గా నిలిచింది. అన్నివర్గాల ప్రేక్షకులను అలరించిన ఈచిత్రానికి 100 రోజులు పూర్తి కావస్తోంది.. 8 కేంద్రాల్లో విజయవంతంగా వందరోజులను పూర్తిచేసుకోనుంది.. ఏప్రిల్ 23న వీరసింహారెడ్డి వీర మాస్ బ్లాక్‌బస్టర్ 100 డేస్ సెలబ్రేషన్స్ ఈవెంట్‌న గ్రాండ్‌గా నిర్వహించనున్నట్టు మేకర్స్ తెలిపారు. యూనిట్ మొత్తం హాజరుకానుంది..



న్యూఈవెంట్ పిక్: 'యంగ్‌టైగర్' ఎన్టీఆర్ 30వ చిత్రం షూటింగ్ సెట్‌లో జాయిన్ అయిన బాలీవుడ్ ప్రముఖ నటుడు సైఫ్ ఆలీఖాన్

# ప్రేక్షకులకు థాంక్స్: విశ్వక్‌సేన్

ప్రముఖ ఓటిటి 'ఆహా'లో ఏప్రిల్ 14 నంచి విశ్వక్‌సేన్ నటించిన సూపర్‌హిట్ మూవీ 'దాస్ కా ధమక్కీ' స్ట్రీమింగ్ అవుతోంది..వైవిధ్యమైన కథాంశంతో పాటు తనదైన నటనతో విశ్వక్‌సేన్ యూత్‌లో, ఫ్యామిలీ ఆడియెన్స్‌లో మంచి క్రేజ్ ఉంది.. హీరోగా నటిస్తూనే ఈసినిమాకు ఆయన దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే.. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్స్ సినిమాస్ బ్యానర్లపై



విశ్వక్‌సేన్,కరాటే రాజునిర్మించారు. ఓటిటిలో రిలీజ్‌కు మంచి స్పందన వస్తోంది.. ఈ సందర్భంగా విశ్వక్‌సేన్, నివేదా పేతురాజ్ మీడియాతో మాట్లాడారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, ఆహాకు థాంక్స్ అన్నారు. ఈచిత్రాన్ని బాగా ప్రమోట్ చేస్తున్నారని అన్నారు. ఐపిఎల్ నడుస్తున్నప్పటికీ ఆడియెన్స ఈ చిత్రాన్ని చక్కగాచూస్తున్నారని అన్నారు. వచ్చేఏడాది సీక్వెల్ ప్లాన్ చేస్తున్నామని అన్నారు. ఇపుడు గామి సినిమా చేస్తున్నానని, అలాగే డిసెంబర్‌లోగా మూడు సినిమాలు చేయటానికి రెడీ అవుతున్నానని అన్నారు. సీక్వెల్‌లో కంటిన్యూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో కంటెంట్ హెడ్ వాసు, నివేదా పేతురాజ్ మాట్లాడారు.

# దుబాయ్‌లో 'తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం ప్రారంభం

తెలంగాణ ప్రభుత్వం సహకారంతో తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో టిఎఫ్‌సిసి నంది అవార్డు సౌత్ ఇండియా 2023 వేడుకలను దుబాయ్‌లో ఘనంగా నిర్వహిం చేందుకు డాక్టర్ ప్రతాని రామకృష్ణగౌడ్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం దుబాయ్‌లో కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఉత్తమ్ చంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నంది



అవార్డుల వేడుకలకు రావాల్సిందిగా ఆహ్వానించారు.. ఉత్తమ్‌చంద్ ఈ వేడుకలు సక్సెస్ కావాలని ఆకాంక్షించారు.. తమవంతు సహకారం అందిస్తామన్నారు. కాగా మంగళవారం దుబాయ్‌లో తెలంగాణ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయాన్నిప్రారంభించారు.. బుర్జ్ ఖలీఫా చెంతన ఉన్న లేవ్ వ్యూ బిల్డింగ్‌లోని 19వ అంతస్తులో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు సంస్థ చైర్మన్ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, దుబాయ్‌లో చాలా మంది తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీకి సంబంధించిన టెక్నీషియన్లు ఉన్నారన్నారు.. వారందరి కోరిక మేరకు చాంబర్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. దుబాయ్ చాంబర్ ఇన్‌చార్జిలుగా రవికుమార్ సింగిరి, ప్రకాష్ నాగ్ బాధ్యతలు స్వీకరించారు.. ప్రకాష్‌నాగ్ టి.మా ఉపాధ్యక్షునిగా ఎన్నుకోబడ్డారు.. త్వరలో దుబాయ్ లో టిఎఫ్‌సిసి నంది అవార్డుల వేడుక భారీస్థాయిలో నిర్వహించబోతున్నామన్నారు.. ఈ బాధ్యతలను వీరిద్దరూ తీసుకున్నారు..

# లేలేత అధరాల కోసం..

ముఖసౌందర్యాన్ని పెంపొందించడంలో పెదాలదీ కీలక పాత్రే? అయితే కొంతమంది అమ్మాయిల పెదవులు పొడిబారినట్లు నిర్జీవంగా కనిపిస్తాయి. తద్వారా అందం దెబ్బతింటుంది. మరి, పొడిబారి నిర్జీవంగా మారిన అధరాలను తిరిగి సాధారణ స్థితికి తీసుకురావాలంటే కొన్ని ఇంటి చిట్కాలతో సాధ్యమవుతుంది.



**తేమ నిలిచేలా...** చెంచా తేనె, అరచెంచా దానిమ్మ రసం తీసుకొని బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని పెదువులకు అప్లై చేసుకొని 15 నుంచి 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత నీటితో శుభ్రం చేసుకొని వెంటనే లిప్‌బామ్ రాసుకోవాలి. ఇలా చేయడ వల్ల అధరాల్లోని తేమ ఎక్కువసేపు నిలిచి ఉంటుంది. అయితే ఈ చిట్కా కోసం తేనె మాత్రమే వినియోగించినా సరిపోతుంది. ఇది పెదాలకు తేమనందిస్తే. దానిమ్మ రసం వల్ల పెదాలకు గులాబీ మెరుపు వస్తుంది.

**రంగు మారడానికి...** కొంతమంది పెదవులు నల్లగా కనిపిస్తాయి. అలాంటప్పుడు నిమ్మరసం, తేనె చెంచా చొప్పున తీసుకొని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని పెదువులకు అప్లై చేసి పూర్తిగా ఆరనివ్వాలి. తర్వాత తడిగా ఉన్న వస్త్రంతో తుడిచేసుకోవాలి. అనంతరం పెదాలకు పెట్రోలియం జెల్లీ లేదా లిప్‌బామ్ రాసుకోవాలి. ఈ చిట్కాను క్రమం తప్పకుండా పాటించడం వల్ల అధరాల రంగులో మార్పు కనిపిస్తుంది. దీంతో ముదురు వర్ణంలో ఉన్న పెదాలు లేలేత గులాబీ రంగులోకి మారడం గమనించవచ్చు.

**స్క్రబ్ చేయాలి. ...** పొడిబారిన పెదాల చర్మంపై మృతకణాలు ఎక్కువగా ఉంటాయి. వాటిని తొలగించుకోవడానికి స్క్రబ్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం.. పంచదార తేనె, ఆలివ్ ఆయిల్, పెట్రోలియం జెల్లీ.. వంటివి చెంచా చొప్పున తీసుకోవాలి. మొదట ఒక బౌల్‌లో తేనె, పంచదార బాగా కలుపుకొని అందులో ఆలివ్ నూనె కూడా వేసికలుపుకోవాలి. తర్వాత పెట్రోలియం జెల్లీ కూడా జత చేసి మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కావాలినుకుంటే వారం రోజుల పాటు నిల్వ చేసుకోవచ్చు. ఈ మిశ్రమం కొద్ది తీసుకొని దాంతో పెదవులపై మృదువుగా మర్దన చేసుకోవాలి. కాసేపటి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకొని వెంటనే లిప్‌బామ్ రాసుకోవాలి. ఫలితంగా నిర్జీవమైన పెదాలు మృదువుగా మారతాయి. అలాగే ఈ ప్రక్రియను వారానికి రెండు సార్లు చేయడం వల్ల మెరుగైన ఫలితం ఉంటుంది.

- ◆ విటమిన్ 'ఇ' నూనెతో పెదవులకు మృదువుగా మర్దన చేసుకోవాలి.
- ◆ టూత్‌బ్రష్‌ని ఉపయోగించి పెదవుల చర్మంపై పేరుకొన్న మృతకణాలను ఎప్పటికప్పుడు నెమ్మదిగా రుద్దుతూ తిలగించుకోవాలి.
- ◆ అధరాలకు పోషణ అందించే సహజసిద్ధమైన లిప్ మాస్క్‌లు, లిప్ బామ్‌లు ఉపయోగించడం మంచిది. ❑

# పేస్ట్రీక్వీన్ పోటీల్లో తొలి భారత మహిళ



మనసులో కోరిక బలంగా ఉంటే చాలు.. అడ్డంకులెన్నైనా అలవోకగా దాటేయొచ్చంటారు గోవాకి చెందిన బేకర్ **యురేక అరౌజో.** తాజాగా ఇటలీలోని డోల్స్ అరేనాలో జరిగిన వరల్డ్ పేస్ట్రీ క్వీన్ ఛాంపియన్‌షిప్-2023లో మూడవ స్థానాన్ని అందుకున్నారు. ఈ పోటీలకు హాజరైన తొలి భారత మహిళగా రికార్డుని సృష్టించారు.

వరల్డ్ పేస్ట్రీ క్వీన్ ఛాంపియన్‌షిప్‌లో గెలుపు యురేకా కల. ఇందుకోసమే ఆమె ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారు. ఎన్నెన్నో ప్రయోగాలు చేశారు. మూడో స్థానంతో అందుకోవడమే కాదు.. తాను చేసిన ఎస్ప్రెసో కాఫీఫ్లేవర్ జెలాటోకి ఉత్తమ డెజర్ట్ బహుమతీ లభించింది. 'ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ పేస్ట్రీ చెఫ్‌లతో పోటీ పడే అవకాశం నాకు దక్కింది. ఈ విజయం స్ఫూర్తినందించడమే కాదు. భారతీయ చెఫ్‌ల ప్రతిభను ప్రపంచం అర్థం చేసుకోవడానికీ తోడ్పడుతుందనే యురేకాది గోవాలోని రిబందర్. 'మా ఊరు ఎన్నో మధుర జ్ఞాపకాలని అదించింది. బేకింగ్‌పై ఇష్టాన్నీ పెంచింది. ముఖ్యంగా క్రిస్మస్ సందర్భంగా కరోల్స్ పాడుతూ.. స్నేహితులూ, బంధువులతో కలిసి డోనట్స్, బెబింకా, మర్జీపాన్ చేసినప్పటి స్మృతులు, గోవా సంప్రదాయ వంటకమైన సెమోలినా కేక్‌ని హోంబేకర్ అయిన అమ్మతో కలిసి తయారు చేయడం నాకెంతో ఇష్టం. ఇవన్నీ హైస్కూలు రోజుల్లోనే నన్ను బేకింగ్ ఆర్ట్‌పై మనసు పారేసుకునేలా చేశాయి. దాంతో అప్పటి నుంచే సామాజిక మాధ్యమాల్లో మాస్టర్ చెఫ్‌లను అనుసరించడం ప్రారంభించా. వారి బేకింగ్ కళ నుంచి స్ఫూర్తి పొందుతూ.. అందులోనే కెరియర్‌ని వెతుక్కున్నా.

అలా చదువుకునే రోజుల్లోనే రోల్‌ప్లే. కిచెన్‌మెస్ బేకరీతో నా ప్రయాణం ప్రారంభించా' అంటారు యురేకా.

**ఆ థీమ్‌తో ప్రయోగాలు...** గోవాలో హోటల్ మేనేజ్‌మెంట్ పూర్తిచేసి జోధ్‌పూర్‌లోని ఉమైద్ భవన్ ప్యాలెస్‌లో జూనియర్ సాస్ చెఫ్‌గా చేరారు యురేకా. పేస్ట్రీల తయారీలో మరిన్ని నైపుణ్యాలు తెలుసుకోవాలనే ఆలోచనతో గుడ్‌గావ్‌లోని 'అకాడెమీ ఆఫ్ పేస్ట్రీ అండ్ కలినరీ ఆర్ట్స్'లో చేరారు. ఇదే తన జీవితంలో తీసుకున్న అత్యుత్తమ నిర్ణయాల్లో ఒకటని చెబుతారామె. అది మొదలు గోవా మారియెట్ రిసార్ట్స్ స్పా, ఇండియన్ హోటల్స్ కంపెనీ లిమిటెడ్‌తో సహా.. దేశంలోని అనేక ఐదు నక్షత్రాల హోటళ్లలో పని చేశారు. ప్రస్తుతం ముంబయిలోని సివాకో సంస్థకు క్రియేటివ్ డైరెక్టర్ 2011లో మొదటి సారి ఆల్ గోవా కేక్ డెకరేటింగ్ పోటీల్లో విజేతగా నిలిచారు. 2017లో ఇండియా పేస్ట్రీ క్వీన్ అవార్డుని అందుకున్నారు. 2018 వరల్డ్ పేస్ట్రీ క్వీన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొన్నా.. దాన్ని అందుకోలేక పోయారు. ఆ అనుభవం నుంచి నేర్చుకున్నా పాఠాలే ఇప్పుడు తనని విజేతగా నిలిపాయని అంటారు యురేకా.



ఈ సారి పోటీల్లో థీమ్ 'జీనియస్ ఆఫ్ లియోనార్డో డావిన్సీ'. దీనికి అనుగుణంగా రకరకాల డెజర్ట్‌లను సిద్ధం చేశారామె. కేరమెల్ ఉత్పత్తులకు అద్భుతమైన రుచిని తెచ్చిపెట్టడంలో యురేకాది అందవేసిన చేయి. నట్టీ టార్ట్స్, డార్క్, చాక్లెట్‌తో ఫ్లాకీ క్రెసంట్స్, మాండరిన్ రిచ్ గెనాచ్, కరకరలాడే పెకాన్‌లతో చాక్లెట్లు వంటి ఉత్పత్తులెన్నో ఈమె సృష్టే ఇబ్బందులు దాటి... అన్నీ అనుకున్నట్లు సాగితే జీవితం ఎందుకవుతుంది. నష్టాల్నీ కష్టాల్నీ ఓర్చుకుంటూ ముందడుగు వేశారు.

యురేకా. కరోనా సమయంలో తను ప్రారంభించాలనుకున్న బేకరి అర్థాంతరంగా ఆగిపోయింది. ప్రేస్టీ చెఫ్‌లుగా ఎదగాలనుకున్న వారి కోసం ఇటలీలో అకాడెమీ ప్రారంభించాలన్నది తన కల. కానీ ఆర్థిక రాజకీయ కారణాలతో వీసా జారీకాలేదు. అయినా సరే. ఎప్పుడూ నిరుత్సాహపడలేదామె. తర్వాతే సివాకో, షుగర్ డార్లింగ్స్ సంస్థల్ని ప్రారంభించారు. క్రమంగా వ్యాపారాన్ని విస్తరించటం మొదలుపెట్టారు. అనుకున్నది చేయాలంటే పట్టుదలే కాదు ఓర్పు కూడా ముఖ్యమే అనీ, అదే తన విజయాలకు సూత్రమనీ చెబుతారు. ❑

# ఆరోగ్యకరమైన కురులకు..



ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత, పౌష్టికాహార లోపం ఇలా అనేక కారణాలతో జుట్టు ఊడిపోతుంటుంది. కొన్ని చిట్కాలు పాటిస్తే ఆరోగ్యకరమైన కురులను సొంతం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. అవేంటంటే..

**కరివేపాకు నూనె..** కొబ్బరి నూనెలో కరివేపాకులు వేసి వేడిచేయాలి. చల్లారాక ఈ మిశ్రమాన్ని కుదుళ్లు, జుట్టుకు పట్టించి బాగా మర్దన చేయాలి. అరగంట తర్వాత తలంటుకుంటేసరి. కరివేపాకులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, అమైనో యాసిడ్స్, జుట్టు ఒత్తుగా పెరిగేలా చేస్తాయి.

**గుంటగలగర నూనెతో..** ఇందులో ఉండే ఐరన్, విటమిన్ ఇ, మెగ్నీషియం, కుదుళ్లను బలపరచి జుట్టు రాలకుండా చేస్తాయి. రాత్రి నిద్రపోయే ముందు ఈ నూనెతో మద్దన చేసి మర్నాడు ఉదయాన్నే కడిగేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

**ఉల్లి రసంతో..** దీనిలో ఉండే సల్ఫర్ కొలాజెన్ ఉత్పత్తిని పెంచి జుట్టుని బలంగా చేస్తుంది. కొబ్బరి నూనె లేదా మందార పువ్వులతో కలిపి జుట్టుకు రాసి అరగంట తర్వాత కడిగేస్తే కురులు మృదువుగా మారడమే కాదు. చిట్టే సమస్య తగ్గుతుంది.

**ఉసిరితో..** ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి. ఉసిరి పొడిలో కొంచెం నీళ్ల కలిపి, జుట్టుకు పట్టించి అరగంట తర్వాత కడిగేసుకుంటే ఒత్తుగా పెరుగుతుంది. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవడంతో పాటు ఒత్తిడిని తగ్గించుకుంటే నిగనిగలాడే కురులు సొంతం చేసుకోవచ్చు. ❑

## చెలి చిట్కా

జిడ్డు చర్మతత్వం ఉన్నవారు వేడి నీళ్లతో ముఖం కడుక్కోవడం మంచిది కాదు. చల్లటి నీటితో శుభ్రపరచుకొంటే చర్మం కాంతిమంతంగా తయారవుతుంది.



# వేడికి ఆహారం త్వరగా పాడవుతుంటే..

ఎండలు పెరుగుతున్నాయి. వేడికి త్వరగా ఆహారం పాడవడం ఈ కాలంలో పెద్ద సమస్య. దీన్ని ఎలా అధిగమించవచ్చంటే..

❖ వెల్లుల్లిలో యాంటీ వైరల్ గుణాలెక్కువ. వంటకాల్లో దీనికి ప్రాధాన్యమివ్వండి. ఆహారం త్వరగా పాడవకుండా, ఎక్కువ సేపు నిల్వ ఉండేలా కాపాడుతుంది. ఇది కడుపులోని బ్యాక్టీరియా వంటి సూక్ష్మక్రిములతోనూ పోరాడగలదు.

❖ రుచికి ఉప్పు తప్పనిసరి. ఈ కాలంలో మాత్రం పింక్ లేదా హిమాలయన్ సాల్ట్‌ను వంటల్లో వాడండి. ఇవి సహజ నిల్వ పదార్థాలుగా పనిచేస్తాయి.

❖ సిట్రిక్ ఆసిడ్ కూడా సహజ నిల్వ పదార్థామే. ఇది నిమ్మ ద్వారా పుష్కలంగా లభిస్తుంది. చల్లవైనా, ఉడికించినవైనా కొద్దిగా నిమ్మరసాన్ని కలపండి. ఆహారం పాడవకుండా చూస్తుంది. లేదూ కాస్త వెనిగర్‌ని కలపండి. ఇది ఆహారాన్ని కుళ్లింపజేసే సూక్షజీవులను చంపడమే కాదు రుచిని పెంచడంలోనూ సాయపడుతుంది. ❑



# కౌమారదశలో ఇవి నేర్పుతున్నారా..

యుక్త వయసులోకి అడుగు పెడుతున్న పిల్లలకు పరిశుభ్రతపై అవగాహన కలిగించాలంటున్నారు నిపుణులు లేదంటే పలురకాల అనారోగ్యాలబారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఉదయం ఆలస్యంగా లేవడం.. ఆపై సమయం మించి పోతోందని త్వరగా బ్రష్ ముగించడం రాత్రేమో భోజనం తర్వాత అలసి పోయాక నోరు శుభ్రం చేసుకోకుండానే పక్క మీదకి చేరడం.. ఇలాంటివి పిల్లలు చేస్తోంటే ముందే వారించండి. భవిష్యత్తులో నోటికి సంబందించిన అనారోగ్యాలకు దారితీస్తాయని అవగాహన కలిగించాలి. కచ్చితంగా రోజూ రెండు సార్లు బ్రష్ చేసేలా చూడండి.



**అలవాట్లు..** స్నానం సరిగ్గా చేయకపోతే కలిగే నష్టాలు చెప్పి, చర్మారోగ్యంపై అవగాహన కలిగించాలి. బాగా ఆ చెమట, దుమ్ముతో అలాగే పడుకుంటే మొటిమలు, మచ్చలొస్తాయని చెప్పండి. నిద్రపోయే ముందు ముఖాన్ని తప్పక శుభ్రపరచుకోమనండి. పాఠశాల నుంచి రాగానే స్నానం చేసి పరిశుభ్రమైన దుస్తులు ధరించడం అలవాటు చేయాలి. లోదుస్తులు మార్చకపోవడం, బిగుతైన దుస్తులతో నిద్రపోవడం మంచిదికాదని తెలియజేయాలి.

**నెలసరిలో..** నెలసరి మొదలైన ప్పుడు అవగాహన తక్కువగా ఉంటుంది. అయోమయానికి గురవుతుంటారు. ఇటువంట ప్పుడు పరిశుభ్రతతో పాటు ప్యాడ్ మార్చిడి సమయాన్ని చెప్పాలి. దాని ఎంపికలోనూ తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలి. జననాంగాల పరిశుభ్రత అవసరాన్ని తెలియజేయాలి. నెలసరి సమయంలో హార్మోన్లలో మార్పులొస్తాయి. వాటిపై అవగాహనతోపాటు ఆ సమయంలో మొటిమలు, మచ్చలు సాధారణం, కంగారు పడొద్దని భరోసానివ్వండి. దూరం చేసుకోవడంలో సాయమూ చేయండి. ముఖం, పెదాలపై గోళ్లతో నిత్యం గిల్లుతుంటారు. అలా చేయకుండానూ చూసుకోవాలి.

**వ్యాయామంతో....** నిత్యం చేసే వ్యాయామం, నడక, నృత్యం, క్రీడలు వంటివి ఆరోగ్యాన్ని ఎలా పరిరక్షిస్తాయో చెప్పాలి. పెద్దవాళ్లు ఈ నియమాన్ని పాటిస్తే పిల్లలూ అనుసరిస్తారు. వాళ్లకూ ఆసక్తి ఉంటుంది. వ్యాయామం భౌతికంగానే కాదు. మానసిక ఉల్లాసాన్నీ కలిగిస్తుంది. నిద్ర వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలతో పాటు రోజుకి ఏడెనిమిది గంటలు నిద్ర ముఖారం విధానన్ని మరింత తాజాగా మార్చగలదో చెప్పాలి. ఇవేకాకుండా అలర్జీలు రాని పౌడర్, సెంటుఎంచుకోవడం నేర్పాలి. వీటిని వినియోగించడంలో అవగాహనివ్వాలి. ❑

# ఈ ఐస్‌క్రీమ్‌తో బరువు పెరగరు..

చల్ల చల్లని నోరూరించే ఐస్‌క్రీమ్ తినాలని ఎవరికి అనిపించదు చెప్పండి..! అందులోనూ సమ్మర్‌లో.. అయితే సాధారణంగా బయట తయారుచేసే ఐస్‌క్రీమ్‌లో చక్కెర అధిక మొత్తంలో ఉంటుంది. తక్కువ కార్బోహైడ్రేట్లుండే ఆహారం తీసుకుంటూ బరువును అదుపులో ఉంచుకునేవారు బయట తయారుచేసే షుగర్ లోడెడ్ ఐస్‌క్రీమ్స్‌ని తినడం వల్ల మొదటికే మోసం వస్తుంది. మరి, అలా జరగకుండా ఉండాలంటే ఐస్‌క్రీమ్ మానేయాలా. అంటారా? ఏం అక్కర్లేదు చక్కెర వాడకుండా ఇంట్లోనే తయారుచేసే షుగర్ ఫ్రీ ఐస్‌క్రీమ్‌ను తీసుకుంటే అటు ఐస్‌క్రీమ్ తినాలన్న కోరికా తీరుతుంది. ఇటు బరువు పెరుగుతామన్న భయమూ ఉండదు. అలాంటి ఓ షుగర్ ఫ్రీ ఐస్‌క్రీమ్ రెసిపీనే ఇది..

**కావాల్సినవి :** స్ట్రాబెర్రీలు -6, అరటి పండ్లు-10, గింజలు-2 టేబుల్‌స్పూన్ (గుమ్మడి గింజలు, అవిసె గింజలు కలిపి తీసుకోవాలి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిల్ని తగ్గించడంలో తోడ్పడతాయి) వాల్‌నట్స్-1 టేబుల్‌స్పూన్, వెన్న తొలగించిన పెరుగు-5 కప్పులు, తెనె-6 టీస్పూన్లు, ఐస్‌క్రీమ్ మౌల్డ్ సెట్-6 మౌల్డ్స్ ఉన్నది తీసుకోవాలి.

**తయారీ...** ●.ముందుగా పండ్లు, గింజలు, వాల్‌నట్స్, అన్నీ మిక్సీ జార్‌లోకి తీసుకొని నీళ్ల పోసుకుంటూ అన్నీ చిన్న చిన్న ముక్కలయ్యేలా (స్మూతీలా కాకుండా) మిక్సీ పట్టుకోవాలి. ● ఇప్పుడు ఐస్‌క్రీమ్ మౌల్డ్స్‌లలో సగం వరకు పెరుగు నింపి, అందులో ఒక్కో టీస్పూన్ చొప్పున తేనె వేసి.. దానిపైన మిక్సీ పట్టుకున్న పండ్ల మిశ్రమంతో మౌల్డ్స్‌ని నింపాలి. ● ఆపై మౌల్డ్ స్టిక్ సహాయంతో ఒక్కో మౌల్డ్‌లోని మిశ్రమాన్ని బాగా కలిపి మౌల్డ్‌ని బిగించేయాలి. ● ఈ సెట్‌ని డీప్ ఫ్రీజర్‌లో పెట్టి



అది పూర్తిగా గడ్డకట్టేంత వరకూ ఉంచాలి. అంతే. చల్ల చల్లగా, ఎంతో టేస్టీగా, నోరూరించే ఐస్‌క్రీమ్ తయారైనట్లే! దీన్ని ఒక్కసారి టేస్ట్ చేస్తే మళ్లీ మళ్లీ తయారుచేసుకొని తినాలనిపించడం ఖాయం. ❑

# కృష్ణుడి తప్పటడుగులు..



అప్పుడప్పుడే అడుగులు వేయటం మొదలుపెట్టిన కృష్ణుడు మధ్యలో కిందపడతాడు. శరీరమంతా దుమ్ము కట్టుకుపోయి బూదిపూతలా, ఉంగరాల జుట్టుని పైకి దువ్వి ముత్యాలహారంతో వేసిన ముడి చంద్రవంకలా ఉందట. నుదుట నిలువుగా పెట్టిన ఎర్రటి తిలకం ఫాలనేత్రంలా, రత్నాలహారంలో నాయకమణిలా ఉన్న నీలమణి శివుడి కంఠానున్న నల్లటి మచ్చలా, మెడలోని ముత్యాలహారాలు సర్పహారాల్లా అనిపించి బాలకృష్ణుడు శివుడేమో అనిపించాడట. పాలు తాగటానికి పేచీ పెడుతున్న కృష్ణుడితో 'పాలు తాగితే జుట్టు బాగా పెరుగుతుంది' అంది యశోద. అంతే



గబగబా పాలు తాగి తన జులపాలు తడిమి చూసుకుని ఇంకా పెరగలేదేమని బుంగమూతి పెడతాడు. ఒకసారి ఏడుస్తుంటే 'బిచ్చగాళ్లు వచ్చి తమ భిక్షాపాత్రలో వేసుకుని తీసుకెళ్లి కొడతారు' అని బెదిరించింది. యశోద. గుమ్మలోకి వచ్చిన భిక్షకులని చూసి భయపడుతున్నట్టు తల్లివైపు చేశాడు బాలగోపాలుడు. కథలు చెప్పమని అడిగితే పగలు చెప్పకూడదు. రాత్రికి చెబుతాన'న్న యశోదమ్మను 'రాత్రి అంటే ఏమిటి' అనడిగాడు 'చీకటిగా ఉంటుంది, ఏమీ కనబడదు' అని వివరించిందా వెర్రితల్లి. వెంటనే కళ్లు మూసుకుని 'ఏం కనడటం లేదు, ఇప్పుడు చెప్పు' అని తర్కశాస్త్రప్రవీణుడిలా మాట్లాడితే మురిసిపోయి ముద్దుపెట్టుకుని కౌగిలించుకోటం తప్ప ఇంకేం చేయగలదామె? ఒకసారి మేనల్లుణ్ణి చూడటానికి వచ్చి కుంతీదేవికి కనపడిన మనోహర దృశ్యం. ❑


# అలంకరణ కోసం పెంచేయండి

వ్యాపకం, స్వచ్ఛమైన గాలి.. ఇలా ఎన్నో కారణాలతో మొక్కలు పెంచడం మామూలే. ఇప్పుడు ఇంటి డెకార్‌కు అనుగుణంగానూ మొక్కలను ఎంచుకుంటున్నారు. చూడటానికి అందంగా ఉంటూ తక్కువ నిర్వహణ అవసరమయ్యే వీటి గురించీ తెలుసుకోండి..



**ఆకులే అందం..** పెద్దగా, డిజైన్ చేసినట్టుగా ఉంటాయి స్విస్ చీజ్ ప్లాంట్స్ ఆకులు. ఎక్కడ ఉంచినా ఆ ప్రదేశానికి ప్రత్యేకతను ఇస్తాయి. పొడవుగా పెరిగే ఈ మొక్కలు ఉంచిన చోట వేరే అలంకరణ అవసరమై ఉండదు. నేరుగా ఎండలో ఉంచకూడదు. నీరెండ సరిపోతుంది. వేగంగా పెరుగుతాయి. కుండీలో మట్టి మొత్తం పొడారింది అనిపించినప్పుడు నీరందిస్తే చాలు. వీలున్నప్పుడల్లా తడి వస్త్రంతో ఆకులను తుడుస్తుండాలి. మొక్క వేగంగా పెరుగుతుంది కాబట్టి, తగ్గట్లుగా కుండీని అమర్చాలి.

**గోడకి...** ఒకప్పుడు మొక్కల పెంపకంపై ఆసక్తి ఉన్నవారికి అందుకు తగ్గ స్థలం లేకపోవడం పెద్ద బెంగ. ఇప్పుడు అదో సమస్యే కాదు. గోడకు అలంకరణగానూ పెంచుకునే వీలుంటోంది. హోయా ఈ విధానానికి ఉత్తమ ఎంపిక. పచ్చగా, మందమైన ఆకులతో ఉండే ఈ మొక్క మట్టి మొత్తం పొడిబారినా బతకగలదు. రోజూ చాలా కొద్ది మొత్తంలో నీరు, నీరెండ ఉంటే చాలు. వివిధ రంగుల్లో పూలు కూడా పూస్తాయి. ఆర్కిడ్స్, పోతోస్ కూడా ఈ తరహా పెంపకానికి సానుకూలం.



**గదిని బట్టి..** గది అలంకరణకి తగ్గ మొక్కలు కావాలనుకునేవారూ లేకపోలేదు. వారికి కోసమూ డిజైనర్ మొక్కలున్నాయి. బిగోనియా, అలోకేసియా క్యుపెరా, బ్రాండ్ టియానమ్ మొక్కలు రంగుల ఆకులు, వాటిపై చుక్కలు, గీతలతో గదికే ప్రత్యేక అందాన్ని తెస్తాయి. అరుదుగా తక్కువ ఎండలో ఉంచితే చాలు. వీటిల్లో బోలెడు రకాలూ దొరుకుతాయి. ❑

## తండ్రి ఓటమికి భోరున ఏడ్చేసిన అశ్విన్ కూతురు


**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023లో భాగంగా ఈనెల 16వ తేదీ గుజరాత్ టైటాన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈమ్యాచ్ అయిపోయినరెండురోజుల తర్వాత ఓ ఆసక్తికర విడియో



నెట్టింట వైరల్ అయింది. ఇందులో అశ్విన్ చిన్నకూతురు బోరున ఏడుస్తూ కనిపించింది. ఆ చిన్నారి ఏడుపునకు కారణం తన తండ్రి అశ్విన్ ఔట్‌కావడం. అంతకుముందు అశ్విన్ బౌండరీ సిక్సర్ బాదినపుడు ప్లైయింగ్‌కిస్‌లు ఇస్తూ కేరింతలు కొట్టిన ఆ చిన్నారి తండ్రి ఔట్‌కాగా బాధ తట్టుకోలేక బోరున విలపించింది. ఈ మొత్తం తంతును తొలుత అశ్విన్‌భార్య ప్రీతినారాయణన్ తన ఇన్‌స్టాస్టోరీలో పోస్టుచేయగా ఇపుడు సోషల్‌మీడియాలోవైరల్ అవుతోంది. మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఆల్‌రౌండర్ అశ్విన్‌కీలక తరుణంలో క్రీజులోకివచ్చి షమీ బౌలింగ్‌లో వరుసగా బౌండరీ, సిక్సర్‌బాది తర్వాతి బంతికే ఔట్ అయ్యాడు. తర్వాత హెట్‌మెయిర్ సిక్సర్‌బాది మ్యాచ్‌ను లాంఛనంగాముగించాడు.

## రోహిత్ ఔట్‌తో నిరాశపడిన భార్య రితికాశర్మ!

**హైదరాబాద్:** ఐపిఎల్ 16వ సీజన్లఓభాగంగా సన్‌రైజర్స్, ముంబయి ఇండియన్స్ మధ్య జరిగే మ్యాచ్‌ను తిలకించేందుకు భర్తతో కలిసి హైదరాబాద్ వచ్చిన రితికా శర్మ భర్త త్వరగా ఔట్ అవడంతో ఎంతో నిరాశకు గురయింది. టాస్ గెలిచి సన్‌రైజర్స్ పీల్డింగ్ ఎంచుకుంది. తొలి ఇన్నింగ్స్ ఆడేందుకు వచ్చిన ముంబయి ఇండియన్స్‌కు కెప్టెన్



రోహిత్‌శర్మమంచి బోణీ ఇచ్చాడు. 18 బంతుల్లో ఆరుఫోర్లసాయంతో 28 పరుగులుచేసాడు. మంచి టచ్‌లో ఉన్న రోహిత్ ఇన్నింగ్‌సలో ఐదో ఓవర్‌లో నటరాజన్ బౌలింగ్‌లో షాట్‌కు యత్నించి మిడాఫ్‌లో మార్‌క్రమ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. భాగ్యనగరంలో భర్త ఆటను ఎంజాయ్‌చేసేందుకు వచ్చిన రితికాకు రోహిత్ ఔట్ నిరాశపరిచింది. రోహిత్ ఔట్ కాగానే బుంగమూతిపెట్టింది. ఇపుడు ఈమె ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా మూడు వికెట్ల నష్టానికి 15.4 ఓవర్లలో ముంబయి ఇండియన్స్ 136 పరుగులచేసింది.




## కోహ్లీ, గంగూలీ మధ్య కోల్డ్‌వార్!

**న్యూఢిల్లీ:** బిసిసిఐమాజీ బాస్ సౌరబ్ గంగూలీ, విరాట్‌కోహ్లీలమధ్య గొడవ మరోసారి చర్చకు దారితీసింది. ఐపిఎల్ 2023లో భాగంగా ఢిల్లీకేపిటల్స్ ఆర్సీబీ జట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో గంగూలీని విరాట్‌కోహ్లీ అవమానించినట్లు కొన్ని విడియోలు బయటకు వచ్చాయి. ఈ మ్యాచ్‌లో బెంగళూరు టీమ్ గెలిచింది. ఢిల్లీక్యాపిటల్స్‌కు మెంటార్‌గా గంగూలీ వ్యవహరిస్తుండగా ఆర్సీబీ జట్టుకు కోహ్లీ ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. మ్యాచ్‌సమయంలో ఢిల్లీ డగౌట్‌లో కూర్చుని ఉన్న గంగూలీవైపు కోహ్లీ గుర్రుగా చూస్తూ కనిపించాడు. తర్వాత ఇన్నింగ్స్ బ్రేక్‌సమయంలో డ్రెస్సింగ్‌రూమ్‌కివెళ్లి మళ్లీ డగౌట్‌లోకి వచ్చిన ఢిల్లీ టీమ్‌తోకలిసి గంగూలీ వెళ్లేటపుడు విరాట్‌కోహ్లీ కాలుమీద కాలేసుకుని ఆతని ముందు దర్జాగా కూర్చుని కనిపించాడు. అలాగే గంగూలీ తన ముందు వెళుతున్నపుడు చాలా సీరియస్‌గా ఆతనివైపు చూస్తున్న విడియోలు వైరల్ అయ్యాయి. మ్యాచ్‌ముగిసాకా కూడా గంగూలీని కోహ్లీఅవమానించాడు. ఇరుజట్ల ఆటగాళ్లు కోచ్‌లు సహాయ సిబ్బంది కరచాలనంచేసుకుంటున్న తరుణంలో గంగూలీకి కోహ్లీషేక్ హ్యాండ్ ఇచ్చేందుకు నిరాకరించాడు. కోహ్లీ ఉద్దేశ్యపూర్వకంగానేచేసినట్లు కనిపించింది. దాంతో కోహ్లీ గంగూలీ అభిమానులమధ్యపెద్ద ఎత్తున సోషల్‌మీడియాలో వార్ నడుస్తోంది. 2021చివరిలో విరాట్‌కోహ్లీ వన్డే, టి20 కెప్టెన్సీ నుంచి తప్పుకోడానికి అప్పగి బిసిసిఐ అధ్యక్షుడిగా ఉన్న సౌరవ్ గంగూలీయే కారణమని పెద్ద ఎత్తున దుమారం లేచింది. తర్వాత ఇరువురూ బహిరంగంగానే విమర్శలుచేసుకున్నారు. అక్కడినుంచి ఒకరంటే ఒకరికి పడటంలేదు. కోహ్లీ తనని అవమానించడంతో గంగూలీ తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో కోహ్లీని అన్‌ఫాలోచేసాడు. దాంతో దాదా హర్ట్ అయ్యాడని తెలుస్తోంది.

## ముంబయి ఇండియన్స్‌కు తిలక్‌వర్మ ఆతిథ్యం

**హైదరాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో భాగంగా హైదరాబాద్‌కు వచ్చిన ముంబయి ఇండియన్స్‌జట్టుకు హైదరాబాదీ క్రికెటర్ తిలక్‌వర్మ తన ఇంట్లో ఆతిథ్యం ఇచ్చాడు. టీమ్‌సభ్యులు మొత్తంగా ఈ విందుకు హాజరయ్యారు. సచిన్ టెండూల్కర్, రోహిత్‌శర్మ, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్‌కిషన్ తదితర ఆటగాళ్లకు తన ఇంట్లో ఆతిథ్యం ఇచ్చిన ఫోటోలు తిలక్‌వర్మ తన ట్విట్టర్‌ఖాతాలో పోస్టుచేసాడు. తిలక్‌తోపాటు ఆతడి కుటుంబసభ్యులుక్రికెటర్లతో కలిసి దిగినఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. నాముంబయి ఇండియన్స్ ఫ్యామిలీకి నా ఇంట్లో డిన్నర్ ఇవ్వడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపాడు. ఈ అద్భుతమైన రోజును నేను నాకుటుంబం ఎప్పటికీ మరిచిపోలేమని టీం సభ్యులంతా మా ఇంటికి వచ్చినందుకు ధన్యవాదాలు అంటూ తిలక్‌వర్మ ఫోటోలకు క్యాప్షన్ ఇచ్చాడు. ఈ సీజన్‌లో ముంబయి ఇండియన్స్ ఇప్పటివరకూ నాలుగు మ్యాచ్‌లో ఆడింది. నాలుగింటా కూడా తిలక్‌వర్మ పాల్గొన్నాడు. 59 సగటుతో 150 స్ట్రైక్‌రేట్‌తో 177 పరుగులుచేసాడు. సన్‌రైజర్స్ ప్రత్యర్థిజట్టుగా ఉన్న ముంబయి ఇండియన్స్‌తో బరిలోకి దిగుతున్నాడు. క్రికెట్‌క్యాంప్‌నుంచి 70 మంది పిల్లలు తిలక్‌వర్మ కుటుంబసభ్యులు స్టేడియంలో ఆడికి మద్దతుఇస్తున్నారు. కాగా సన్‌రైజర్స్, ముంబయి ఇండియన్స్ రెండూ కూడా హ్యాట్రిక్ విజయాలు సాధించాలన్న




పట్టుదలతో ఉన్నాయి. ముంబయి ఇండియన్స్‌లో ఇషాన్‌కిషన్‌తోపాటు తిలక్, రోహిత్, సూర్య కీలకం అవుతున్నారు. తొలిరెండుమ్యాచ్‌ల్లో ఓడిన హైదరాబాద్ తర్వాత పుంజుకుంది. కోల్‌కత్తాలోజరిగిన మ్యాచ్‌లో హ్యారీబ్రూక్ సెంచరీతో చెలరేగిపోయాడు. కెప్టెన్ మార్‌క్రమ్, అభిషేక్‌వర్మమంచి ఫామ్‌లో ఉన్నారు.

## సూర్య, హార్మన్‌ప్రీత్‌లకు 'విజ్డన్ క్రికెటర్' అవార్డులు

**న్యూఢిల్లీ:** టీమిండియా టి20 స్టార్‌క్రికెటర్ సూర్యకుమార్‌యాదవ్, మహిళల కెప్టెన్ హార్మన్‌ప్రీత్‌కౌర్‌ప్రతిష్టాత్మక విజ్డన్ క్రికెటర్ అవార్డును గెలుచుకున్నారు. గత ఏడాది టి20 క్రికెట్‌లో సూపర్‌ప్రదర్శనతో చెలరేగినందుకుగాను సూర్యకుమార్ విజన్ అల్మానిక్ లీడింగ్ టి20 క్రికెటర్ ఇన్‌వరల్డ్ అవార్డు గెలుచుకోగా హార్మన్‌ప్రీత్‌కౌర్ విజ్డన్ క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గా నిలిచింది. దీనితో విజ్డన్ అవార్డు గెలిచిన తొలి భారత మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. 2022లో సూర్యకుమార్ టి20 క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన చేసాడు. 2022 ఏడాదిలో 187.43స్ట్రైక్‌రేట్‌తో సూర్య 1164 పరుగులుసాధించాడు. ఇందులో రెండు సెంచరీలు తొమ్మిది హాఫ్ సెంచరీలు ఉండగా 68 సిక్సర్లు బాదాడు. సూర్యబ్యాటింగ్ మాయాజాలంతో టీమిండియా 40 మ్యాచ్‌ల్లో 28 మ్యాచ్లఉ గెలవడం విశేషం. నాటింగ్‌హామ్ వేదికగా జరిగిన టి20 మ్యాచ్‌లో 55 బంతుల్లోనే 117 పరుగులుచేసిన సూర్యకు టి20ల్లో తొలిశతకం. హార్మన్‌ప్రీత్ గత ఏడాది కెప్టెన్‌గానే కాక బ్యాటర్‌గాను చెలరేగింది. వన్డేల్లో 754 పరుగులు, టి20ల్లో 524 పరుగులుసాధించింది. ఇంగ్లండ్‌పై వన్డే మ్యాచ్‌లో 143 పరుగులు చసి నాటౌట్‌గా నిలిచింది. సుడిగాలి ఇన్నింగ్స్‌లో కెరీర్‌బెస్ట్ నమోదుచేసింది. ఇక కెప్టెన్‌గా కామన్వెల్త్ గేమ్స్‌లో సిల్వర్‌మెడల్‌సాధించడంలో కీలకపాత్రపోషించింది. ఇక మరిన్ని అవార్డులపరంగాచూస్తేగత ఏడాది టెస్టుల్లో టాప్‌ప్రదర్శనతో చెలరేగిన ఇంగ్లండ్ ఆటగాడు జానీ బెయిర్‌స్టో



ఔట్‌స్టాండింగ్ టెస్ట్ పెర్ఫార్మెన్స్ ఆఫ్‌ది ఇయర్ అవార్డు గెలిచాడు. ఇంగ్లండ్ టెస్టుకెప్టెన్ బెన్‌స్టోక్స్ వరుసగా మూడోసారి లీడింగ్‌క్రికెటర్ ఇన్‌ది వరల్డ్‌అవార్డు సొంతంచేసుకున్నాడు. గత ఏడాది బెన్‌స్టోక్స్ నాయకత్వంలో పది టెస్టుల్లో తొమ్మిదింటిలో గెలవడం విశేషం. అలాగే 2022 టి20 ప్రపంచకప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై కీలక ఇన్నింగ్స్ ఆడి ఇంగ్లండ్‌ను విశ్వవిజేతగా నిలిపాడు. ఇక ఆస్ట్రేలియా బ్యాటర్ బెత్‌మూనీవరల్డ్ టాప్ వుమన్స్ క్రికెటర్ అవార్డును రెండోసారి కొల్లగొట్టింది.



## ఆర్సీబీ మాజీ కెప్టెన్‌కు మ్యాచ్‌ఫీజులో కోత

**బెంగళూరు, ఏప్రిల్ 18:** రాయల్‌ఛాలెంజర్స్ మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీకి ఐపిఎల్ నిర్వాహక కమిటీ జరిమానా విధించింది. చెన్నైసూపర్‌కింగ్స్‌తో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగినమ్యాచ్‌లో విరాట్ మైదానంలోక్రమశిక్షణ తప్పాడు. సిఎస్కే బ్యాటర్ శివమ్ దూబే ఔట్ అయిన సమయంలో అతిగా సంబరాలుచేసుకుంటూ నోరుజారాడు. దాంతో ఆతని మ్యాచ్‌ఫీజులో 10శాతం కోతవిధించారు. మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 17వ ఓవర్‌వేసిన పోర్నెల్ బౌలింగ్‌లో శివమ్‌దూబె 52పరుగులుచేసాడు. 27 బంతుల్లో రెండుఫోర్లు, ఐదు సిక్సులు కొట్టేందుకు యత్నించాడు. కానీ బాగా ఎత్తు వెళ్లిన బంతి బౌండరీలైన్‌కి సమీపంలో పీల్డింగ్‌లో ఉన్న మహ్మద్ సిరాజ్‌చేతుల్లోపడింది. బౌండరీలైన్‌క ఇసమీపంలో జాగ్రతగా నిలుచుని సిరాజ్ ఆక్యాచ్‌ను అందుకున్నాడు. దాంతో అప్పటివరకూ దూబేకి ధారాళంగా పరుగులు ఇచ్చిన ఆర్సీబీ బౌలర్లు ఊపిరితీసుకోగా కోహ్లీ గాల్లోకి పంచ్‌లు విసురుతూ అతిగా సంబరాలుచేసుకున్నాడు. ఈక్రమంలోనే ఆతడు నోరుజారినట్లు ఐపిఎల్ కమిటీ దృష్టికివెళి

## తొలి ఆపిల్ స్టోర్ ప్రారంభం..

**ముంబై, ఏప్రిల్ 18:** భారత్‌లో ఆపిల్ తొలి రిటైల్ స్టోర్ ప్రారంభమైంది. కంపెనీ సిఇఒ టిమ్ కుక్ స్వయంగా తలుపులు తెరిచి కస్టమర్లను ఆహ్వానించారు. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో 'ఆపిల్ బీకేసీ' పేరిట ఈ స్టోర్‌ను ఏర్పాటు చేసిన విషయం విదితమే. భారత్‌లో వేగంగా విస్తరించేందుకు సిద్ధమైన ఆపిల్, అందులో భాగంగా రిటైల్ స్టోర్‌లను అందుబాటులోకి తీసుకొస్తోంది. రెండో స్టోర్ 'ఆపిల్ సాకేత్'ను ఢిల్లీలో తెరవనున్నారు. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని రిలయన్స్ జియో వరల్డ్ డ్రైవ్ మాల్‌లో ఆపిల్ బీకేసీని ఏర్పాటు చేశారు. 20,800 చదరపు అడుగుల స్థలంలో ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌లో కస్టమర్లు ఆపిల్ ఉత్పత్తులన్నింటినీ కొనుగోలు చేయొచ్చు. అలాగే ఇతర సేవలను కూడా పొందొచ్చు. ఈ స్టోర్‌ను ప్రారంభించడం కోసం కుక్ సోమవారమే ముంబైకి చేరుకున్నారు.



ఆపిల్‌కు ప్రపంచవ్యాప్తంగా 500 రిటైల్ స్టోర్లు ఉన్నాయి. భారత్‌లో విస్తరణకు భారీ అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఆపిల్ ఇక్కడి మార్కెట్‌పై దృష్టిసారించింది. అందులో భాగంగా తయారీని చైనా నుంచి భారత్‌కు తరలిస్తోంది. విక్రయాలు సైతం భారీగా పుంజుకుంటున్న నేపథ్యంలో స్టోర్లను ప్రారంభించడం వల్ల మరింత మంది కస్టమర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. గత యేడాది సెప్టెంబరు నాటికి భారత్‌తో ప్రీమియం స్మార్ట్‌ఫోన్ విక్రయాల్లో ఆపిల్ వాటా 40శాతం. శాంసంగ్, వన్‌ప్లస్ కంటే కూడా ఇది అధికం. మరో వైపు మొత్తం ఆపిల్ ఉత్పత్తుల్లో మూడు శాతం భారత్‌లోనే తయారవుతున్నాయి. వీటిని వచ్చే కొన్నేళ్లలో ఐదు శాతానికి పెంచాలని కంపెనీ వ్యూహాలు రచిస్తోంది. భారత్‌లో ఫాక్స్‌కాన్, పెగాట్రాన్, విస్ట్రాన్ ఐఫోన్లను తయారు చేస్తున్న విషయం విదితమే. త్వరలో ఎయిర్‌పాడ్స్, ఐప్యాడ్స్‌ను కూడా ఫాక్స్‌కాన్ తయారు చేసే యోచనలో ఉంది.

## చాట్‌జిపిటికి పోటీగా ట్రూత్‌జిపిటి

**వాషింగ్టన్, ఏప్రిల్ 18:** కృత్రిమ మేధతో మానవాళికి ముప్పు పొంచి ఉందని బిలియనీర్ ఎలాన్ మస్క్ మరోసారి హెచ్చరించారు. చాట్‌జిపిటి తరహా చాట్ బాట్‌లు పక్షపాతంగా వ్యవహరించే ప్రమాదం ఉందని తెలిపారు. ఇలాంటి వాటిని సమర్ధంగా ఎదుర్కొనేందుకు తాను కూడా కృత్రిమ మేధ ఆధారిత చాట్‌బాట్‌ను తీసుకు రానున్నట్లు వెల్లడించారు. ట్రూత్‌జిపిటి పేరిట తాను తీసుకు రాబోయే ఏఐ చాట్‌బాట్, ప్రకృతి తత్వాన్ని అర్థం చేసుకుని వ్యవహరిస్తుందని తెలిపారు. ఇలా మానవాళిని అర్థం చేసుకునే ఏఐ వల్ల ఎలాంటి ముప్పు ఉండదని తెలిపారు. చాట్‌జిపిటికి సరైన పద్ధతిలో శిక్షణనివ్వడం లేదని, తద్వారా అది పక్షపాతంగా వ్యవహరించే అవకాశం ఉందని ఆరోపించారు. ఓపెన్‌ఏఐ ఇప్పుడు మైక్రోసాఫ్ట్‌కు అనుబంధంగా పనిచేస్తోందన్నారు. ఇక ఆ కంపెనీ ఏమాత్రం లాభాపేక్షలేని సంస్థ కాదని అన్నారు. ఏఐని కచ్చితంగా నియంత్రించాల్సిందేనని అభిప్రాయపడ్డారు. మొత్తం మానవాళినే నాశనం చేసే శక్తి ఏఐకి ఉందని



హెచ్చరించారు. ఏఐ సాంకేతికత అభివృద్ధి కోసం మస్క్ ఎక్స్‌డాట్‌ఏఐ కార్ప్ పేరిట ఓ సంస్థను కూడా రిజిస్ట్రేషన్ చేసినట్లు నెవాడా బిజినెస్ ఫైలింగ్ ద్వారా తెలుస్తోంది. దీనికి ఆయన డైరెక్టర్‌గా, ఆయన సలహాదారు జేర్డ్ బిర్చల్ సెక్రటరీగా వ్యవహరించనున్నారు. ఏఐపై మార్క్ జుకర్‌బర్గ్, బిల్‌గేట్స్ వంటి టెక్ దిగ్గజాలతో పోలిస్తే మస్క్ భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తంచేస్తూ వస్తున్నారు. చాట్‌జిపిటిని రూపొందించిన ఓపెన్ ఏఐలో తొలినాళ్లలోఇన్వెస్ట్‌చేసిన వాళ్లలో మస్క్‌కూడా ఒకరు.

## తగ్గిన ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు

**ముంబై, ఏప్రిల్ 18:** దేశీయంగా ప్రైవేట్ ఈక్విటీ (పిఇ),వెంచర్ కేపిటల్ (విసి) ఫండ్స్ పెట్టుబడులు గత నెలలో 4 శాతం నీరసించాయి. 5.3బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. 2022 మార్చితో పోలిస్తే లావాదేవీలు కూడా 125 నుంచి 82కు పడిపోయాయి. ఐవిసిఎ, కన్సల్టెన్సీ సంస్థ ఇవై సంయుక్తంగా రూపొందించిన నివేదిక వెల్లడించిన అంశాలివి. వీటి ప్రకారం జనవరి-మార్చి త్రైమాసికంలో డీల్స్ 21శాతం తగ్గాయి. పెట్టుబడుల విలువ 13.3 బిలియన్ డాలర్లకు చేరింది. యుఎస్‌లో సిలికాన్ వ్యాలీ బ్యాంకు దివాలా అనిశ్చితికి దారితీసినట్లు ఇవై పార్టనర్ వివేక్ సోనీ పేర్కొన్నారు. దీంతో స్టార్టప్‌లకు నిధుల లభ్యత కఠినతరమైనట్లు తెలియచేశారు. అనిశ్చిత వాతావరణంలో స్టార్టప్‌ల విభాగంలో కన్సాలిడేషన్‌కు తెరలేచే వీలున్నట్లు అభిప్రాయపడ్డారు. నగదు అధికంగా ఖర్చయ్యే కంపెనీలు నిధులసమీకరణలో సవాళ్లు ఎదుర్కోవలసి వస్తుందని పేర్కొన్నారు. వెరసి సంస్థల మధ్య విలీనాలు, కొనుగోళ్లు వంటివి నమోదుకావచ్చని తెలియచేశారు. ప్రధానంగా వాటాల మార్పిడి ద్వారా బిజినెస్‌లు, కంపెనీల విక్రయాలు జరిగే అవకాశమున్నట్లు వివరించారు.



గత నెలలో డీల్స్ నీరసించడానికి కారణాలున్నట్లు నివేదిక పేర్కొంది. ప్రమోటర్లు ఆశించే ధర, ఇన్వెస్టర్లు ఆకస్తి చూపిన బిడ్స్ మధ్య వ్యత్యాసాలు ప్రభావం చూపినట్లుతెలియచేసింది. 2023 మార్చిలో 10 కోట్లకుపైగా విలువ గల 14 భారీ డీల్స్ జరిగాయి. వీటి విలువ 4.3బిలియన్ డాలర్లు. 2022 మార్చిలో 2.9 బిలియన్ డాలర్ల విలువైె 13లార్జ్ డీల్స్ నమోదయ్యాయి. తాజా డీల్స్‌లో గ్రీన్‌కోఎనర్జీలో జీఐసి, ఎడిఐఎ, ఒరిక్స్ చేపట్టిన 70కోట్ల డాలర్ల పెట్టుబడులు, అదానీ గ్రూప్ కంపెనీలలో జీక్యూసి పార్టనర్స్ 1.3బిలియన్‌డాలర్ల ఇన్వెస్ట్‌మెంట్స్ ఉన్నాయి.

## కొరియన్ కంపెనీలతో వేదాంత గ్రూప్ టైఅప్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** డైవర్సిఫైడ్ దిగ్గజం వేదాంతా గ్రూప్ తాజాగా 20 కొరియన్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. డిస్‌ప్లే గ్లాస్ తయారీ పరిశ్రమకు మద్దతుగా ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు వేదాంతా పేర్కొంది. తద్వారా




దేశీయంగా ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రం అభివృద్ధికి తెరతీయనున్నట్లు తెలియ చేసింది. కొరియా ప్రభుత్వ నిధులతో అక్కడ ఇటీవల ఏర్పాటైన 2023 కొరియా వాణిజ్య షోకు వేదాంతా హాజరైంది. వాణిజ్యం, పెట్టుబడుల ప్రోత్సాహక సంస్థ కోట్రా ఏర్పాటు చేసిన ట్రేడ్ షక్షలో భాగంగా కొరియన్ డిస్‌ప్లే గ్లాస్ కంపెనీలతో అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు వేదాంతా సెమీకండక్టర్ విభాగం గ్లోబల్ ఎండి తెలియచేశారు. 50 కంపెనీలకుపైగా తమతో భాగస్వామ్యానికి ఆసక్తి చూపినట్లు వెల్లడించారు. ఇవి ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ వేల్యూ చైన్‌కు ఉపకరించనున్నట్లు వివరించారు.

## సెన్సెక్స్, నిఫ్టీలకు తప్పని నష్టాలు

**ముంబై, ఏప్రిల్ 18:** దేశీయ స్టాక్ మార్కెట్లుమంగళవారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. ఉదయం స్వల్ప లాభాలతో ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాలోకిజారుకున్నాయి. ఏ దశలోనూ కొనుగోళ్ల మద్దతు లభించకపోవడంతో ఇంట్రాడే కనిష్టాలకు పడిపోయాయి. విద్యుత్, టెలికం రంగ షేర్లు సూచీలను కిందకు లాగాయి. చివరికి సెన్సెక్స్ 183.74 పాయింట్లు క్షీణించి 59,727.01 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 46.70 పాయింట్లు నష్టపోయి 17,660.15 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, విప్రో, నెస్లే ఇండియా, సన్‌ఫార్మా, మారుతీ సుజుకీ, ఎల్‌అండ్‌టి, ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టెక్ మహీంద్రా, ఐటిసి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# వాణిజ్యం

## అవలోన్ టెక్నాలజీస్ ఐపిఒ డల్

**ముంబై, ఏప్రిల్ 18:** కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన తర్వాత మార్కెట్లోకి వచ్చిన తొలి ఐపిఒ దేశీయ ఇన్వెస్టర్లను నిరాశపరచింది. మంగళవారం స్టాక్ ఎక్ఛేంజీల్లో అడుగు పెట్టిన స్టాక్ ఐపిఒ ధర కంటే తక్కువకు లిస్ట్ కావడంతో పెట్టుబడిదారులు నష్టాలపాలయ్యారు. దేశీయ స్టాక్ మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చిన అవలోన్ టెక్నాలజీస్ ఐపిఒ ఇన్వెస్టర్లను నిరాశపరచింది. ఈ క్రమంలో బిఎస్‌ఇలో కంపెనీ రూ.431 వద్ద లిస్ట్ అయింది. అవలోన్ టెక్నాలజీస్ షేర్లు లిస్టింగ్ ధర కంటే 1.16 శాతం తగ్గి రూ.426 వద్ద ట్రేడవుతున్నాయి. మధ్నాహ్యం సమయంలో అవలోన్ షేరు ధర రూ.396.65 వద్ద ట్రేడవుతోంది. ప్రీ-ఓపెనింగ్ సెషన్‌లో కంపెనీ షేర్లు 5శాతం వరకు పడిపోయాయి. కంపెనీ షేర్ల పరిస్థితిపై మార్కెట్ నిపుణులు మాట్లాడుతూ, కంపెనీ బలమైన, స్థిరమైన ఆర్థిక పరిస్థితులు కలిగి ఉందని వెల్లడించారు. అయితే పన్నుల తర్వాత ఆదాయాల్లో క్షీణత ఉందని తెలిపారు. పెట్టుబడుల విషయంలో ఎక్కువ రిస్క్ తీసుకునేందుకు సిద్ధంగా ఉన్న ఇన్వెస్టర్లు షేర్లను దీర్ఘకాలిక పెట్టుబడిగా పరిగణనించవచ్చని సూచించారు. వివరాల్లోకి వెళితే, అవలోన్ టెక్నాలజీస్ ఐపిఒ ఏప్రిల్ 3, 2023, తెరవబడుతుంది. రిటైల్ పెట్టుబడిదారుల కోసం ఏప్రిల్ 6 వంకు తెరచిఉంది. కంపెనీ తన ఐపిఒ కోసం ఒక్కో షేరు ధరను రూ.415 నుంచి రూ.436గా ప్రైస్‌బ్యాండ్‌ను నిర్ణయించింది. ఒక్కో లాట్‌లో రూ.2 ఫేస్ వ్యాల్యూ కలిగిన 34 షేర్లను కంపెనీ అందించింది. సబ్‌స్క్రిప్షన్ చివరి రోజున ఐపిఒ 2.34 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. రిటైల్ కేటగిరీలో 0.88 రెట్లు, సంస్థాగత ఇన్వెస్టర్ల కేటగిరీలో 3.77 రెట్లు,




నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకేటగిరీలో 0.43 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. అయితే మంగళవారం మాత్రం షేర్లు 9శాతానికిపైగా క్షీణించాయి.

## 2 శాతం పెరిగిన పెట్రోల్, డీజిల్ అమ్మకాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** వ్యవసాయ పనులు, పరిశ్రమల అవసరాలు, ట్రక్కుల ద్వారా రవాణా పెరగడంతో ఏప్రిల్ ప్రథమార్థంలో డీజిల్‌కు భారీ డిమాండ్ ఏర్పడింది. గతేడాది ఏప్రిల్ ప్రథమార్థంతో పోలిస్తే ఈ సారి డీజిల్ విక్రయాలు 15 శాతం పెరిగి 3.45 మిలియన్ టన్నులుగా నమోదయ్యాయి. నెలలవారీగా చూసినప్పునడు మార్చి ప్రథమార్థంలో నమోదైన 3.19 మిలియన్ టన్నులతో పోలిస్తే 8.4శాతం పెరిగాయి. ఇక పెట్రోల్ విషయానికి వస్తే ఏప్రిల్ 1-15 మధ్య కాలంలో అమ్మకాలు 2 శాతం పెరిగి 1.14 మిలియన్ టన్నులకు చేరాయి. నెలవారీగా చూస్తే మాత్రం 6.6శాతం మేర తగ్గాయి. కోవిడ్ పూర్వంతో 2020 పోలిస్తే ఏప్రిల్ ప్రథమార్థంలో పెట్రోల్ అమ్మకాలు 128 శాతం, డీజిల్ అమ్మకాలు 127 శాతం పెరిగాయి. వార్షికంగా వంట గ్యాస్ విక్రయాలు 5.7శాతం పెరిగి 1.1 మిలియన్ టన్నులకు చేరాయి. మరోవైపు ఏవియేషన్ కార్యకలాపాలు తిరిగి యథాప్రకారం ప్రారంభమైన నేపథ్యంలోగతేడాది ఏప్రిల్ ప్రథమార్థంతో పోలిస్తే తాజాగా విమాన ఇంధనం అమ్మకాలు 14 శాతం పెరిగి 2,84,600 టన్నులకు చేరాయి. నెలల వారీగా చూస్తే 3.8శాతం తగ్గినప్పటికీ, 2020తో పోల్చినప్పుడు 468 శాతం పెరిగాయి. పారిశ్రామిక కార్యకలాపాలు గణనీయంగా పుంజుకోవడం దేశీయంగా ఆయిల్ డిమాండ్‌కు ఊతమిస్తోందని పరిశ్రమవర్గాలు తెలిపాయి. ఇటుసర్వీసులు, అటు పరిశ్రమల నుంచి మద్దతుతో భారత్ స్థిరమైన వృద్ధి సాధించగలుగుతోందని తెలిపారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.